# పల్లె వెలుగు

తెలుగు
జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 42 | బుధవారం 12-02-2025 | పేజీలు : 12 | వెల-6






# జీజీహెచ్‌కు జబ్బు

**ఒంగోలు ప్రతినిధి పల్లె వెలుగు**

**'అత్యవసరం'కి అనారోగ్యం**
**క్యాజువాలిటీలో అందుబాటులో ఉండని వైద్యులు**
**హౌస్ సర్జన్‌లు, నర్సులతోనే నెట్టుకొస్తున్న వైనం**
**మెరుగైన వైద్యం కోసం ప్రైవేటుకు సిఫారసు**
**సమీక్షలకే పరిమితమవుతున్న వైద్యాధికారులు**
**పేదల పెద్దాసుపత్రిలో రోగులకు లభించని భరోసా**

2లో

ఒంగోలులోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (జీజీహెచ్)కి జబ్బు చేసింది. దానిని బాగు చేసేందుకు ఎటువంటి చర్యలు కనిపించడం లేదు. సర్కారు ఆసుపత్రుల్లో పేదలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుండగా.. ఇక్కడ మాత్రం పరిస్థితి దారుణంగా ఉంది. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వచ్చే రోగులకు అత్యవసరం (క్యాజువాలిటీ)లో వైద్యసేవలు అంతంతమాత్రంగానే అందుతున్నాయి. డ్యూటీ డాక్టర్లు, స్పెషలిస్టులు అందుబాటులో లేకపోవడంతో బాధితులు ప్రైవేటు ఆసుపత్రులకు పరుగులు పెట్టాల్సి వస్తోంది. జీజీహెచ్‌లో అన్ని వ్యాధులకూ స్పెషలిస్ట్ వైద్యులు ఉన్నప్పటికీ మెరుగైన సేవలు మృగ్యమయ్యాయి. పెద్దాసుపత్రిలో వైద్యం లభించక, ప్రైవేటు ఆసుపత్రుల్లో అయ్యే ఖర్చులు భరించలేక పేదలు అల్లాడుతున్నారు.

# స్పీడ్ పెంచేద్దాం !

అమరావతి చీఫ్ బ్యూరో పల్లె వెలుగు

-మిగతా2లో

**8 నెలల కృషితో మంచి ఫలితాలు: ముఖ్యమంత్రి**
**కీలక సమయంలో అలసత్వం కుదరదు..**
**అధికారులు కొత్తగా ఆలోచించాలి**
**జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉత్తమ విధానాలను పరిశీలించండి**
**డబ్బుల్లేవని ఆలోచనలను ఆపొద్దు**
**తక్కువ వ్యయంతో, కేంద్రం మద్దతుతో అమలు చేసేలా ప్రణాళికలు**
**సీఎంవో స్థాయిలో 'ఇన్నోవేషన్ సెంటర్'**
**ముగ్గురు అధికారులతో కమిటీ**
**ఇంట్లో కూర్చుంటే సమస్యలు తెలియవు**
**ప్రతి నెలా 3-4 జిల్లాల్లో తిరగాలి**
**సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యం**
**అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశాలు**
**సూటిగా సాగిన 'కార్యదర్శుల సదస్సు'**

> "మంత్రులు, కార్యదర్శులతో సమావేశం నిర్వహించడంతో కొత్త ఉత్సాహం వచ్చింది. 8 నెలల్లో మనం చేసిన పనుల ఫలితాలు ఇప్పుడు కనిపిస్తున్నాయి. దీనికి సమష్టి కృషే కారణం. ఇది ప్రారంభం మాత్రమే. మునుముందు మరిన్ని ఫలితాలు వస్తాయి."

"ఇప్పుడిప్పుడే పాలన గాడిన పడుతోంది. కీలకమైన ఈ సమయంలో నిర్లిప్తత, అలసత్వం కుదరదు. వేగం పెంచాల్సిందే" అని అన్ని శాఖల కార్యదర్శులు, ఆపైస్థాయి అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఎలాంటి రాగద్వేషాలకు తావులేకుండా రాష్ట్ర ప్రజలకు ఆమోదయోగమైన పరిపాలన అందించాలన్నారు. ఆయన మంగళవారం సచివాలయంలో కార్యదర్శులు, మంత్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఇప్పటిదాకా కలెక్టర్ల సదస్సు మాత్రమే ఉదయం నుంచి సాయంత్రం దాకా, ఆ మరుసటి రోజూ నిర్వహించిన సందరాలున్నాయి. తొలిసారిగా కార్యదర్శులతో ఉదయం నుంచి రాత్రిదాకా దాదాపు 10 గంటలపాటు సుదీర సమావేశం నిర్వహించారు. అదీ మూసపద్ధతిలో కాకుండా... సూటిగా, స్పష్టంగా దిశా నిర్దేశం చేశారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విజయవంతమైన విధానాలు, ప్రజోపయోగ పథకాలపై అధ్యయనం చేయాలని... వాటిలో రాష్ట్రంలోని పరిస్థితులు, అవసరాలకు అనుగుణంగా ఉండేవాటిని ఎంపిక చేసి ఒక నివేదిక ఇవ్వాలని అన్ని శాఖలను ఆదేశించారు. వినూత్నంగా ఆలోచించాలని సూచించారు. "డబ్బుల్లేవు... ఇది చేయలేం అని మంచి ప్రతిపాదనలు, ఆలోచనలను పక్కన పడేయవద్దు. తక్కువ వ్యయంతోనే వాటిని అమలు చేయడంపై ఆలోచించండి.

## కుంభమేళాకు వెళ్లివస్తుండగా

# ఘోర ప్రమాదం..

**ఏడుగురు మృతి.., మరికొందరికి తీవ్రగాయాలు..**



2లో

## జేపీ నడ్డాను కలిసిన

# ఢిల్లీ బీజేపీ ఎమ్మెల్యేలు

**అసెంబ్లీ ఎన్నికల్లో 48 సీట్లతో బీజేపీ ఘన విజయం**
**ముఖ్యమంత్రి రేసులో పలువురి పేర్లు**
**నడ్డాను మర్యాదపూర్వకంగానే కలిశామన్న ఎమ్మెల్యేలు**



# కరెంటు కోతలుండవ్

**అవసరమైన విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం సిద్ధం**

## రెప్పపాటు కూడా పవర్ పోదు

**సమస్య వస్తే 1912 నెంబర్‌కు డయల్ చేయండి**
**ఉత్తమ సేవలు అందించే సిబ్బందికి పురస్కారాలు**
**సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



**తెలంగాణ బ్యూరో పల్లె వెలుగు**

రానున్న వేసవిలో డిమాండ్ మేరకు విద్యుత్తును అందుబాటులోకి తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇవాళ ఆయన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఎస్పీడీసీఎల్ పరిధిలోని విద్యుత్ అధికారులతో వేసవిలో విద్యుత్ సరఫరా ప్రణాళికపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా భట్టి మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో అవసరాల మేరకు అధికారులు కోరిన అన్ని వసతులు కల్పించిన నేపథ్యంలో రానున్న వేసవిలో క్షణం కూడా విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరా అనేది సున్నితమైన అంశం, నిత్యావసరం కూడా ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకొని నిరంతరం అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి అన్నారు. వేసవి ప్రణాళికపై అన్ని స్థాయిల్లో అధికారులు వెనువెంటనే సమావేశం నిర్వహించుకుని క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనేందుకు

## మున్సిపాలిటీ అవినీతిపై

# " సిట్" అధికారితో దర్యాప్తు చేయించాలి.



**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 11 . పల్లె వెలుగు** :నంద్యాల మున్సిపల్ కార్యాలయంలో గత పాలకులు చేసిన అవినీతిపై సిట్ అధికారితో దర్యాప్తు చేయాలని మార్క్ ఫెడ్ డైరెక్టర్ తులసిరెడ్డి డిమాండ్ చేశారు.నంద్యాల మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి నీ ఆయన ఛాంబర్లో కలిశారు.ఈ సందరరేగా మున్సిపాలిటీలో గత 20 ఏళ్లుగా జరిగిన అవినీతిని ఒక్కొక్కటి చెపుతూ ప్రశ్నల వర్షం కురిపించారు.కమిషనర్ తో మీడియా తో మాట్లాడిన విషయాలు తెలియజేశారు.ఈ సందర్ంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాల్టీ వాటర్ వర్క్స్ లో పనిచేస్తున్న కోలా నాగరాజు వికలాంగుడు అన్నారు. నాగరాజు నంద్యాలలో పనిచేస్తుండగా వెలుగోదుకు బదిలిచేసారని పేర్కొన్నారు.

**గత పాలకులు 20 ఏళ్లు దోచుకున్నారు.**
**ఎం బుక్కులు కాల్చివేశారు...**
**తీర్మానం పుస్తకాలు మాయమయ్యాయి.**
**వికలాంగులను దూషిస్తూ,**
**లంచం అడిగిన అధికారులపై చర్యలు తీసుకోవాలి.**
**మున్సిపాలిటీ హస్తవాసి బాగుంది.**
**హస్తవాసి లో డబ్బు పెడితే...**
**అధికారుల హస్తవాసి నిండుతుంది.**
**మున్సిపాలిటీ లో అవినీతి నీ ఆధారాలతో బయటపెడతా.**
**ముఖ్యమంత్రి,ఉపముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళతా.**
**మార్క్ ఫెడ్ డైరెక్టర్ తులసిరెడ్డి.**

-మిగతా2లో

## రంగరాజన్ పై దాడి హేయం... దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నా: ఏపీ సీఎం చంద్రబాబు

2లో



# స్పీడ్ పెంచేద్దాం !

వాటికి కేంద్రం నుంచి ఎలాంటి మద్దతు తీసుకోవచ్చో చూడండి" అని స్పష్టం చేశారు. దీనికోసం సీఎంఓ స్థాయిలో 'ఇన్నోవేషన్ సెంటర్' ఏర్పాటు చేస్తామన్నారు. అప్పటికప్పుడే సౌరభ్ గౌర్, కాటమనేని భాస్కర్, కోన శశిధర్‌తో ఒక కమిటీని ఏర్పాటు చేశారు.

**జిల్లాలకు వెళ్లండి...** 'రేసుగుర్రాల్లో జోష్ ఏదీ' అంటూ అధికారుల తీరుపై 'ఆంధ్రజ్యోతి' మంగళవారం ప్రత్యేక కథనం ప్రచురించిన సంగతి తెలిసిందే. ఇందులోని అంశాలను ముఖ్యమంత్రి పరోక్షంగా ప్రస్తావించారు. "ఐఏఎస్‌లకు సమాజంలో మంచి పేరుంది. మీరు సమస్యలు పరిష్కరిస్తారని ప్రజలు నమ్ముతారు. మంచి స్థానాల్లో ఉన్నారు... మంచి చేయాలి" అని హితవు పలికారు. ఇళ్లలో కూర్చుని పని చేస్తే క్షేత్రస్థాయిలో పరిస్థితులు తెలియవన్నారు. గ్రూప్-1 అధికారులనుంచి ప్రతి ఒక్కరూ ఏప్రిల్ నుంచి ప్రతి నెలా కనీసం మూడు నాలుగు జిల్లాల్లో పర్యటించాలని ఆదేశించారు. అధికారులు గ్రామాలకు వెళ్లే అంశంపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రణాళిక రూపొందిస్తారని చెప్పారు.

**ఫిర్యాదులు ఎందుకొస్తున్నాయి?** ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులపై ముఖ్యమంత్రి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఫిర్యాదుల పరిష్కారానికి తొలి ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. మరీ ముఖ్యంగా రెవెన్యూ, వైద్య, పోలీసు, విద్యా శాఖలకు సంబంధించి ఫిర్యాదులు అధికంగా వస్తున్నాయని చెప్పారు. 'దీనికి కారణాలేమిటో తెలుసుకోండి. సమస్యలు పరిష్కరించండి. వాటిని సరైన కోణంలో చూడండి. అంతే తప్ప... ఫిర్యాదు చేసిన వారిపై విసుక్కోవద్దు" అని హితవు పలికారు. "ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయంటే... ఆ శాఖ సరిగా పనిచేయనట్లే లెక్క. ముఖ్యంగా రెవెన్యూ సమస్యలు లా అండ్ ఆర్డర్ సమస్యలుగా మారే పరిస్థితి వస్తోంది. నిర్దిష్ట సమయంలో వాటిని పరిష్కరించాల్సిన బాధ్యత మీదే" అని అధికారులకు స్పష్టం చేశారు. సులువుగా, సరళంగా పౌర సేవలు అందించేందుకు ఉద్దేశించిన 'వాట్సాప్ గవర్నెన్స్'ను సమర్థంగా ఉపయోగించుకోవాలని అన్ని శాఖలను ముఖ్యమంత్రి ఆదేశించారు. ధ్రువీకరణ పత్రాలు, ఇతర సేవల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండొద్దని స్పష్టం చేశారు. "పాలనను సరళీకరించాలి. ఇందుకు టెక్నాలజీయే మార్గం" అని తెలిపారు.

**సూటిగా... స్పష్టంగా...** కలెక్టర్ల సదస్సుతో పోల్చితే మంగళవారం నిర్వహించిన కార్యదర్శుల భేటీ సూటిగా, స్పష్టంగా సాగింది. సుదీర్ఘంగా సాగే పవర్ పాయింట్ ప్రజెంటేషన్లకు కళ్లెం వేశారు. కేటాయించిన సమయం పూర్తికాగానే 'మైక్ కట్' చేసేశారు. ఇక... చంద్రబాబు 'ఎవరినీ ఉద్దేశించి అనడం లేదు' అంటూనే... తాను అనాల్సిన వారికి అర్థమయ్యేలా చురకలు అంటించారు. సమయ పాలన, ఫైళ్ల కదలిక, నిర్ణయాలు తీసుకోవడంలో వేగం... తదితర అంశాలపై దిశా నిర్దేశం చేశారు. కీలక శాఖల నుంచి సూక్ష్మస్థాయిలో సమాచారం తెప్పించుకున్నారు. ప్రజెంటేషన్‌లో లోపాలను అప్పటికప్పుడే ఎత్తిచూపించారు. గత ఎనిమిది నెలల్లో ఏం సాధించారు... భవిష్యత్ లక్ష్యాలు ఏమిటి అని అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్ ప్రణాళిక లేకుండా వచ్చిన అటవీ, పర్యాటక శాఖ అధికారులపై ఆగ్రహించారు. అలాగే... పూర్తిస్థాయి సమాచారం లేకుండా వచ్చిన వారినీ మందలించారు. 'తర్వాత చెబుతామంటే... ఇప్పుడు మీటింగ్ పెట్టడం ఎందుకు?' అని ప్రశ్నించారు. అటవీశాఖ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. "మేం ఒక్కో ఇటుక పేర్చుకుంటూ వస్తున్నాం. మీ ప్రవర్తనతో ప్రభుత్వానికి చెడ్డపేరు తేవొద్దు" అని సూచించారు. ఈసారి జరిగే కలెక్టర్ల సదస్సుల్లో... జిల్లా కలెక్టర్ల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకుని వారికి గైడ్ చేయాలే తప్ప... లీడ్ చేయొద్దని చంద్రబాబు అన్నారు. శాఖల కార్యకలాపాలను నిశితంగా పరిశీలించాలని మంత్రులను కూడా ఆదేశించారు. ప్రభుత్వ పాలనకు సంబంధించి ఏడు అంశాలపై అందరు అధికారుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. ఇంకా కొన్ని శాఖలపై రివ్యూ పెండింగ్‌లో ఉన్నప్పటికీ... 'మిమ్మల్ని ఇంకా ఇబ్బంది పెట్టను' అంటూ చంద్రబాబు రాత్రి 9 గంటలకు సమీక్షను ముగించారు.

**ఇవీ ఆదేశాలు...**

ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదుల్లో ఆర్థికంతో సంబంధం లేనివాటిని వెంటనే పరిష్కరించాలి. ఆర్థికపరమైన సమస్యలు ఉంటే వాటిపై తగిన వివరణ ఇవ్వాలి. ఒక్కొక్క ఉన్నతాధికారి ఒక్కో జిల్లాను దత్తత తీసుకోవాలి. రాష్ట్రంలో ఉన్న 5 జోన్లకు కూడా ఉన్నతాధికారులు వెళితే చాలా ఆలోచనలు వస్తాయి. వృద్ధిరేటు (జీఎస్‌డీపీ) 15 శాతం సాధించకపోతే రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడలేదు. అది సాధించాల్సిందే! ఒక ప్రాజెక్టు పనులు ప్రారంభమైతే అది ఎప్పుడు పూర్తవుతుందనే క్లారిటీ ఉండాలి. ఇందుకోసం మిషన్ కర్మయోగి, ప్రాజెక్టు మానిటరింగ్ గ్రూప్ (పీఎంజీ)లను ఎడాప్ట్ చేసుకోవాలి. ఎన్నికల ప్రణాళికలో ఇచ్చే ప్రధాన హామీలన్నీ అమలు చేయాల్సిందే. ఉగాది పండుగ నుంచి 'హ్యాపీ సండే' కార్యక్రమాన్ని తిరిగి ప్రారంభిస్తాం.

## జేపీ నడ్డాను కలిసిన

# ఢిల్లీ బీజేపీ ఎమ్మెల్యేలు

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన బీజేపీ ఎమ్మెల్యేలు పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాను కలిశారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 48, ఆమ్ ఆద్మీ పార్టీ 22 సీట్లు గెలుచుకున్నాయి. బీజేపీ ఘన విజయం నేపథ్యంలో ముఖ్యమంత్రిగా ఎవరిని ఎంపిక చేస్తారనే చర్చ సాగుతోంది. ముఖ్యమంత్రిగా బీజేపీలో పలువురి పేర్లు వినిపిస్తున్నాయి. ముఖ్యమంత్రి అభ్యర్థిత్వంపై బీజేపీ అగ్రనాయకత్వం కసరత్తు చేస్తున్న సమయంలో గెలిచిన ఎమ్మెల్యేలు నడ్డాను కలవడం ప్రాధాన్యతను సంతరించుకుంది నడ్డాతో భేటీ అనంతరం ఎమ్మెల్యేలు మాట్లాడుతూ, మర్యాదపూర్వకంగానే పార్టీ జాతీయ అధ్యక్షుడిని కలిసినట్లు చెప్పారు. ఈ భేటీలో శాసనసభాపక్ష సమావేశం గురించి గానీ, ముఖ్యమంత్రి ఎంపిక అంశంపై గానీ చర్చ జరగలేదని తెలిపారు. కాగా, ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రస్తుతం ఫ్రాన్స్, అమెరికా పర్యటనలో ఉన్నారు. ఈ నెల 13వ తేదీన ఆయన అమెరికా పర్యటన ముగించుకొని భారత్ వస్తారు. ఆయన భారత్ తిరిగి వచ్చాక బీజేపీ శాసనసభాపక్షం సమావేశమై ముఖ్యమంత్రిని ఎన్నుకునే అవకాశం ఉందని భావిస్తున్నారు.

## కుంభమేళాకు వెళ్లివస్తుండగా

# ఘోర ప్రమాదం..



హైదరాబాద్ పల్లె వెలుగుఫిబ్రవరి 11: మధ్యప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సిహోరా దగ్గర మినీ బస్సును భారీ సిమెంట్ ట్రక్కు ఢీకొంది. ఈ ప్రమాదంలో ఏడుగురు మృతి, మరో ఆరుగురికి తీవ్రగాయాలు అయ్యాయి. హైదరాబాద్ నుంచి కుంభమేళాకు వెళ్లి తిరిగివస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. మృతులు నాచారంలోని కార్తికేయ నగర్, రాఘవేంద్రనగర్ వాసులుగా తెలుస్తోంది. మృతులు నవీన్, బాలకృష్ణ?, సంతోష్, శశికాంత్, రవి, ఆనంద్, మల్లారెడ్డిలుగా గుర్తించారు. మొత్తం మూడు బస్సుల్లో కుంభమేళాకు యాత్రికులు వెళ్లారు. ప్రమాదానికి గురైన బస్సు నెం. ᴀᴘ29 ᴢᴡ 1525గా గుర్తించారు. ప్రమాద సమయంలో మినీ బస్సులో మొత్తం 14మంది ప్రయాణికులు ఉన్నారు. ప్రమాదం జరిగిన విషయం తెలియగానే ఘటన స్థలానికి జబల్‌పూర్ ఎస్పీ, కలెక్టర్ చేరుకున్నారు.

# జీజీహెచ్‌కు జబ్బు

పేదల పెద్దాసుపత్రిగా ఉన్న జీజీహెచ్‌లో మెరుగైన వైద్యసేవలు లభిస్తుండటంతో జనం ఉసూరుమంటూ వెనుతిరుగుతున్నారు. ప్రతి రోజూ సాయంత్రం 4 నుంచి మరుసటి రోజు ఉదయం 8గంటల వరకు రోగుల నాడి పట్టుకుని పరీక్షించే వారే కరువయ్యారు. ఆయా స్పెషలిస్ట్ దక్టర్లు డ్యూటీలో ఉండకపోగా క్యాజువాలిటీ పరిస్థితి కూడా అదేవిధంగా ఉంది. ఇక్కడ డాక్టర్లుగా కొనసాగుతున్న కొందరుఎక్కువగా సొంత ప్రైవేటు ఆస్పత్రులకే పరిమితమవుతున్నారన్న విమర్శలు ఉన్నాయి. మరోవైపు అత్యధిక శాతం రోగులను చూడకుండానే గుంటూరు జీజీహెచ్‌కు, మరికొన్ని రకాల అత్యవసర వైద్యసేవలకు స్థానిక ప్రైవేటు ఆసుపత్రులకు సిఫారసు చేస్తున్నారు. నిబంధనల ప్రకారం ఉదయం 8 నుంచి 2 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి 8 గంటల వరకు.. రాత్రి 8 నుంచి ఉదయం 8 గంటల వరకూ డ్యూటీ దక్టర్లు అందుబాటులో ఉండాలి. వారు ప్రాథమికంగా వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం ఆయా జబ్బును గుర్తించి సంబంధిత స్పెషలిస్ట్ డాక్టర్‌కు సమాచారం అందిస్తే వారు ప్రత్యేక సేవలు అందించాలి. స్పెషలిస్ట్ దక్టర్లు రోజుకు ఒకరు చొప్పున సాయంత్రం 4 నుంచి ఉదయం 8గంటల వరకూ పూర్తి సమయం అత్యవసర వైద్య విభాగంలోనే ఉండాలి. కానీ ఆ పరిస్థితి కనిపించడం లేదు. జీజీహెచ్‌లో విధుల్లో ఉండే డ్యూటీ నర్సులు, హౌస్ సర్జన్‌లు అత్యవసరంగా వచ్చేవారికి ప్రాథమిక చికిత్స చేసి ప్రైవేటుకు తరలించడం సర్వసాధారణమైంది.

**క్యాజువాలిటీలో విధులు ఇలా...** సాధారణ వ్యాధులకు ఓపీ సేవలు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం వరకు అందుతున్నాయి. ఆయా వ్యాధులను బట్టి అక్కడి వైద్యులు పరీక్షలు చేసి మందులు రాసి ఇస్తారు. అవసరమైతే ఆస్పత్రిలో చేర్చుకుంటారు. అత్యవసర విభాగాన్నే క్యాజువాలిటీలో సిబ్బంది 24గంటలూ పనిచేయాలి. మూడు షిఫ్టుల్లో ఒక మెడికల్‌ఆఫీసర్, వారికి సహాయకులుగా రకు క్యాజువాలిటీ విధులు నిర్వర్తించాలి. అత్యవసర కేసులు అయిన గుండెపోటు, రోడ్డుప్రమాదం, అగ్నిప్రమాదం, ఇతర ప్రమాదాలు, ఊపిరితిత్తులు, మెదడు సమస్యలు, పక్షవాతం, ఇలా పలు అత్యవసర వైద్య సేవలకు సంబంధించి బాధితులు ఆసుపత్రికి రాగానే పరీక్షించి సంబంధిత డాక్టర్‌కు సమాచారం ఇవ్వాలి. వారు వచ్చి తగిన పరీక్షలు చేసి వైద్యం అందించి రోగి ప్రాణాలు కాపాడాల్సి ఉంది. కానీ ఇక్కడ ఆ పరిస్థితి కనిపించడం లేదు. ఒక రోగిని అర్ధగంటలో పరీక్షించి అవసరమైన వైద్య సహాయం చేయాల్సి ఉండగా.. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వచ్చే వారిని బెడ్‌పై ఉంచి నాలుగు గంటలైనా పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. పైగా నేను కాదంటే నేను కాదు అంటూ తప్పించుకుంటున్నారు. అందరూ కలిసి సమన్వయంతో అందించాల్సిన అత్యవసర వైద్యసేవలను గాలికొదిలేస్తున్నారు. దీంతో ప్రతి అరగంటకు ఒక రోగి అత్యవసర విభాగానికి వస్తుండగా, అక్కడ బెడ్లు ఖాళీ ఉండటం లేదు. దీంతో మిగతా వారు ప్రైవేటు ఆసుపత్రులకు పరుగులు పెట్టాల్సి వస్తుంది.

**భయపెట్టి బయటకు పంపుతున్నారు** రాత్రుపూట క్యాజువాలిటీకి వచ్చే రోగులను అక్కడి సిబ్బంది భయపెట్టి బయటకు పంపుతున్నారనేది కొందరి వాదన. ముఖ్యంగా 108లో జీజీహెచ్‌కి వచ్చి స్ట్రెచర్‌పై పడుకోబెట్టగానే అంబులెన్స్ సిబ్బంది నుంచి నర్సులు, దక్టర్లు, ఇతర సహాయకులు రోగి తరపు బంధువులను ఆందోళనకు గురిచేసి బయటకు పంపడం నిరంతరం జరుగుతున్న ప్రక్రియ. ఇక్కడ సరైన వైద్యం అందదు, సౌకర్యాలు లేవని బయట ఆసుపత్రికి పొమ్మని సలహా ఇస్తున్నారు. అప్పటికీ రోగి బంధువులు వినకపోతే సిటీ స్కాన్, ఎంఆర్ఐ, ఎక్స్‌రే తదితర పరీక్షలకు తీసుకెళ్లే సమయంలో అటెండర్ స్థాయి సిబ్బంది సైతం ఇదే మాటలు చెప్పడంతో వారు వణికిపోతున్నారు. చివరకు ప్రైవేటుకే వెళ్తామని అనేలా రోగి బంధువులను కౌన్సెలింగ్ ఇస్తున్నారు. వారే స్వయంగా అంబులెన్స్‌లకు ఫోన్ చేసి పిలిపించి, తమకు నిరంతర సంబంధాలు ఉండే ప్రైవేటు ఆసుపత్రికి పంపుతున్నారు. అక్కడి వారు వీరికి పెద్దమొత్తంలో కమీషన్ ఇస్తున్నట్లు విమర్శలున్నాయి.

## రంగరాజన్ పై దాడి హేయం...

## దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నా: ఏపీ సీఎం చంద్రబాబు

**చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు రంగరాజన్ పై దాడి**

**దాడికి పాల్పడిన రామరాజ్యం సంస్థ సభ్యులు**

**హింసను ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదించరాదన్న చంద్రబాబు**

హైదరాబాదులోని చిలుకూరు బాలాజీ ఆలయం ప్రధాన అర్చకుడు సీఎస్ రంగరాజన్ పై రామరాజ్యం సంస్థ సభ్యులు దాడి చేయడం తెలిసిందే. చిలుకూరు ఆలయానికి వచ్చే భక్తులను తమ సంస్థలో చేర్చాలని రామరాజ్యం వ్యవస్థాపకుడు వీరరాఘవరెడ్డి కోరగా, రంగరాజన్ అందుకు నిరాకరించారు. దాంతో రామరాజ్యం సభ్యులు ఆయనపై దాడికి పాల్పడ్డారు. రంగరాజన్ పై దాడిని ప్రతి ఒక్కరూ ఖండిస్తున్నారు. తాజాగా దీనిపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. చిలుకూరు ఆలయ ప్రధాన పూజారి రంగరాజన్ పై దాడి హేయమని, దీన్ని తాను ఖండిస్తున్నానని తెలిపారు. మనం నాగరిక సమాజంలో ఉన్నాం, భేదాభిప్రాయాలు ఉన్నప్పుడు మర్యాదగా మాట్లాడుకోవడం సబబు... ఎప్పటికీ ఇదే సరైన మార్గం అని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ హింసకు తావులేదని, హింస ఏ రూపంలో ఉన్నా అది ఆమోదయోగ్యం కాదని చంద్రబాబు స్పష్టం చేశారు.

# మున్సిపాలిటీ అవినీతిపై " సిట్" అధికారితో దర్యాప్తు చేయించాలి.

ఈ విషయం పై కోలా నాగరాజు మున్సిపల్ ఇంజనీర్ గురప్ప యాదవ్ ను కలవడంతో 20 వేలు డబ్బు ఇస్తే ఇక్కడే వుంటావని చెపుతూ కుంటినాకొడకా అని దూషించారని పేర్కొన్నారు.మరో బాధితుడు మహేశ్వర రెడ్డి నీ సైతం ఎం.ఈ. డి. ఈ నాగభూషణం రెడ్డి సైతం 20 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారన్నారు.మరో బాధితురాలు సుబ్బమ్మ ఉద్యోగ విషయంతో పాటు సీనియర్ ప్రాత్రికేయుల షరీఫ్ బంధువుల డెత్ సర్టిఫికెట్ కోసం కార్యాలయంలో పనిచేస్తున్న అధికారిని వాణి రెండు నెలలు ఆ కాగితం,,ఈ కాగితం అంటూ రెండు నెలలు తిప్పుకున్నారని,అలాగే శానిటరీ అధికారి మురళీ చావు కబురు చల్లగా చెప్పారన్నారు.నన్ అవెలబులిటీ సర్టిఫికెట్ ఇవ్వను నీ ఇష్టం వచ్చిన వారికి చెప్పుకో అని పెదరికి సమాధానం ఇచ్చారని,మొదట్లోనే చెప్పకుండా ఇబ్బందులకు గురిచేశారన్నారు.నంద్యాలలో ఎందరో మున్సిపల్ అధికారుల వద్దకు వచ్చి అవమానాలు పడుతున్నారని అన్నారు.నంద్యాల మున్సిపల్ అధికారులు ప్రజలకు దుర్మార్గమైన పాలన అందిస్తున్నారని ఆరోపించారు.ప్రభుత్వం రాష్ట్ర మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పదవి ఇచ్చారని ఈ విషయంపై అధికారుల తో మాట్లాడితే డైరెక్టర్ అయితే ఏంటి,ఎవరైతే నా కేంటి,మా అడ్మినిస్ట్రేషన్ లో తల దూర్చి వద్దు అని ఆ అధికారి అహంకారంతో మాట్లాడారని పేర్కొన్నారు.గత పాలకులు 20 ఏళ్లుగా మున్సిపాలిటీలో రాబందుల్లా దోచుకున్నారని ఆరోపించారు.2014 లో ఎన్నికల సమయంలో తప్పిదాలు బయటపడతాయని మున్సిపాలిటీ కి చెందిన ఎం బుక్కులు కాల్చివేసారని అన్నారు.కౌన్సిల్ తీర్మానం పుస్తకాలు కనిపించడంలేదని మీకు తెలుసా అని కమిషనర్ ను ప్రశ్నించారు.మున్సిపాలిటీలో 2019 నుంచి 2024 వరకు ఇనార్మేషన్ యాక్ట్ ప్రకారం సేకరించిన విధంగా 412 పనులు జరిగాయని మొత్తం 75 కోట్ల 84 లక్షల పనులు జరిగాయని రికార్డు లో ఉంటున్నారు.కొన్ని పనులు చేయకుండా బిల్లులు తీసుకున్నారని ఆరోపించారు.ఈ పనులకు సంభందించిన పూర్తి వివరాలు ఇవ్వాలని కోరారు.వినామిలతో పనులు చేయకుండా డబ్బులు డ్రా చేశారని అన్నారు.అవినీతి అక్రమాల బయట పడకుండా ఎం బుక్కులు కల్చివేసి తీర్మానాల పుస్తకాలు కనిపించకుండా చేశారని అన్నారు.ఇంటి పన్నులు,ఖాళీ స్థలాల పన్నులు,కొళాయి పన్నులు వసూళ్లు ఆధారాలతో సహా ఎంత వస్తుందో చూపించాలని.ప్రస్తుతం



మున్సిపాలిటీ లో 630 మంది పని చేస్తున్నారు ఏ ప్రభుత్వ హయాంలో తీసుకున్నారో వివరాలు అడిగారు. అప్కాస్, ఏజెన్సీ,ప్రభుత్వం ద్వారా వీరిని నియమించామని కమిషనర్ సమాధానం ఇచ్చారు.మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి ఇంటిలో పనిచేస్తున్న ప్రసాద్, శ్రీను, చెన్ రాయుడు మరి కొంత మంది నెలనెలా జీతాలు తీసుకున్నారని కమిషనర్ కు దృష్టికి తీసుకొచ్చారు.టౌన్ ప్లానింగ్ విభాగంలో ఒక ఎల్పీకి మాత్రమే ఫైల్స్ ఒకే చేస్తారని,మిగతా ఫైల్స్ చేయరనే ఆరోపణలు ప్రజల నుంచి వస్తున్నాయని పేర్కొన్నారు.హస్తవాసి బాగుంటే ,మీ హస్తవాసి బాగుంటుందని అన్న దానికి కమిషనర్ చెప్పిన పిట్ట కథకు అందరినీ నవ్వుల్లో ముంచెత్తారు.పట్టణంలో ఎందరో వైద్యులు ఉన్నా ఒక వైద్యుడు హస్తవాసి బాగుంటే ఆయన వద్దకే వెళతారని,ఆ మాదిరిగానే ఎల్ టీ పి హస్తవాసి బాగుందని ఆయన వద్దకే వెళతారేమో అన్న సమాధానానికి అందరినీ నవ్వుల్లో ముంచెత్తారు.టౌన్ ప్లానింగ్ లో ఏదాదికి 150 ఫైల్స్ వస్తాయని ఎల్ టీ పి లు దాదాపు 40 మందిలో బెటర్ వ్యక్తిని ఎన్నుకొని ఫైల్స్ ఇస్తారని ఆరోపణలపై దృష్టి పెడతానని అన్నారు.మాజీ ఎమ్మెల్యే అనచరులు కొందరు పార్కులకు అభివృద్ధి చేశారని లక్షలు,లక్షలు బిల్లులు స్వాహాచేశారని పూర్తి వివరాలు అందించాలని అన్నారు.శిల్పా ప్రముఖ అనుచరుడు పద్మశ్రీ సుబ్బారాయుడు కరోనా సమయంలో టిట్కో గృహాల్లో కరోనా సోకిన వారికి మంచి నీళ్ళు అందించారని 2 కోట్ల బిల్లులు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు.నంద్యాల మున్సిపాలిటీలో అధికారులు దుర్మార్గమైన పాలన అందిస్తున్నారని త్వరలో పూర్తి ఆధారాలతో ఒక్కొక్కటి బయట పెడతానని అన్నారు.ప్రస్తుతం పార్కుల చుట్టూ అపరిశుభ్రంగా ఉన్నాయని దోమల భారిన ప్రజలు పడుతున్నా ఫాగింగ్ చేయడంలేదన్నారు,మున్సిపల్ పార్క్ లో చిన్న చిన్న వ్యాపారాలు ఖాళీ చేయించారని,యోగా సెంటర్ పై ఆరోపణలు వస్తే ఎందుకు ఖాళీ చేయించలేదని టిడిపి నాయకుడు మాణికంఠ కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. నంద్యాల మున్సిపాలిటీలో ఎందరో మహానుభావులు చైర్మన్లు గా పనిచేశారన్నారు. ఖాదర బాద్ నరసింహారావు ను రెండవ గాంధీ గా పిలుస్తారని అన్నారు.ఆత్మకూరు నాగభూషణం శెట్టి లాంటి వారు పనిచేసి ప్రజలతో సేహభాష్ అనిపించుకున్నారని అన్నారు.మంత్రి ఎన్.ఎం.డి.ఫరూఖ్ ఇంత వయసులో సైతం పగలు,రాత్రి అనే భేదం లేకుండా ప్రజల వినతులు స్వీకరించి పరిష్కారం చేస్తున్నారని అన్నారు.అధికారులు ప్రజలకు పనులు చేయకుండా లంచాల మత్తులో ఉన్నారని అన్నారు.కనీసం కౌన్సిల్ సభ్యులకు కూడా మర్యాద ఇవ్వడం లేదన్నారు.నంద్యాల మున్సిపాలిటీలో జరుగుతున్న,జరిగిన దోపిడీపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకొని వెళతానని అన్నారు అధికారులతో మాట్లాడటానికి ప్రయత్నిస్తే పారిపోయారన్నారు. వారం లోపు అధికారులపై చర్యలు తీసుకోకపోతే న్యాయపరంగా ముందుకువెళతానని అన్నారు .ఆయన వెంట కూటమి నాయకులు జనసేన,టిడిపి,బిజెపి నాయకులు ఉన్నారు.

## 'మద్యం'పై జగన్ పిచ్చి ప్రేలాపనలు

**వైసీపీ హయాంలో భారీగా మద్యం అక్రమాలు**

**పిచ్చి బ్రాండ్లతో జనం సొమ్ము దోచేశారు**


**కల్తీ బ్రాండ్లతో ప్రజల ప్రాణాలు హరించారు**

**జగన్ తెచ్చిన అప్పుల్లో రూ.13వేల కోట్లు చెల్లించాల్సి ఉంది**

**కూటమి వచ్చాక అంతా పారదర్శకం**

**మంత్రి కొల్లు రవీంద్ర**

**అమరావతి,** రాష్ట్ర మద్యం విధానంపై వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారని ఎక్సైజ్‌శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. మంగళవారం ఆయన అమరావతి సచివాలయంలో విలేకరులతో మాట్లాడారు. వైసీపీ హయాంలో పెద్ద ఎత్తున మద్యం అక్రమాలకు పాల్పడి పిచ్చి బ్రాండ్లతో జనం సొమ్మును దోచేశారన్నారు. 2019-2004 మధ్య కాలంలో రాష్ట్రంలో మద్య విధానాన్ని ఏ విధంగా భ్రష్టు పట్టించారో, ఎంతలా దోచుకున్నారో, కల్తీ మద్యంతో ఎంత మంది ప్రాణాలను హరించారో ప్రజలంతా చూశారన్నారు. జగన్ ప్రభుత్వం మద్యం డిపోలను తాకట్టు పెట్టి తెచ్చిన అప్పుల్లో ఇప్పటికీ రూ.13 వేల కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు. నాటి పరిణామాలను దృష్టిలో ఉంచుకుని కూటమి ప్రభుత్వం మద్యం పాలసీని అత్యంత పారదర్శకంగా అమలు చేస్తుంటే, దీనిపై వైసీపీ నేతలు విమర్శలు చేయడం హాస్యాస్పదమని పేర్కొన్నారు. మద్యం షాపుల కేటాయింపు నుంచి బ్రాండ్ల పునరుద్ధరణ వరకూ అత్యంత పారదర్శకంగా అమలు చేయడం చూసి జగన్ రెడ్డి అండ్ కో ఓర్వలేకపోతున్నారన్నారు. ఏకంగా 90వేల దరఖాస్తులు వచ్చాయని, రూ.1800 కోట్ల వరకు ఆదాయం ప్రభుత్వానికి వచ్చిందన్నారు. తాజాగా సీఎం ఇచ్చిన హామీ మేరకు మార్జిన్ మొత్తాన్ని 14శాతానికి పెంచేందుకు నిర?యించడన్ని కూడా వక్ర భాష్యాలు చెబుతున్నారని మంత్రి మండిపడ్డారు. ఒక్కో బాటిల్‌పై రూ. 10 పెంచుతూ తీసుకున్న నిర?యంతో ప్రభుత్వ ఖజానాకు నష్టం అనే వార్తల్లో కూడా ఏమాత్రం నిజం లేదన్నారు.




## బహిరంగ చెత్త వేయు ప్రాంతంలో సీసీ కెమెరా, మైకు ఏర్పాటు

**మల్కాజ్గిరి పల్లె వెలుగు ఫిబ్రవరి 11:** మంగళవారం 139 ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ బి జె ఆర్ నగర్ కాలనీ యందు (జీవీపీ) బహిరంగ చెత్త వేయు ప్రాంతంలో సీసీ కెమెరా %c% మైకు ఏర్పాటు ముఖ్యఅతిథిగా వై ప్రేమ్ కుమార్ కార్పొరేటర్ 139 డివిజన్ లో ప్రారంభం చేయనైనది కార్యక్రమంలో శ్రీ వై. ప్రేమ్ కుమార్ కార్పొరేటర్ 139 ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ వారు సిసి కెమెరా ప్రారంభం చేసినారు, వారు మాట్లాడుతూ గత 45 సంవత్సరాల నుండి ఉన్నటువంటి జీవీపీ బహిరంగంగా చెత్త పాయింట్ ను అనేక రకాలుగా అనేక మంది అధికారులు ప్రయత్నాలు చేసినాకానీ పూర్తిగా నిర్మూలించ లేక పోయారని స్వచ్ఛ్‌సర్వేక్షన్ 2024 లో భాగంగా వినూతనా పద్ధతుల ద్వారా నిఘా సీసీ కెమెరా - మైక్ అనౌన్స్ మెంట్ హెచ్చరిక ద్వారా బిజెఆర్ నగర్ కాలనీ యందు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు అద్భుతమని వీటి ద్వారా అదుపుతప్పిన పనీలేరు కనబడుతున్నదని తప్పు చేయాలి అని అనుకునే వారు దొరికిపోతున్నారని తిరిగి వాళ్ళ చెత్త వేయుటకు రావడంలేదని, తెలియనివారు చెత్త వేయుటకు వచ్చినట్లయితే మైకు ద్వారా హెచ్చరిక తెలియజేయుట జరుగుతున్నదని అట్టి వారిని గురించి వారి ఇంటికి స్వచ్ఛ్ఆటోలు అనుసంధానం చేయుట జరుగుతున్నదని తెలిపినారు ప్రతివారు తమ ఇంటిలోని చెత్తను స్వచ్ఛ ఆటో టిప్పర్ కు మాత్రమే అందివ్వాలని బహిరంగ ప్రదేశాలలో ఓపెన్ ప్లాట్లను చెత్త వేయరాదని వారు ప్రజలకు విజ్ఞప్తి చేసినారు, ఈస్ట్ ఆనంద్ బాగ్ 139 డివిజన్ ను పరిశుభ్రంగా ఉంచడంలో అనేక మార్పులు వచ్చాయని గోడలపై చిత్రపటాలు డివైడర్లకు పెయింటింగ్స్ మరియు జీవీపీలు బహిరంగంగా చెప్పేవి ప్రాంతాలను గుర్తించి రంగోలి వేయుట మరియు వివిధ కాలనీలో గత ఆరు నెలల నుండి ర్యాలీలు ప్లా కార్డుల ర్యాలీలు ప్రదర్శన చేయుట జరుగుతున్నదని అలాగే ఇంటింటికి తిరిగి కూడా చెత్తను స్వచ్ఛ్ఆటో టిప్పర్ కు వేయని వారిని గుర్తించి అంటువ్యాధులు మరియు స్వచ్ఛతపై అవగాహన కల్పించుచున్నారు, కాలనీ వాసులు ముఖ్యంగా చేయవలసిన పని తమ ఇంటిలోని చెత్తను స్వచ్ఛ ఆటో టిప్పర్కు మాత్రమే అందించి ప్రతినెల స్వచ్ఛ టిప్పర్ డ్రైవర్ కు 100 రూపాయలు ఇచ్చినచో చెత్త తొలగించుచుదురని, అందుకు ఆర్థిక సమస్యలు మరియు అంటువ్యాధులు ప్రబలవని తెలిపినారు. సర్కిల్ మల్కాజిగిరి యందు పారిశుద్ధ్య విభాగం అధికారులు ఎంతో ఓర్పుతో ఎంతో కాలం నుండి ఉన్నటువంటి బహిరంగ చెత్త ప్రాంతాలను గుర్తించి నిర్మూలించుటకు ప్రయత్నాలు చేయుచున్నారని అందుకు వారిని అభినందించినారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు బాబు, సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో శ్రీమతి డాక్టర్ కె మంజుల సర్కిల్ ఉప వైద్యాధికారిని మాట్లాడుతూ అంటువ్యాధులు భయంకరమైనటువంటి వ్యాధులు వ్యాప్తి చెందితే అందుకు ఎంతో డబ్బు పిచ్చించుచున్నారని మానసిక ఆందోళనకు గురి అవుతున్నారని అందుకు పరిష్కారం ఒక్కటే అని ప్రతి ఇంటి నుండి చెత్తను స్వచ్ఛ్ఆటో కు ఇచ్చినట్లయితే భయంకరమైన వ్యాధుల నుండి ప్రజలు గురికాకుండా ఉంటారని తెలిపినారు కార్యక్రమంలో వై ప్రేమ్ కుమార్ 139 డివిజన్ కార్పొరేటర్, బాబు స్థానిక నాయకులు డా.కె.మంజుల సర్కిల్ డీసి, వైద్య అధికారి సిహెచ్ శ్రీనివాస్ శా.సూపర్వైజర్, శేఖరయ్య ఎస్ఎఫ్ఏ తదితరులు పాల్గొన్నారు.



# ఇంటి పట్టా కోసం సిపిఐ ధర్నా





బనగానపల్లె ఫిబ్రవరి 11 పల్లె వెలుగు ఇళ్ళు లేని నిరుపేదలు ఇళ్ళు కట్టుకునేందుకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని బనగానపల్లె తహసీల్దార్ కార్యాలయం ముందు భారత కమ్యూనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు.సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయకులు, సిపిఐ మండల స్థాయి నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకు ముందు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ధర్నాను ఉద్దేశించి జిల్లా కార్యవర్గ సభ్యులు రంగనాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు గడిచిన పేదలు ఇల్లు నిర్మించుకునేందుకు ఇళ్ల పట్టాలు ఇవ్వకపోవడం ప్రభుత్వానికి పేదల పట్ల ఉన్న చిత్తశుద్ధి ఏమిటో అర్థం అవుతుందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు ప్రచార కార్యక్రమంలో భాగంగా బనగానపల్లెకు వచ్చినప్పుడు గత వైసిపి ప్రభుత్వం ఇచ్చిన ఇంటి స్థలాలు మరుగుదొడ్లు నిర్మించుకోవడానికి కూడా సరిపోవని మేము అధికారంలోకి వస్తే పట్టణంలో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు స్థలాలు ఇళ్ల పట్టాలుగా మంజూరు చేస్తామని, ఇంటి నిర్మాణం కోసం వైసిపి ప్రభుత్వం ఇస్తున్న 1,80,000 కాకుండా నాలుగు లక్షలు ఇస్తామని వాగ్దానాలు చేశారని అయితే ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు గడిచిన పేదల ఇళ్ల స్థలాల పై ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపట్టలేదని ఆరోపించారు. ఈ నియోజక వర్గానికి చెందిన రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో తన సొంత నిధులు వెచ్చించి అర్హులైన పేదలందరికీ రెండు సెంట్లు స్థలాన్ని ఇస్తానని వాగ్దానం చేశారని అయితే అధికారంలోకి వచ్చినాక ఆ మాట మర్చిపోయారని వాపోయారు. బనగానపల్లె పట్టణంలో నివాసం ఉంటున్న పేదలు ఇల్లు లేక అద్దె ఇళ్లలో ఉంటూ ఇంటి అద్దెలు చెల్లించలేక అవస్థలు పడుతున్నారని వారి అవస్థలు చూసైనా ప్రభుత్వం ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఇంటి పట్టాల కోసం అభ్యర్థిస్తున్న వారి దరఖాస్తులను తహసిల్దార్ కు అంద జేశారు. అనంతరం తహసిల్దార్ నారాయణరెడ్డి మాట్లాడుతూ అర్హులైన నిరుపేదల కోసం ఇల్ల స్థలాలు లేని వారి కోసం ప్రభుత్వం ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని జీవో ఇచ్చిందని అందుకు అనుగుణంగా మండల పరిధిలో 100 ఎకరాల భూమిని సేకరించామని అర్హులను గుర్తించి వారందరికీ ఇళ్ల పట్టాలు మంజూరు చేస్తామని తెలిపారు.

# ప్రతి రైతుకూ గుర్తింపు సంఖ్య.. ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి..





## ఏఓ పవన్ కుమార్..

వెలుగోడు ఫిబ్రవరి 11 పల్లె వెలుగు : వెలుగోడు మండలం మాధవరం మోత్కూరు గ్రామలో మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. రైతు (ఫార్మర్) రిజిస్ట్రీ అమలు ప్రక్రియ సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైంది. తొలి రోజు మండలంలో 114 మందికి విశిష్ట సంఖ్య రైతు సేవా కేంద్రాల ద్వారా జారీ అయినది, ఆధార్ తో దేశంలోని ప్రతి పౌరునికీ గుర్తింపు ఇచ్చినట్లుగానే ప్రతీ రైతుకు 21 నెంబర్లతో యూనిక్కోడ్ (యూసీ) ని కేటాయించాలని కేంద్రం నిర?యించిన సంగతి తెలిసిందే. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలై జేషన్ చేయాలన్న సంకల్పంతో ఈ ప్రాజెక్టును కేంద్రం చేపట్టింది. ఈ ప్రాజెక్టు ద్వారా తొలి దశలో దేశవ్యాప్తంగా భూ యజమానులకు విశిష్ట గుర్తింపు సంఖ్యను జారీ చేయనున్నారు.ఫిబ్రవరి 25వ తేదీలోగా వ్యవసాయ భూమి కలిగిన రైతులకు ఫార్మర్ రిజిస్ట్రీ నెంబర్లు జారీ చేయనున్నారు. తొలుత పీఎం కిసాన్ లబ్ది దారులకు ఫార్మర్ రిజిస్ట్రీ నెంబర్లు జారీ చేస్తారు. ఆ తర్వాత మిగిలిన భూ యజమానులకు జారీ చేయనున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన పథకాలు పొందాలంటే భూ యజమానులు తప్పనిసరిగా ఈ ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు కావాల్సిందే అని ఏఓ పవన్ తెలిపారు. కావున భూ యజమానులు ఆధార్ కార్డు ఆధార్ అనుసంధనమైన మొబైల్ ఓటిపి కొరకు తీసుకొని సంబంధిత రైతు సేవ కేంద్రాల సిబ్బంది ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఏఓ కోరారు. ఈ కార్యక్రమంలో ఏవో తో పాటు వ్యవసాయ విస్తరణ సిబ్బంది అంజిత్ కుమార్ రెడ్డి, నాగలింగం, వీఆర్వో తిరుపాలయ్య పలువురు రైతులు పాల్గొన్నారు.

# వాటర్ గ్రిడ్ పైపు లైన్ పనులను ఎన్ హెచ్ 349 బి పనులను పరిశీలన.





## వేసవిని దృష్టిలో పెట్టుకొని తాగు నీటి కొరత రాకుండా చూడండి. - డోన్ ఎంఎల్ఎ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి.

బేతంచెర్ల ఫిబ్రవరి 11( పల్లె వెలుగు. డోన్ నియోజక వర్గం లోని బేతంచెర్ల, డోన్, ప్యాపిలి మండలాల లోని అన్ని గ్రామాలకు మంచినీరు అందించే గోరుకల్లు రిజర్వాయర్ నుండి ప్యాపిలి మండలం చివరి గ్రామం వరకు మంచినీటి పథకం పనులు,మేఘా వాటర్ గ్రిడ్ పైపులైన్ ద్వారాచేపట్టిన పనులు ఎంత వరకు పూర్తయ్యాయని డోన్ నియోజక వర్గం శాసన సభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి మంగళవారం పరిశీలించడం జరిగింది. వేసవిని ద ృష్టిలో ఉంచుకొని నియోజక వర్గ ప్రజలకు మంచినీరు అందించాలని అలాగే నేషనల్ అథారిటీస్ తాగునీటి పైపులైన్ పనులపై అభ్యంత రాలు కలిగించకుండా చూడాలన్నారు. బేతంచెర్ల మండలం లోని ఆర్ కొత్త పల్లె, ఆర్ఎస్. రంగాపురం, హెచ్. కొట్టాల గ్రామాలలోని అధికారులతో చర్చించారు.వేసవిని ద ృష్టిలో పెట్టుకొని తాగు నీటి సమస్య తలెత్త కుండా, సమన్వయంతో పనులు చేపట్టాలని అధికారలకు సూచించారు.





## 22వ రాష్ట్రస్థాయి కరాటే లో విజేతలు



పల్లె వెలుగు ఫిబ్రవరి 11 విజయవాడ పడమట లోని చెన్నూపాటి రామకోటయ్య మునిసిపల్ ఇండోర్ స్టేడియం లో స్పోర్ట్స్ కరాటే డూ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన 22వ రాష్ట్రస్థాయి కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో డోన్ పట్టణంలోని రామ్స్ స్కూల్ అఫ్ కరాటే క్రీడాకారులు. సాత్విరెడ్డి %బ%/13కుమితి గోల్డ్, తన్విరెడ్డి %బ%/13 కుమితి సిల్వర్, కట బ్రంజ్, అభినయ %బ%/13 కుమితి సిల్వర్, ద్రాక్షయని %బ%/13 కట బ్రంజ్, కుమితి బ్రంజ్, లౌక్య రెడ్డి %బ%/11కట గోల్డ్, నిఖిల్ కట సిల్వర్, పియుష్ రెడ్డి కట బ్రంజ్, మనోజ్ఞ కట బ్రంజ్, హేమంత్ %బ%/17కుమితి బ్రంజ్, %బ%/14 కట లో హిమాతేజ్ బ్రంజ్, చరణ్ దీప్ కుమితీ బ్రంజ్ అభిరామ్ కట బ్రంజ్, భాను ప్రకాష్ కట బ్రంజ్, బాలాజీ బ్రంజ్ మేడల్స్ సాధించి విజేతలుగా నిలిచారు. పతకాలు సాధించిన విజేతలను ప్రముఖులు కరాటే మాస్టర్స్ అభినందనలు తెలిపారు.

## 23 న కర్నూల్ లో మాలల మహాయుద్ధ గర్జన సభ



డోన్ పల్లె వెలుగు ఫిబ్రవరి 11 మాలల మహా యుద్ధ గర్జన సభ ను విజయవంతం చేయాలని ఫోస్టర్లను విడుదల చేసిన డోన్ మాల మహానాడు నాయకులు. నియోజకవర్గం కన్వీనర్ సీనియర్ న్యాయవాది కురిమెట్ల నారాయణ, మండల అధ్యక్షుడు సట్టి రాజశేఖర్ టౌన్ అధ్యక్షులు నాగేంద్ర, నియోజకవర్గ సెక్రెటరీ ఓబయ్య, మాజీ కౌన్సిలర్ జాన్సన్, సీనియర్ నాయకులు జాన్ ప్రభాకర్, లాయర్ సురేంద్రబాబు, నాగేశ్వరావు, క ృష?ంరాజు, మహేష్, బొందల మధు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలి : ఎమ్మెల్యే కోట్ల సూర్య



పల్లె వెలుగు ఫిబ్రవరి 11 రాబోయే వేసవికాలం డోన్ నియోజకవర్గ ప్రజలకు నీటి సమస్య రాకుండా మండల స్థాయి అధికారులు తగు చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో సహించే ప్రసక్తే లేదని శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి అధికారులకు చెప్పారు. ఈ సమావేశం లో ప్రధానంగా వేసవి కాలంలో తాగునీటి సమస్యపై చర్చించారు.నీటి కొరతకు సంబంధించి ఫిర్యాదులు వస్తే సహించేది లేదని స్పష్టంగా తెలిపారు.ఫారెస్ట్, రెవెన్యూ, హైవే అథారిటీస్,మెగా ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పైప్‌లైన్ పనులను వేగంగా పూర్తిచేసి, మార్చి మొదటి వారంలో నీటిని విడుదల చేయాలని ఆదేశించారు.పనుల్లో జాప్యం జరిగితే అంగీకరించబోమని, ఎవరూ దానికి కారణాలు చెప్పరాదని హెచ్చరించారు. పనులపై ఏమైనా సమస్యలు ఉంటే తక్షణమే తన ద ృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజలకు నీరు అందించడంలో సమన్వయ లోపం పేరుతో సమర్థనలు చెప్పినా అంగీకరించమని స్పష్టం చేశారు.ఈ సందరరేగా, మెగా ఇంజినీరింగ్, ఎన్‌హెచ్ 340బీ, అటవీ మరియు రెవెన్యూ శాఖ అధికారులతో కలిసి వచ్చే వేసవికాలంలో నీటి సమస్యలు లేకుండా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆయా శాఖల ప్రభుత్వ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ స్కూల్ విద్యార్థి పీయూష్ రెడ్డి కటా విభాగంలో బ్రాంజ్ మెడల్

డోన్ పల్లె వెలుగు ఫిబ్రవరి 11 విజయవాడ పడమట లోని చెన్నూపాటి రామకోటయ్య మునిసిపల్ ఇండోర్ స్టేడియంలో లో స్పోర్ట్స్ కరాటే డూ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన 22వ రాష్ట్రస్థాయి కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో డోన్ పట్టణంలోని నారాయణ పాఠశాలలో 5తరగతి చదువుతున్న పియుష్ రెడ్డి కటా విభాగంలో బ్రంజ్ మెడల్ సాధించాడు. పాఠశాల ఆవరణలో జరిగిన ప్రార్ధన సమయంలో విద్యార్థిని కరాటేమాస్టర్ రమణ ను ప్రిన్సిపాల్ నాగరాజు వైస్ ప్రిన్సిపాల్ శకుంతల, డీన్ రఫీ, ఈరన్న, సుధారాణి అభినందనలు తెలిపారు.



# తణుకు మండలం వేల్పూరు కృష్ణా నందం పౌల్ట్రీ నుండి నమూనాలను పరీక్షించగా ఏవియన్ ఇన్ఫ్లూయెంజా గా నిర్ధారణ..





**వేల్పూరు లోని కృష్ణా నందం పౌల్ట్రీ ఫామ్ నుండి 0-1 కి.మీ. ప్రాంతాన్ని ఇనెక్షన్ జోన్‌గా గుర్తింపు..**

**ఇనెక్షన్ జోన్‌లోని కోళ్ల ఫారాలను మూడు నెలల పాటు మూసివేతకు ఆదేశాలు..**

**ఇనెక్షన్ జోన్ నుండి 1-10 కి.మీ. ప్రాంతాన్ని సర్వేలెన్స్ జోన్‌గా (అలర్ట్ జోన్) గుర్తింపు..**

**వ్యాధి సోకిన మరియు హెచ్చరిక జోన్ (0-10 కి.మీ) లోపల మరియు వెలుపల కోళ్లు మరియు గుడ్ల రవాణా నిషేధం..**

**చెక్ పోస్ట్ లు ఏర్పాటు..**

**ఆ పరిధిలో అన్ని చికెన్ దుకాణాలు మరియు గుడ్డు దుకాణాలు మూసివేతకు ఆదేశాలు...**

**చనిపోయిన కోళ్ల తొలగింపు కార్యకలాపాలలో పాల్గొనేందుకు 20 రాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లను ఏర్పాటు...**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

భీమవరం: చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 11, పల్లె వెలుగు వేల్పూరు గ్రామంలోని కృషా? నందం పౌల్ట్రీ నమూనాలను పరీక్షించగా ఏవియన్ ఇన్ఫ్లూ ఎంజా పాజిటివ్ గా నిర్ధారణ అయిందని, అరికట్టేందుకు అన్ని రకాల అత్యవసర చర్యలను చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. మంగళవారం పెద్దఅమిరం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నందు వేల్పూరు గ్రామం క ృషా?నందం పౌల్ట్రీలో సోకిన ఏవియన్ ఇన్ఫ్లూఎంజా పై వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి తీసుకోవాల్సిన జాగ్రత్త లపై పలు ఆదేశాలను జారీ చేసారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి కూడా పాల్గొన్నారు. ఈ సందంర్ేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ వేల్పూ రు గ్రామంలోని కృషా?నందం పౌల్ట్రీలో నమూనాలను పరీక్షిం చగా ఏవియన్ ఇన్ఫ్లూఎంజా పాజిటివ్ గా నిర్ధారణ అయిందని, కృషా?నందం పౌల్ట్రీ ఫామ్ నుండి 0-1 కి.మీ. ప్రాంతాన్ని ఇనెక్షన జోన్‌గా గుర్తించడం జరిగిందన్నారు. ఇనెక్షన్ జోన్ లోని అన్ని కోళ్ల పక్షులను తొలగించి పాతి పెట్టడానికి ఆదేశం చినట్లు తెలిపారు. ఇనెక్షన్ జోన్‌లోని కోళ్ల ఫారాలను 3 నెలల పాటు మూసివేయడం జరుగుతుందన్నారు. ఇనెక్షన్ జోన్ నుండి 1-10 కి.మీ. ప్రాంతాన్ని సర్వేలెన్స్ జోన్‌గా (అలర్ట్ జోన్) గుర్తించడం జరిగిందన్నారు. 17 గ్రామాలు సర్వేలెన్స్ జోన్‌లో ఉన్నాయని, వాటిలో కొమరవరం, అత్తిలి, కావలిపురం, ఇయెర్ చెరువు, గోటేరు, మండపాక, ఇరగ గవరం, తేతలి, రేలంగి గుమ్మంపాడు, పాలి, ఒరిగేడు, బల్లి పాడు, తనుకియు, మల్లిపాడు, అర్జునిడిపాలెం ఉన్నాయన్నారు. ఈ పరిధిలోని అన్ని చికెన్ దుకాణాలు, గుడ్డులు దుకాణాలు మూసివేయడానికి ఆదేశించినట్లు తెలిపారు. వ్యాధి సోకిన మరియు హెచ్చరిక జోన్ (0-10 కి.మీ) లోపల మరియు వెలుపల కోళ్లు మరియు గుడ్ల రవాణా పూర్తిగా నిషేధించడం జరిగిందన్నారు. నిఘా ప్రాంతంలోని అన్ని పొలాలు మూడు వారాల పాటు పరిశీలనలో ఉంటాయని తెలిపారు. వేల్పూరు హైవే, వేల్పూరు రైల్వే గేటు, అత్తిలి, వీరభద్రపురం, మల్లిపూడి, కొత్తపాడు ప్రాంతాలలో చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వెటర్నరీ డాక్టర్, ఇతర సిబ్బందితో కలిపి 20 రాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని, వారి పరివేక్షణలో కోళ్ల తొలగింపు, పూడ్చి పెట్టె కార్యకలాపాల విధులను కేటాయిం చడం జరిగిందన్నారు. జిల్లా పంచాయతీ అధికారి, మున్సిపల్ కమిషనర్లు పారిశుధ్యం, పారవేయడం విధానాలను ఖచ్చితం గా పాటించాలన్నారు. రెడ్ జోన్ పరి దిలో జెసిబి లు, లైమ్, బ్లీచింగ్ పౌడర్ లను సమకూర్చా ల న్నారు. పోలీసు శాఖ శాంతి భద్రతలను, కోళ్ళు, పౌల్ట్రీ ఉత్ప త్తుల కదలికపై కఠినమైన నిఘా ఉంచాలన్నారు. ఆర్ఆర్ బృం దాలకు యాంటీ వైరల్ మందు లను, కోళ్ల తొలగింపు కార్యక లాపాలలో పాల్గొన్న సిబ్బంది అందరి ఆరోగ్యాన్ని పర్యవేక్షిం చడానికి వైద్య సిబ్బంది ఏర్పాటు చేయాలని డి ఎం అండ్ హెచ్ ఓ ఆదేశించారు. అడవి, వలస పక్షుల మరణాలు ఆ ప్రాంతం లో ఏమైనా జరిగితే పరిశీలించేందుకు సిబ్బందిని ఏర్పాటు చ ేయాలని జిల్లా అటవీ అధికారిని ఆదేశించారు. ఈ సమావే శం లో జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, డీఆర్ఓ మొగిలి వెంక టేశ్వర్లు, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి మురళీక ృష?, జెడ్పి సి ఇ ఓ సుబ్బారావు, డిపిఓ అరుణ శ్రీ, డిఎఫ్ఓ ఆశా కిరణ్, డిఎస్ఓ బి.సరోజ, డిఎం హెచ్ఓ భాను నాయక్, రవా ణాశాఖ అధికారి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కొండూరుకు బెస్ట్ టీచర్ అవార్డు



తిరుపతి. ఫిబ్రవరి 11 .పల్లె వెలుగు :తిరుపతి జిల్లా గూడూరు మండల పరిధి విందూరు ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు రచయిత కొండూరు వెంకటేశ్వరరాజుకు బెస్ట్ టీచర్ అవార్డు లభించింది. విద్య, సాహిత్య, సేవా రంగాల్లో రెండు దశాబ్దాలుగా ఆయన చేస్తున్న స్ఫూర్తిదాయక సేవలను ప్రశంసిస్తూ ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, గోండా పట్టణానికి చెందిన ఆలిండియా సేవా సంస్థ శాంతి ఫౌండేషన్ వారు వార్షికోత్సవం సందర్ేగా ఈ అవార్డును ప్రదానం చేశారు. ఇందుకు సంబంధించి అంతర్జాలంలో అందిన ద ృవపత్రాన్ని మంగళవారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు డివియన్ మల్లిఖార్జునరావు చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్ేగా సహచర కవులు, ఉపాధ్యాయులు కొండూరును అభినందించారు.

# నంద్యాల డిపో నుండి అరుణచలం స్పెషల్ బస్సు




నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 11 ..పల్లె వెలుగు :నంద్యాల డిపో నందు గత రెండు సంవ్సతరాల నుండి ప్రతి నెల పౌర?మి రోజులలో అరుణాచలం కి సూపర్ లగ్జరీ (2o2) స్పెషల్ బస్సు నడుపబడుచున్నది. మంగళవారం కూడా అనగా 11.02.25 వ తేదిన అరుణా చలం కు బస్సు నడపడం జరిగింది. అడ్వాన్స్ రిజర్వేషన్ సౌకర్యం కల్పించబడినది . రానుపోను చార్జి రిజర్వేషన్ తో కలిపి 1750 రూపాయలు అగునని డిపో మేనేజర్ గంగాధర్ తెలిపారు.

# ప్రమాదాల నివారణకు అన్ని శాఖలు మానవతా కోణంలో ఆలోచించి భద్రతా చర్యలు తీసుకోవాలి






**జాతీయ రహదారులపై యాక్సిడెంట్ స్పాట్ లలో నిబంధనల ప్రకారం కచ్చితంగా పటిష్టమైన చర్యలు తీసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

కర్నూలు, పల్లె వెలుగు .....ప్రమాదాల నివారణకు అన్ని శాఖలు మానవతా కోణంలో ఆలోచించి సమన్వయంతో భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా నేషనల్ హై వే, ఆర్ అండ్ బి తదితర శాఖల అధికారులను ఆదేశించారు.. మంగళవారం కలెక్టరేట్ మినీ కానారేన్స్ హాల్ లో డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్ేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేషనల్ హైవే ల్లో నిబంధనల ప్రకారం సైన్ బోర్డులు, రంబుల్ స్ట్రిప్స్, స్పీడ్ బ్రేకర్స్ తదితర చర్యలు తీసుకున్నారా లేదా అన్ని జాతీయ రహదారులపై సంబంధిత శాఖల అధికారుల టీమ్ తో వెళ్లి పరిశీలించాలని కలెక్టర్ ఆర్ అండ్ బి ఎస్ ఈ ని ఆదేశించారు..వారం, పది రోజుల్లోపు ఈ ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు..నిబంధనల ప్రకారం చర్యలు లేకుంటే, వాటిని ఏర్పాటు చేసేలా నేషనల్ హైవే ఉన్నతాధికారుల ద ృష్టికి ప్రతిపాదనలు పంపిస్తామని కలెక్టర్ తెలిపారు.. ఇప్పటి వరకు నేషనల్ హైవే ల పై 37 బ్లాక్ స్పాట్లలో ఏర్పాటుచేసిన సైన్ బోర్డులు రంబుల్స్ ట్రిప్స్ స్పీడ్ బ్రేకర్లు తదితర చర్యలకు సంబంధించిన ఫోటోలను పంపించాలని కలెక్టర్ ఆదేశించారు..నేషనల్ హైవే రహదారుల్లో భద్రతా చర్యలు తీసుకుంటున్న విధంగా ఆర్ అండ్ బి రోడ్లసి జరిగే ఆక్సిడెంట్ స్పాట్ ప్రదేశాల్లో కూడా తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..కోడుమూరు రోడ్ లో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయి, వాటి నివారణకు ఏమి చేయగలమో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్ అండ్ బి ఎస్ ఈ ని ఆదేశించారు. ప్రతి నెలా సమావేశానికి వచ్చే ముందు రహదారుల భద్రత కు సంబంధించి మరమ్మత్తులు ఎక్కడ చేయాలి, మన పరిధిలో చేయగలిగినవి ఏవి, ఏ పనులు చేపట్టాలి అన్న పూర్తి వివరాలతో, సరైన అంచనా నివేదికలతో రావాలని కలెక్టర్ ఆర్ అండ్ ఎస్ ఈ ని ఆదేశించారు.. యాక్సిడెంట్ కేసులు ఎక్కువగా జరుగుతున్నాయని, ర్యాష్ డ్రైవింగ్ తదితర అంశాలపై వీడియో లు రూపొందించి కళాశాలల్లో విద్యార్థులకు ప్రదర్శించి చూపాలని కలెక్టర్ డిటీసీ ని ఆదేశించారు. యువతకు అవగాహన కల్పించే విధంగా విరివిగా అవగాహనా సదస్సులను ఏర్పాటు చేయాలన్నారు.. హిట్ అండ్ రన్ కి సంబంధించి పెండింగ్ లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.. గ్రామాల నుండి హైవే కి కనెక్ట్ అయ్యే అప్రోచ్ రోడ్ల వద్ద స్పీడ్ బ్రేకర్ లు, గ్రిల్ లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ నేషనల్ హైవే అధికారులను ఆదేశించారు.. ఎల్లమ్మ తల్లి గుడి దగ్గర అప్రోచ్ రోడ్డు కు సంబంధించి త్వరితగతిన భూసేకరణ ను పూర్తి చేయాలని కలెక్టర్ ఎన్హెచ్ అధికారులను ఆదేశించారు. పెద్దపాడు నుండి హైదరాబాద్ ఎన్హెచ్ కు లింక్ చేస్తూ ఔటర్ రింగ్ రోడ్ ఏర్పాటుకు సంబంధించి 6.5 ఎకరాల భూ సేకరణ కి ఎంత ఖర్చు అవుతుందో నివేదిక సమర్పించాలని కలెక్టర్ అడిషనల్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు..ఔటర్ రింగ్ రోడ్ నిర్మాణం వల్ల ట్రాఫిక్ రద్దీ చాలా తగ్గుతుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు.. సూరత్ హైవే రోడ్డు పనులు ఎప్పుడు పూర్తి చేస్తారని కలెక్టర్ సంబంధిత ఎన్ హెచ్ పిడి ని అడిగి తెలుసుకున్నారు.. బళ్లారి చౌరస్తా వద్ద ఉన్న ఆంజనేయ స్వామి గుడి దగ్గర ఫ్రీ లెఫ్ట్, బస్ స్టాండ్ నుండి బెంగళూర్ రోడ్ కు వెళ్ళ వాహనాల కోసం ఫ్రీ లెఫ్ట్ ఏర్పాటుపై అధికారులతో చర్చించారు.. ఇందుకు సంబంధించి త్వరితగతిన అవసరమైన చర్యలను తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ప్రభుత్వ సర్వజన వైద్యశాల బయట ట్రాఫిక్ రద్దీ తగ్గించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని హాస్పిటల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ను ఆదేశించారు.. రాజ్ విహార్ వద్ద శాటిలైట్ బస్ స్టాండ్ ఏర్పాటు కు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్టీసీ ఆర్ ఎం ను ఆదేశించారు.. నేషనల్ హైవే ల పై సిటీ స్టార్టింగ్ ప్లేస్ నుండి సీ సీ కెమెరా లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ గ్రామాల నుండి హైవే కి కనెక్ట్ అయ్యే అప్రోచ్ రోడ్ల వద్ద స్పీడ్ బ్రేకర్ లు తప్పకుండా ఏర్పాటు చేయాలన్నారు..ఎక్కడ ఏర్పా టు చేయాలో వివరాలు ఇస్తామని ఎస్పీ నేషనల్ హైవే అధికా రులకు తెలిపారు.. నేషనల్ హై వే ల పై కొన్ని బ్లింకర్ లు లేవని, డార్క్ గా ఉందని, మల్టీ కలర్ బ్లింకర్ లు ఏర్పాటు చేయాలని, అదే విధంగా రేడియం, జిగ్ జాగ్ లను ఏర్పాటు చేయాలని ఎస్పీ నేషనల్ హై వే అధికారులను ఆదేశించారు. నేషనల్ హైవే లలో రోడ్ సైడ్ లో వాహనాలు ఆపడం ద్వారా ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, ట్రాఫిక్ పోలీసులతో పాటు నేషనల్ హైవే పెట్రోలింగ్ వాహనాల ద్వారా కూడా రోడ్ సైడ్ వాహనాలను ఆప కుండా చర్యలు తీసుకోవాలని ఎస్పీ నేషనల్ హైవే అధికా రులకు సూచించారు.. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, పంచాయతీ రాజ్ ఎస్ఈ రామచంద్రా రెడ్డి, డిటిసి శాంతకుమారి, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ఏవో సింధు సుబ్రమణ్యం, నేషనల్ హైవే పిడి లు, పాల్గొన్నారు..

# 2025 - 26 విద్యా ప్రవేశాల కొరకు దరఖాస్తు చేసుకోండి.

**అంబేద్కర్ గురుకుల బాలికల విద్యాలయం**

**ఇంఛార్జ్ ప్రిన్సిపాల్ ఎ.ఆర్.సుస్మిత**




డోన్ పల్లె వెలుగు ఫిబ్రవరి 11 2025 - 26 విద్యా సంవత్సరమునకు ఐదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలని అంబేద్కర్ గురుకుల బాలికల విద్యాలయం ఇంఛార్జ్ ప్రిన్సిపాల్ ఎ.ఆర్.సుస్మిత ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్ేగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల విద్యాలయాల్లో 2025 - 26 విద్యాసంవత్సరాలను గాను 5 వ తరగతి ఇంగ్లీష్ మాధ్యమం మరియు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశమునకు 7 తేది నుంచి 6 తేదీ వరకు బాలికలు దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయని అన్నారు. కావున విద్యార్థినిలు, తల్లిదండ్రులు గమనించి, ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలని వారు తెలిపారు.

# పతి రైతుకు విశిష్ట సంఖ్య (యూనిక్ ఐడి )తప్పని సరి.

బేతంచెర్లఫిబ్రవరి11పల్లె వెలుగు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే పీఎం కిసాన్,అన్నదాత సుఖీభవ మరియు ఏ ఇతర పథకాలు రైతులకు వర్తించాలన్నా కూడా, ప్రతి రైతుకు విశిష్ట సంఖ్య (యూనిక్ ఐడి ) చేసుకోవాలని బేతంచెర్ల మండల వ్యవసాయ అధికారి జి. కిరణ్ కుమార్ మంగళవారం ప్రకటన ద్వారా తెలిపారు. దీనికి సంబంధించి రైతు సేవ కేంద్రాల్లో అగ్రికల్చర్ అసిస్టెంట్ లు ఈ ప్రక్రియను మొదలు పెట్టారన్నారు. అందువల్ల ప్రతి రైతు రైతు సేవ కేంద్రాల లోని అగ్రికల్చర్ అసిస్టెంట్ లను సంప్రదించి, రిజిస్ట్రేషన్ చేసుకొని విశిష్ట సంఖ్య (యూనిక్ ఐడి ) పొందవలెనని తెలిపారు. ఈ విశిష్ట సంఖ్య ఉన్న రైతులకు మాత్రమే పిఎం కిసాన్ మరియు అన్నదాత సుఖీభవపథకాల డబ్బులు పడతాయన్నారు. అన్ని రైతు సేవ కేంద్రాల్లో రైతులకు రిజిస్ట్రేషన్ కార్యక్రమం మొదలు పెట్టారని తెలిపారు గూటు పల్లె గ్రామం లో హార్టికల్చర్ అసిస్టెంట్ రాజు నాయక్ మరియు ఎంపీఈడి బాలక ృష?, రైతులు పాల్గొన్నారు.



# పి.వై నరసింహులు మృతికి సీపీఐ ఘన నివాళి.

మ్రరిపాడు ఫిబ్రవరి 11 పల్లె వెలుగు .: బద్వేల్ పట్టణం లోని మర్తోమ నగర్ లో సీపీఐ సీనియర్ నాయకుడు నరసింహులు మ ృతి సందర్ేగా, ఆయన ఇంటి వద్దకు వెళ్లి ఆయన పార్థివ దేహానికి ఎర్రజెండా కప్పి పూల దండలు వేసి ఘనంగా సంతాపం తెలిపిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వడ్డ మాను వీరశేఖర్, మాట్లాడుతూ సిపిఐ పార్టీ అంకితభావంతో 30 సంవత్సరాలుగా పార్టీ సభ్యుడుగా, పట్టణ కార్యదర్శిగా, ఆఫీస్ శాఖ సెక్రెటరీగా నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు పార్టీ నాయకుడు బద్వేల్ పార్టీ ఆఫీస్ నిర్మాణంలో కీలక సభ్యుడిగా ఉండి అనునిత్యం పార్టీ కోసం, వారి భార్య ,వారి కుమార్తె పనిచేయడం చాలా సంతోషమని ఈ రోజుల్లో ఆ విధంగా పనిచేసే వాళ్లు అరుదు అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, పట్టణ కార్యదర్శి బాలు,, రూరల్ కార్యదర్శి ఇమ్మానుయేలు, కార్యవర్గ సభ్యులు పడిగే వెంకటరమణ, సనమాల చెన్నయ్య, నాగరాజు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు మెరువ మల్లికార్జున, పుల్లయ్య, నవీను,, మల్లేష్ పార్టీ సభ్యులు వెంకటేశు తదితరులు పాల్గొన్నారు



# ఎమ్మినెన్స్ సిగ్మా-2కే 25 పోస్టర్ ఆవిష్కరణ



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 11 . పల్లె వెలుగు : శాంతిరామ్ ఇంజినీరింగ్ కాలేజ్, నంద్యాల లోని ఎలక్ట్రానిక్స్ %డ% కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగం మరియు బేసిక్ సైన్సెస్ విభాగం సంయుక్తంగా నిర్వహించనున్న 14వ జాతీయ స్థాయి సాంకేతిక సదస్సు "ఎమ్మినెన్స్ సిగ్మా-2 కే 25" పోస్టర్ ఆవిష్కరణ వేడుక కాలేజ్ ప్రాంగణంలో ఘనంగా జరిగింది. ఈ పోస్టర్‌ను కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. వి. సుబ్రహ్మణ్యం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్లు ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డా. వై. మల్లికార్జునరావు, బేసిక్ సైన్సెస్ విభాగాధిపతి డా. బి. శేషయ్య పాల్గొన్నారు. సహ-కన్వీనర్లు డా. జి. సౌమ్య, డా. బి. హారిత తో పాటు ఇతర విభాగాధిపతులు కూడా హాజరయ్యారు. ఫిబ్రవరి 28 %డ% మార్చి 1, 2025 తేదీలలో ఈ సదస్సు శాంతిరామ్ ఇంజినీరింగ్ కాలేజ్, నంద్యాల లో నిర్వహిం చనున్నారు. ఇందులో పేపర్ ప్రెజెంటేషన్, టెక్నికల్ క్విజ్, ఐడియాథాన్, సర్క్యూట్ మాస్టర్, టెక్ డిబేట్, ఛాలెంజ్ లాంటి సాంకేతిక పోటీలు, అలాగే ఫ్యాషన్ షో, డాన్స్, స్టాండప్ కామెడీ, మెలోడీ మార్వెల్, ఫోటో గ్రఫీ, ట్రెజర్ హంట్, వంటకాల పోటీ, టెక్నికల్ డ్రాయింగ్ లాంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడనున్నాయి. ఈ టెక్ ఫెస్ట్ లో పాల్గొనే విద్యార్థులకు రూ. 1 లక్ష ప్రైజ్ మనీ గెలుచుకునే అవకాశం ఉంది. ఆసక్తిగల విద్యార్థులు ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. వి. సుబ్రహ్మణ్యం గారు మాట్లాడుతూ, "ఇంటర్-డిసిప్లినరీ లెర్నింగ్, పరిశోధనలో, సాంస్కృతిక మరియు కళారంగం లో విద్యార్థులను ప్రోత్సహించడమే ఈ సదస్సు లక్ష్యమని" తెలిపారు. కన్వీనర్లు డా. వై. మల్లికార్జునరావు, డా. బి. శేషయ్య, సహ-కన్వీనర్లు డా. జి. సౌమ్య, డా. బి. హారిత తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తూ, ఈ కార్యక్రమం విద్యార్థులకు అపూర్వమైన అవగాహనను, అనుభూతిని అందించనుందని అన్నారు.

## రాష్ట్ర సాయి టెన్నిస్ క్రికెట్ బాల్ పోటీలకు ఎంపికైన శాంతిరాం విద్యార్థి



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 11 . పల్లె వెలుగు ):శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన జకీవుల్లా రాష్ట్రస్మాయి టెన్నిస్ క్రికెట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిస్సిపల్ డా. యం.వి. సుబ్రమణ్యం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 9 న ఆళ్లగడ్డ పట్టణంలోని వైపిపిఎమ్ జూనియార్ కాలేజీ గ్రాండ్ లో నిర్వహించిన 'కర్నులు, నంద్యాల ఉమ్మడి జిల్లాల క్రికెట్ జట్టు ఎంపిక పోడులలో శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల విద్య ఎంసీఏ జాక వుల్లా, అత్యంత ప్రతిభకనభరచి జిల్లా జట్టుకు ఎంపికై ఆయ్యారని ఈ నెల 21వ తేది నుండి ఈ తిరుపతి దగ్గర వున్న చంద్రగిరి హైస్కూలులో జారిగా "సోసియర్ మిస్.ధాఉమెన్ రాష్ట్ర స్థాయి ఒన్నిస్‌బాల్ క్రికెట్ పోటీలలో పాల్గొంటారని అన్నారు .ఈ సందర్భగా విద్యార్శిని అభినందిచారు.

# మంత్రి పార్థసారధికి యాదవ సంఘ నాయకుల సత్కారం

## సీఎం చంద్రబాబు నాయుడు కి ధన్యవాదాలు తెలిపిన యాదవ సంఘ నాయకులు



విజయవాడ చీఫ్ బ్యూరో,ఫిబ్రవరి 11 పల్లె వెలుగు నామినేటెడ్ పదవుల్లో బీసీ లకు 34 శాతం రిజర్వేషన్ ప్రకటిస్తూ ఆంధ్రప్రదేశ్ క్యాబినెట్ ఆమోదం తెలిపిన విషయం ప్రకటించిన రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి ని కృషా?జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ ఛైర్మన్ రొండి కృష? యాదవ్ నేతృత్వంలో అఖిల భారత యాదవ మహాసభ నాయకులు కలిసి కృతజ్ఞతలు తెలిపి, మంత్రికి చిరు సత్కారం నిర్వహించారు. ఈ సందరగా అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీలను గుర్తిస్తూ చేసిన మంచి పని,అది క్యాబినెట్ నిర?యంగా ప్రకటించిన రాష్ట్ర మంత్రి ద్వారా ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపినట్లు పేర్కొన్నారు. అదే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కుల జన గణన ప్రకటించి, త్వరితగతిన పూర్తి చేయాలనే తమ వినతిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లవలసిందిగా మంత్రి నీ కోరినట్లు పెద్దిబోయిన తెలిపారు. అలానే యాదవ కార్పోరేషన్ కి 1000 కోట్లు నిధులు తక్షణం విడుదల చేయాలని, రాజధాని ప్రాంతంలో "యాదవ భవన్" నిర్మాణానికి సహకరించాలని విజ్ఞప్తి చేయడం జరిగిందని పెద్దిబోయిన చెప్పారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ నేషనల్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ వీర్ల శ్రీరాం యాదవ్, రాష్ట్ర బీసీ నాయకులు కొలుసు రాజా యాదవ్, లోయ శివాజీ యాదవ్ అఖిల భారత యాదవ మహాసభ నాయకులు నక్కనబోయిన కాసులు యాదవ్, దాది గోపాల్ యాదవ్, పిన్నిబోయిన ప్రభు కుమార్, ఆర్లపటి సురేష్, గొడ్డటి సత్యనారాయణ, అంగిరేకుల దుర్గా ప్రసాద్, కనపర్తి శేషమ్మ, గుండాల సాంబశివ రావు, సరా?ల శ్రీను, బోను ప్రసాద్, బోను హరిబాబు, రాచమళ్ళ పర్వతాలు, రాచమళ్ళ ఆంజనేయులు, మద్దిబోయిన సుధీర్, కిలారి నూకరాజు , మల్లి బోయిన శివాజీ పాల్గొన్నారు..


## నామమాత్రంగా ప్రవేట్ హాస్పిటల్ స్కానింగ్ సెంటరు లు తనిఖీ



కర్నూలు పల్లె వెలుగు.....కర్నూలు పట్టణం లోని సాయి మేగా మల్టీ స్పెసాలిటి హాస్పిటల్ మరియు స్కానింగ్ కేంద్రము యెక్క రెన్యువల్ ఇన్స్ పెక్సన్ లో బాగంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ %ూ%. శాంతికళ తనిఖీ చేసారు. ఈ సందర్భగా వారు మాట్లాడుతూ హాస్పిటల్ మరియు స్కానింగ్ కేంద్రం నందలి రికార్డ్స్ మరియు రిపోర్ట్స్ పరిశీలించడం జరిగిదని తెలిపారు. జిల్లా లోని హాస్పిటల్ మరియు స్కానింగ్ కేంద్రాల యాజమాన్యం రికార్డ్స్ మరియు రిపోర్ట్స్ నిబందనల ప్రకారం నిర్వహించాలని, వైద్యుల అర్హతా సర్టిఫికేట్లు డిస్లే చేయాలని మరియు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించరాదని అట్లు లేని యడల %ూూవీజ% మరియు %ూజ ఉూచీఱ% చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోబడునని తెలిపారు. హాస్పిటల్ మరియు స్కానింగ్ కేంద్రాల రిజిస్ట్రేషన్ మరియు రెన్యువల్ కొరకు అన్ని అర్హతా ప్రమాణాల ప్రకారం అప్లై చేయవలేనని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో %ఱజుమీూ% శ్రీనివాసులు శెట్టి , ఆరోగ్య విద్యాబోదకురాలు పద్మావతి తదితరులు పాల్గొన్నారు



## ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం.. ఆ ఇళ్లు, ఇళ్ల స్థలాలపై ఎంక్వయిరీ..



అమరావతి చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 11పల్లె వెలుగు గత వైసీపీ ప్రభుత్వంలో పేదల పేరుతో ఇచ్చిన ఇళ్లు, ఇళ్ల స్థలాలపై కూటమి సర్కార్ స్పెషల్ ఫోకస్ పెట్టింది. అందరికీ ఇళ్లు కార్యక్రమంలో కేటాయించిన ఇళ్లు, ఇళ్ల స్థలాల్లో అనర్హులను గుర్తించే పనిలో పడింది.దానిలో భాగంగా.. ఏపీ ప్రభుత్వం సంచలన నిర?యం తీసింది. గత ప్రభుత్వ హయాంలో అందరికీ ఇళ్లపై పునర్విచారణకు ఆదేశాలు ఇచ్చింది. ఐదు రోజుల పాటు రెవెన్యూ శాఖతో సర్వే చేయించాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. ఈ నెల 15లోగా నివేదిక ఇవ్వాలని స్పష్టం చేసింది. ఇక.. అందరికీ ఇళ్ల కార్యక్రమంలో ఇచ్చిన ఇళ్ల స్థలాల్లో ఎంతమంది ఇళ్లు కట్టుకున్నారనే విషయంపై సర్వే చేయనున్నారు అధికారులు. ఇచ్చిన స్థలాల్లో ఎంతమందికి పట్టాలున్నాయనేది తేల్చను న్నారు. ప్రధానంగా అనర్హులను గుర్తించనున్నారు.సర్వేకు సంబంధించిన ఓ చెక్ లిస్ట్ ఫార్మాట్‌ను కూడా జిల్లాల కలెక్టర్లకు పంపింది. దాంతో.. ఆయా అంశాల వారీగా సర్వే చేయనున్నారు రెవిన్యూ శాఖ అధికారులు. గతంలో అనర్హులు ఇళ్ల పట్టాలు పొందారని, కొంతమంది ఇంట్లో ఇద్దరు, ముగ్గురికి కూడా ఇళ్ల పట్టాలు ఉన్నాయని పెద్దయెత్తున ఆరోపణలు వ్యక్తం అయ్యాయి. చాలా మంది పట్టాలు పొంది స్థలాల్ని ఇతరులకు అమ్మేశారని కూడా విమర్శలు ఉన్నాయి. దాంతో.. అప్పట్లో ఇచ్చిన ఇంటి స్థలాన్ని అమ్మినా, కొన్నా వెనక్కి తీసుకునే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఏపీ ప్రభుత్వం నిర?యంతో ఇళ్ల పట్టాలు పొందేందుకు తమకు అన్ని అర్హతలూ ఉన్నాయని లబ్ధిదారులు నిరూపించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. లబ్ధిదారులు సరైన ఆధారాలు చూపించకపోతే ఇళ్ల పట్టాలు రద్దయ్యే అవకాశాలు ఉన్నాయి. మొత్తంగా%ూ% గత ప్రభుత్వంలో కేటాయించిన ఇళ్ల స్థలాలపై అధికారులు ఇచ్చే సర్వే రిపోర్ట్ అధారంగా ఏపీ ప్రభుత్వం కీలక నిర?యం తీసుకోనుంది.

# ప్రమాదాల నివారణకు అన్ని శాఖలు మానవతా కోణంలో ఆలోచించి భద్రతా చర్యలు తీసుకోవాలి

## జాతీయ రహదారులపై యాక్సిడెంట్ స్పాట్ లలో నిబంధనల ప్రకారం కచ్చితంగా పటిష'మైన చర్యలు తీసుకోవాలి,:- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కందనవోలు న్యూస్ కర్నూలు, ఫిబ్రవరి 11: పల్లె వెలుగు ప్రమాదాల నివారణకు అన్ని శాఖలు మానవతా కోణంలో ఆలోచించి సమన్వయంతో భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా నేషనల్ హై వే, ఆర్ అండ్ బి తదితర శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ మినీ కానారేన్స్ హాల్ లో డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేషనల్ హైవే ల్లో నిబంధనల ప్రకారం సైన్ బోర్డులు, రంబుల్ స్ట్రిప్స్, స్పీడ్ బ్రేకర్స్ తదితర చర్యలు తీసుకున్నారా లేదా అన్ని జాతీయ రహదారులపై సంబంధిత శాఖల అధికారుల టీమ్ తో వెళ్లి పరిశీలించాలని కలెక్టర్ ఆర్ అండ్ బి, ఎస్ ఈ ని ఆదేశించారు. వారం, పది రోజుల్లోపు ఈ ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నిబంధనల ప్రకారం చర్యలు లేకుంటే, వాటిని ఏర్పాటు చేసేలా నేషనల్ హైవే ఉన్నతాధికారుల దృష్టికి ప్రతిపాదనలు పంపిస్తామని కలెక్టర్ తెలిపారు. ఇప్పటి వరకు నేషనల్ హైవే ల పై 37 బ్లాక్ స్పాట్లలో ఏర్పాటుచేసిన సైన్ బోర్డులు రంబుల్స్ ట్రిప్స్ స్పీడ్ బ్రేకర్లు తదితర చర్యలకు సంబంధించిన ఫోటోలను పంపించాలని కలెక్టర్ ఆదేశించారు. నేషనల్ హైవే రహదారుల్లో భద్రతా చర్యలు తీసుకుంటున్న విధంగా ఆర్ అండ్ బి రోడ్లసి జరిగే ఆక్సిడెంట్ స్పాట్ ప్రదేశాల్లో కూడా తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కోడుమూరు రోడ్ లో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయి, వాటి నివారణకు ఏమి చేయగలమో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్ అండ్ బి, ఎస్ ఈ ని ఆదేశించారు. ప్రతి నెలా సమావేశానికి వచ్చే ముందు రహదారుల భద్రత కు సంబంధించి మరమ్మత్తులు ఎక్కడ చేయాలి, మన పరిధిలో చేయగలిగినవి ఏవి, ఏ పనులు చేపట్టాలి అన్న పూర్తి వివరాలతో, సరైన అంచనా నివేదికలతో రావాలని కలెక్టర్ ఆర్ అండ్ బి, ఎస్ ఈ ని ఆదేశించారు.. యాక్సిడెంట్ కేసులు ఎక్కువగా జరుగుతున్నాయని, ర్యాష్ డ్రైవింగ్ తదితర అంశాలపై వీడియో లు రూపొందించి కళాశాలల్లో విద్యార్థులకు ప్రదర్శించి చూపాలని కలెక్టర్ డిటీసీ ని ఆదేశించారు. యువతకు అవగాహన కల్పించే విధంగా విరివిగా అవగాహనా సదస్సులను ఏర్పాటు చేయాలన్నారు. హిట్ అండ్ రన్ కి సంబంధించి పెండింగ్ లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.. గ్రామాల నుండి హైవే కి కనెక్ట్ అయ్యే అప్రోచ్ రోడ్ల వద్ద స్పీడ్ బ్రేకర్ లు, గ్రిల్ లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ నేషనల్ హైవే అధికారులను ఆదేశించారు. ఎల్లమ్మ తల్లి గుడి దగ్గర అప్రోచ్ రోడ్డు కు సంబంధించి త్వరితగతిన భూసేకరణ ను పూర్తి చేయాలని కలెక్టర్ ఎన్హెచ్ అధికారులను ఆదేశించారు. పెద్దపాడు నుండి హైదరాబాద్ ఎన్హెచ్ కు లింక్ చేస్తూ ఔటర్ రింగ్ రోడ్ ఏర్పాటుకు సంబంధించి 6.5 ఎకరాల భూ సేకరణ కి ఎంత ఖర్చు అవుతుందో నివేదిక సమర్పించాలని కలెక్టర్ అడిషనల్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ఔటర్ రింగ్ రోడ్ నిర్మాణం వల్ల ట్రాఫిక్ రద్దీ చాలా తగ్గుతుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. సూరత్ హైవే రోడ్డు పనులు ఎప్పుడు పూర్తి చేస్తారని కలెక్టర్ సంబంధిత ఎన్ హెచ్ పిడి ని అడిగి తెలుసుకున్నారు. బళ్లారి చౌరస్తా వద్ద ఉన్న ఆంజనేయ స్వామి గుడి దగ్గర ఫ్రీ లెఫ్ట్, బస్ స్టాండ్ నుండి బెంగళూర్ రోడ్ కు వెళ్ళ వాహనాల కోసం ఫ్రీ లెఫ్ట్ ఏర్పాటుపై అధికారులతో చర్చించారు. ఇందుకు సంబంధించి త్వరితగతిన అవసరమైన చర్యలను తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ సర్వజన వైద్యశాల బయట ట్రాఫిక్ రద్దీ తగ్గించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని హాస్పిటల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ను ఆదేశించారు. రాజ్ విహార్ వద్ద శాటిలైట్ బస్ స్టాండ్ ఏర్పాటు కు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్టీసీ ఆర్ ఎం ను ఆదేశించారు. నేషనల్ హైవే ల పై సిటీ స్టార్టింగ్ ప్లేస్ నుండి సీ సీ కెమెరా లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ గ్రామాల నుండి హైవే కి కనెక్ట్ అయ్యే అప్రోచ్ రోడ్ల వద్ద స్పీడ్ బ్రేకర్ లు తప్పకుండా ఏర్పాటు చేయాలన్నారు. ఎక్కడ ఏర్పాటు చేయాలో వివరాలు ఇస్తామని ఎస్పీ నేషనల్ హైవే అధికారులకు తెలిపారు.. నేషనల్ హై వే ల పై కొన్ని బ్లింకర్ లు లేవని, డార్క్ గా ఉందని, మల్టీ కలర్ బ్లింకర్ లు ఏర్పాటు చేయాలని, అదే విధంగా రేడియం, జిగ్ జాగ్ లను ఏర్పాటు చేయాలని ఎస్పీ నేషనల్ హై వే అధికారులను ఆదేశించారు. నేషనల్ హైవే లలో రోడ్ సైడ్ లో వాహనాలు ఆపడం ద్వారా ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, ట్రాఫిక్ పోలీసులతో పాటు నేషనల్ హైవే పెట్రోలింగ్ వాహనాల ద్వారా కూడా రోడ్ సైడ్ వాహనాలను ఆపకుండా చర్యలు తీసుకోవాలని ఎస్పీ నేషనల్ హైవే అధికారులకు సూచించారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, పంచాయతీ రాజ్ ఎస్ఈ రామచంద్రారెడ్డి, డిటిసి శాంతకుమారి, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ఏవో సింధు సుబ్రమణ్యం, నేషనల్ హైవే పిడి లు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ నోడల్ అధికారి డాక్టర్,రఘు



కర్నూలు పల్లె వెలుగు........గార్గేయపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుచున్న ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ లో భాగంగా సంచార చికిత్స కార్యక్రమ నోడల్ అధికారి డాక్టర్,రఘు సందర్శించినారు అనంతరం మాట్లాడుతూ ప్రతి నెల 9 వ తేదిన ఉచితంగా షుగర్,%ష్టఱజ,ఎఱ=ూ%,బ్లడ్ గ్రూపింగ్,హీమో గ్లోబిన్ తదితర పరిక్షలు చేస్తారని తెలిపారు,గర్భిణీలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరిక్షలు చేయించుకోవాలని తెలిపారురక్తహీనత నివారణకు క్రమము తప్పకుండా ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలను తీసుకోవాలన్నారు.వైద్య సిబ్బంది గర్భిణీలను గుర్తించి ప్రారంభ దశ నుంచి ప్రసవంయ్యే వరకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ,' అలాగే కష్టతరమైనటువంటి గర్భిణీలను గుర్తించి 108 వాహనాన్ని ఉపయోగించుకోని సరైన సమయంలో చికిత్సలు అందేటట్లు చూడాలని సిబ్బందికి ఆదేశించినారు.పలు గ్రామాల నుండి వచ్చిన 32 గర్భిణీలకు ఉచితంగా మందులు అందజేశారు ఈ కార్యక్రమములో డాక్టర్.హేమలత,డాక్టర్.అబ్దుల్ హమీద్,%వీూఎజుూ% వెంకట రమణ .స్టాఫ్ నర్సులు నిర్మల రాణి,శంషాద్ బాను,సామజిక ఆరోగ్య అధికారు



## దామోదరం సంజీవయ్య గారి 104వ జయంతి ఉత్సవాలను విద్యాశాఖ ఘనంగా నిర్వహించాలి....

### రామశేషయ్య. జాతీయ ప్రధాన కార్యదర్శి. బహుజన టీచర్స్ అసోసియేషన్.

కర్నూలు పల్లె వెలుగు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రెండవ ముఖ్యమంత్రి దివంగత మహానేత దామోదరం సంజీవయ్య 104జయంతి ఉత్సవాలను జిల్లాలోని అన్నిపా ఠశాలల్లోని విద్యార్థులకు అయన జీవితవిశేషాలపైన వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించాలని ఫిబ్రవరి 14న అన్నిపాఠశాలల్లో 104వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని అత్యంత విలువలతో కూడిన ఆయన జీవన ప్రస్తావాన్ని విద్యార్థులకు ఊధ్యాయులు వివరించే విధంగా ఆదేశాలు ఇవ్వాలని బహుజన టీచర్స్ అసోసియేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రామశేషయ్య జిల్లా విద్యాశాఖధికారి శామ్యూల్ పాల్ ని కలిసి విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం దామోదరం సంజీవయ్య జయంతిని రాష్ట్ర పండుగగా అన్నిజిల్లాల్లో జరుపటానికి ఉత్తర్వులివ్వటం పట్ల హర్షము వ్యక్త పరచారు. ఈ సమావేశంలో పెరికల రంగస్వామి, మహేష్ పాల్గొన్నారు....



# ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో మార్చి 5 నుండి 9 వరకు మహా సంప్రోక్ష కార్యక్రమాలు

## జేఈఓ వి వీరబ్రహ్మం



**కడప చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 11 పల్లె వెలుగు** మార్చి 5 నుండి 9వ తేదీ వరకు ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి ఆలయ మహాసంప్రోక్షణ : జేఈవో శ్రీ వి. వీరబ్రహ్మం ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో మార్చి 5 నుండి 9వ తేదీ వరకు మహా సంప్రోక్షణ కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించనున్నట్లు టిటిడి జేఈవో శ్రీ వి.వీరబ్రహ్మం చెప్పారు. శ్రీ కోదండరామ స్వామివారి ఆలయంలో జరుగుతున్న జీరో?దరణ మరమ్మత్తు పనులు, బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై మంగళవారం జేఈవో అధికారులతో ఒంటిమిట్టలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ గరాలేయంలో జీరో?ద్ధరణ కోసం గత ఏడాది సెప్టెంబరు 6 నుండి 8వ తేదీ వరకు "బాలాలయం" నిర్వహించినట్లు తెలిపారు. భారత పురాతత్వ శాఖ ఆధ్వర్యంలో ఆలయంలో పునరుద్ధరణ పనులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సకాలంలో ఆలయ పునరుద్ధరణ పనులను పూర్తి చేయాలని టిటిడి అధికారులను కోరారు. మార్చి 5 నుండి 9వ తేదీ వరకు ఆలయంలో మహా సంప్రోక్షణ నిర్వహించి, భక్తులకు మూలమూర్తి దర్శనం కల్పించనున్నట్లు తెలియజేశారు. కడప జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని స్వామివారి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహిస్తామన్నారు. ఇందుకోసం త్వరలో జిల్లా అధికారులతో కలిసి బ్రహ్మోత్సవాలపై సమీక్ష నిర్వహించనున్నట్లు వివరించారు. ఒంటిమిట్ట ఆలయ పునరుద్ధరణ పనులు, ఏప్రిల్ నెలలో జరగనున్న బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై అన్ని విభాగాల అధికారులతో జేఈవో సమీక్ష నిర్వహించారు.

బ్రహ్మోత్సవాలను ద ృష్టిలో ఉంచుకుని వేసవి నేపథ్యంలో భక్తులకు సౌకర్యవంతంగా ఉండేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. అనంతరం జేఈవో ఆలయంలో జరుగుతున్న మరమ్మత్తు పనులు, కళ్యాణ వేదిక వద్ద జరుగుతున్న అభివ ృద్ధి పనులను అధికారులతో కలిసి పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఈ శ్రీ సత్యనారాయణ, ఎస్ఈ (ఎలక్ట్రికల్) శ్రీ వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఈవో శ్రీ పి.వి.నటేష్ బాబు, విజిఓ శ్రీమతి సదాలక్ష్మి, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# సురక్షితమైన బ్రౌజింగ్ పై అవగాహన కోసమే.. "సేఫర్ ఇంటర్నెట్ డే"







**కడప, చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 11 : పల్లె వెలుగు** అన్ని రంగాల్లో సురక్షితమైన ఇంటర్నెట్ బ్రౌజింగ్ ను ప్రోత్సహించడానికి "సేఫర్ ఇంటర్నెట్ డే" ని విశ్వ వ్యాప్తంగా జరుపుకోవడం జరుగుతోందని డిఆర్వో విశ్వేశ్వర నాయుడు పేర్కొన్నారు.ఫిబ్రవరి 11 ఇంటర్నెట్ డే" సందర్భంగా.. కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ఎన్.ఐ.సి. ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులకు ఒక్క రోజు వర్క్ షాపుకు.. డిఆర్వో విశ్వేశ్వర నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డిఆర్వో మాట్లాడుతూ.. ఈ "సేఫర్ ఇంటర్నెట్ డే" దినోత్సవాన్ని జరుపుకోవడం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. మన మన దైనందిన జీవితంలో ఇంటర్నెట్ వాడకం ఒక భాగం అయిపోయిందని.. ఈ నేపథ్యంలో ఇంటర్నెట్ ద్వారా చాలామంది ఎన్నో విధాలుగా ప్రలోభాలకు లోను కావడం, హ్యాకర్స్ ద్వారా మన వ్యక్తిగత సమాచారాన్ని కూడా ఇతరులకు చేరవేయడం, సొసైటీ పరంగా, ఆర్థికంగా ఎన్నో నష్టాలను చవిచూస్తున్నారన్నారు. ఏ ఒక్కరూ ఆన్ లైన్ మోసాలకు లోను కాకుండా, సైబర్ నేరాలకు గురి కాకుండా.. మనవైపు నుండి అన్ని రకాలుగా సైబర్ సెక్యూరిటీ భద్రతలను పాటించాలన్నారు. కార్యక్రమంలో భాగంగా.. రోజువారీ జీవితంలో ఇంటర్నెట్ వాడకం, ఇంటర్నెట్ సేఫ్టీ, సైబర్ నేరాలు, బెదిరింపులు, సైబర్ స్వచ్చీకరణ పద్ధతులు, సైబర్-క్రైమ్స్ ఫిర్యాదులను టోల్ ఫ్రీ నెంబర్ - 1930 ద్వారా ఎలా నివేదించాలి, అనే అంశాలతో పాటు.. వెబ్ సైట్ ద్వారా సురక్షితంగా ఆన్‌లైన్ వాడకంపై అవగాహన పెంచుకునే విధాలు, ఆన్‌లైన్ భద్రతా పోర్ట్‌ఫోలియోను విస్తరించడానికి ఏమి చేయాలి ? ఆన్‌లైన్‌లో వెబ్ సైట్ల బ్రౌజింగ్, ఈ-ఆఫీస్ నిర్వహణ, బ్యాంకింగ్, సోషల్ మీడియా యాప్స్ నిర్వహణ సమయంలో సైబర్ నేరగాళ్ల నుండి సురక్షితంగా ఇంటర్నెట్ వినియోగించడం ఎలా ? అన్న అంశాలపై డీఐఓ డా?? విజయ్ కుమార్.. పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అన్ని శాఖల అధికారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, ఆయా శాఖల సాంకేతిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# శ్రీశైల మహా క్షేత్రానికి కాలినడకన వచ్చే భక్తులకు విస్తృత ఏర్పాట్లు





## అటవీ మార్గంలో గుర్తించిన 12 ప్రదేశాల్లో మౌలిక వసతులు

**శ్రీశైలం ఫిబ్రవరి 11 పల్లె వెలుగు** మహాశివరాత్రి పర్వదిన సందరాన్నే పురస్కరించుకొని శ్రీశైల మహాక్షేత్రానికి లక్షలాది భక్తులు కాలినడకన వస్తున్న నేపథ్యంలో అటవీ మార్గంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విస్త ృత ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. బుధవారం శ్రీశైలంలోని కైలాస ద్వారం నుండి అటవీ మార్గంలోని తుమ్మల బైలు, పెచ్చేరువు, నాగులూటి గూడెం, వెంకటాపురం వరకు ప్రయాణిస్తూ ఏఏ ప్రదేశాల్లో ఎలాంటి ఏర్పాట్లు చేయాలన్న అంశాలపై సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా ఎస్పీ అది రాజ్ సింగ్ రాణా, జాయింట్ కలెక్టర్ సి. విష?చరణ్, దేవస్థాన కార్యనిర్వాహణాధికారి కె. శ్రీనివాసరావు, డీఎఫ్ఓ అబ్దుల్ రవూఫ్ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు. తుమ్మలబైలు నుండి పెచ్చేరువుకు వెళ్ళే అటవీ మార్గంలో పెద్ద పులి పాద ముద్రలను కలెక్టర్ పరిశీలించి సంబంధిత వివరాలను అటవీ సిబ్బంది నుండి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ వెంకటాపురం నుండి కైలాస ద్వారం వరకు 46 కిలోమీటర్ల మార్గంలో భక్తులు కాలినడకన ప్రయాణించాల్సి ఉంటుందని ఈ మేరకు గుర్తించిన 12 ప్రదేశాల్లో భక్తుల సౌకర్యార్థం త్రాగునీరు, షెడ్, భోజన వసతి, వైద్య సదుపాయం కల్పించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రధానంగా భక్తులు కాలినడకన ప్రయాణించే అటవీ మార్గమంతా కోర్ కోర్ టైగర్ రిజర్వ్ ప్రాజెక్ట్ క్రిందకు వస్తున్న నేపథ్యంలో పర్యావరణాన్ని పరిరక్షించుకునే బాధ్యత కూడా మనందరిపై ఉందన్నారు. కాలినడకన వచ్చే భక్తులకు ప్రధానంగా నీటి అవసరం ఉంటుందని 2 లీటర్లు, 5 లీటర్ల క్యాన్లలో నీటిని తీసుకువెళ్లేందుకు అటవీ సిబ్బంది అనుమతి ఇస్తున్నారని... తీసుకెళ్లిన పదార్థాలను ఎక్కడంటే అక్కడ పారేయకుండా ఏర్పాటు చేసిన డస్ట్ బిన్లలోనే వేసేలా భక్తులకు సూచనలు ఇస్తున్నామన్నారు. అటవీ మార్గంలో భక్తులు అస్వస్థతకు గురైతే వారిని ఏ విధంగా బయటికి తీసుకువచ్చి వైద్యం అందించేందుకు అవసరమైన అంబులెన్సులు, ఇతర వైద్య పరికరాలను సిద్ధంగా ఉంచుకునేలా వైద్య సిబ్బందికి ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు. శ్రీశైలం మహా క్షేత్రానికి వచ్చే భక్తులు శ్రీభ్రమరాంబామల్లికార్జునస్వామివార్లను సంత ృప్తికరంగా దర్శించుకునేలా పటిష్టమైన ఏర్పాట్లు చేసేందుకు సోమవారమే మంత్రుల బ ృందం సమీక్షించి అధికారులకు దిశా నిర్దేశం చేసిందని కలెక్టర్ తెలిపారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు దాదాపు 8 నుండి 10 లక్షల మంది భక్తులు నేపథ్యంలో ఎలాంటి తొక్కిసలాటలు లేకుండా పటిష్ట ప్రణాళిక రూపొందించుకుని ఆ మేరకు వసతులు కల్పిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు





## దొర్నిపాడు లో ఉచితగుండె కంటి వైద్య శిబిరం

**దొర్నిపాడు ఫిబ్రవరి 11 పల్లె వెలుగు** మండల కేంద్రమైన దొర్నిపాడుగ్రామంలో బుధవారం ఆర్,ఎం,పి వైద్యుడు నాగేంద్ర ఆధ్వర్యంలో నంద్యాల శాంతిరాం వైద్యులచే ఉచిత గుండె, కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్.ఎం.పి వైద్యులు నాగేందర్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య శిబిరం నందు ఉదయం 9 గంటల నుండి నాలుగు గంటల వరకు బిపి,షుగర్, ఈసీ జి, 2డిఏకో పరీక్షలను చేస్తున్నట్లు ఆయన తెలిపారు ఉచిత వైద్య శిబిరానికి గుండె, కంటికి సంబంధించిన నిపుణులైన వైద్యులు పరీక్షలు నిర్వహిస్తారని ఆయన తెలిపారు గుండె ఆపరేషన్ కు అర్హులైన వారిని అదే రోజు నంద్యాల శాంతిరాం వైద్యశాలలో ఉచితంగా ఆపరేషన్ చేసేందుకు బస్సు సౌకర్యంతో పాటు భోజన సౌకర్యం కూడా ఏర్పాటుచేసి వారిని తిరిగి గ్రామంలో చేర్చుతారని ఆయన తెలిపారు గుండె ఆపరేషన్ చేయించుకునేవారు ఆధార్ కార్డు ఆరోగ్యశ్రీ కార్డు ,మూడు ఫోటోలు రేషన్ కార్డు, బ్యాంక్ అకౌంట్ తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు గుండె కంటి సమస్యలున్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు

## డోన్ పట్టణమునకు రెండు రోజులు నీటి సరఫరా కట్



**పల్లె వెలుగు ఫిబ్రవరి 11** పట్టణ ప్రజలకు తెలియజేయడమేమనగా గాజులదిన్నె ప్రాజెక్ట్ నుండి మంచి నీటి సరఫరా చేయు పైప్ లైన్ ఈదుల దేవరబండ బండగట్టు మధ్యలో ఈదుల దేవరబండ కోటకొండ మధ్యలో సంఘాల అగవేలి మధ్యలో పైప్ లైన్లు లీకేజీ వలన పట్టణమునకు ఫిబ్రవరి 12వ తేదీ నుండి 13వ తేదీ వరకు రెండు రోజులు నీటి సరఫరా చేయుటకు అంతరాయము కలుగును, కావున పట్టణ ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని కోరుతూ 14వ తేదీ ఉదయం నీటి సరఫరా ఏదాతదంగా జరుగునని డోన్ మున్సిపల్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# రాష్ట్ర పర్యాటక రంగానికి మహర్దశ

**త్వరలోనే రాష్ట్రంలో పట్టాలెక్కనున్న మరిన్ని పర్యాటక ప్రాజెక్టులు**

**కేంద్ర పర్యాటక శాఖకు సమర్పించిన వివిధ ప్రాజెక్టుల డీపీఆర్ లను త్వరితగతిన ఆమోదించాలన్న మంత్రి కందుల దుర్గేష్ అభ్యర్థనకు సానుకూలంగా స్పందించిన కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్**

**కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ తో వీడియో కానారేన్స్ లో పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్, టూరిజం ఎండీ ఆమ్రపాలి**

**కేంద్ర ప్రభుత్వ పథకాలైన ప్రసాద్, స్వదేశీ దర్శన్ 2.0, శాస్కి స్కీమ్ ల సహకారంతో రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధి జరుగుతుందని మంత్రి దుర్గేష్ వెల్లడి**

**త్వరలోనే నాగార్జున సాగర్, అహోబిలం, సూర్యలంకలో అభివృద్ధి పనులు షురూ**

**అఖండ గోదావరి, గండికోట ప్రాజెక్టులతో స్థానిక ప్రాంతాలు కొత్త రూపు సంతరించుకుంటాయన్న మంత్రి దుర్గేష్**

**రాష్ట్ర పర్యాటాకాభివృద్ధి కోసం కేంద్రం అందిస్తున్న సాయం పట్ల కృతజ్ఞతలు తెలిపిన మంత్రి కందుల దుర్గేష్**



**అమరావతి: చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 11 పల్లె వెలుగు** రాష్ట్ర పర్యాకాభివ ృద్ధి కోసం కేంద్ర పర్యాటక శాఖకు సమర్పించిన వివిధ ప్రాజెక్టుల డీపీఆర్ లను త్వరితగతిన ఆమోదించాలన్న మంత్రి కందుల దుర్గేష్ అభ్యర్థనకు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ సానుకూలంగా స్పందించారు. మంగళవారం వెలగపూడి సచివాలయంలోని తన పేషీలో కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ తో మంత్రి కందుల దుర్గేష్, టూరిజం శాఖ ఎండీ ఆమ్రపాలి కాట వీడియో కానారేన్స్ లో పాల్గొన్నారు. స్వదేశీ దర్శన్ క్రింద అభివ ృద్ధి చేయదలచిన నాగార్జున సాగర్, అహోబిలం, సూర్యలంక ప్రాజెక్టులకు సంబంధించిన డీపీఆర్ లను త్వరితగతిన ఆమోదించమన్న మంత్రి దుర్గేష్ అభ్యర్థనకు కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ సానుకూలంగా స్పందించి మరో వారం పది రోజుల్లో సంబంధిత ప్రక్రియ చేపడతామన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర%% పర్యాటకాభివ ృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం తరపున వివిధ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపినందుకు కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖకు మంత్రి కందుల దుర్గేష్ క ృతజ్ఞతలు తెలిపారు. పర్యాటక మౌలిక సదుపాయాలను బలోపేతం చేసేందుకు నిరంతరం క ృషి చేస్తున్నామని కేంద్రమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ పథకాలైన ప్రసాద్, స్వదేశీ దర్శన్ 2.0, శాస్కి స్కీమ్ ల సహకారంతో రాష్ట్రంలో పర్యాటకాభివ ృద్ధి జరుగుతుందని మంత్రి కందుల దుర్గేష్ కేంద్రమంత్రికి వెల్లడించారు. ప్రధానంగా విశాఖపట్టణం జిల్లా సింహాచలం ఆలయ అభివ ృద్ధి పనులు 60 శాతం పూర్తయ్యాయని, కాకినాడ జిల్లా అన్నవరం దేవాలయ అభివ ృద్ధికి టెండర్ల ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా కొన్నాళ్లు పనులు నిలిచిపోనున్నాయని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ వివరించారు. స్వదేశ్ దర్శన్ 2.0 క్రింద బొర్రా గుహలు- లంబసింగి ప్రాజెక్టులకు టెండర్ల ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ఇప్పటికే బిడ్ వేశామన్నారు. శాస్కి స్కీమ్ క్రింద చేపడుతోన్న గండికోట ఫోర్ట్ కు సంబంధించిన టెండర్లు ఇప్పటికే స్వీకరించామన్నారు. పర్యాటకులకు సాహసోపేతమైన అనుభవాలను కల్పించేందుకు సర్వత్రా సిద్ధమవుతోందన్నారు. అఖండ గోదావరి ప్రాజెక్టు అభివ ృద్ధి ప్రక్రియ ప్రస్తుతం టెండర్ దశలో ఉందని త్వరలోనే పట్టాలెక్కుతుందని వెల్లడించారు. అందులో భాగంగా పుష్కర్ ఘాట్, హేవలాక్ వంతెనల ఆధునికీకరణ చేపట్టనున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్రానికి పంపించిన వివిధ పర్యాటక ప్రాజెక్టులకు ఆమోదం కోరిన మంత్రి దుర్గేష్ ప్రసాద్ స్కీం క్రింద సింహాచలం ఆలయ అభివ ృద్ధి పనులు పురోగతిలో ఉన్నాయని తెలుపుతూ ఇప్పటికే మంజూరైన రూ. 54.04 కోట్ల నిధుల్లో తొలి విడతగా రూ.13.69 కోట్లు వినియోగించామని, మిగిలిన 2,3వ విడత నిధులు త్వరతగతిన మంజూరు చేస్తే మరో 5 నెలల్లో పనులు పూర్తవుతాయని కేంద్ర మంత్రికి మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. గతేడాది 19 సెప్టెంబర్ న నెల్లూరు జిల్లాలోని వేదగిరి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయానికి సంబంధించిన ప్రతిపాదనలు పంపించామని వాటిని కూడా పరిశీలించి ఆమోదించాలని మంత్రి దుర్గేష్ కోరారు. అదే విధంగా మంగళగిరి, అరసవెల్లి దేవాలయాల ప్రతిపాదలను కూడా వీలైనంత త్వరగా ఆమోదిస్తే రాష్ట్రంలో పర్యాటకాభివ ృద్ధి పరుగులు పెట్టిస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర టూరిజం అభివ ృద్ధికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని అమలు చేస్తున్నామని, రాష్ట్రంలో పర్యాటక రంగం అభివ ృద్ధి చెందితే పర్యాటక ప్రాంతాలు నూతన శోభను సంతరించుకొంటాయన్నారు. తద్వారా పర్యాటకుడికి ఆహ్లాదం, యువతకు ఉపాధి, ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతాయని ఈ సందర్భంగా టూరిజం ఎండీ ఆమ్రపాలి అన్నారు.

## రాయలసీమ మాలల యుద్ధ గర్జన మహాసభ కరపత్రాలు విడుదల-మాల మహానాడు.



**పాములపాడు ఫిబ్రవరి 11 పల్లె వెలుగు** – పాములపాడు మండలంలోని, ఇస్కాల, లింగాల, రుద్రవరం,ఎర్రగూడూరు గ్రామాలలో జరిగిన మాలల సమావేశంలో ఈనెల 23న కర్నూలులో జరిగే రాయలసీమ మాలల యుద్ధ గర్జన మహాసభను పెద్ద సంఖ్యలో మాలలు పాల్గొని,విజయవంతం చేయాలని మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న, మాల మహానాడు నందికొట్కూరు తాలూకా అధ్యక్షుడు డక్కా.శ్రీకాంత్, కార్యదర్శి కలబండి.నాగరాజు, మండల అధ్యక్షుడు మేకల.జాన్ బాబు, తదితరు నాయకులు కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందరరేగా మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కే. అంకన్న, తదితర నాయకులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో కర్నూలు పట్టణంలోని, ఎస్ టి బి సి కాలేజీ గ్రౌండ్ లో ఈనెల 23వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు హలో మాల చలో కర్నూలు నినాదంతో మాలల యుద్ధగర్జన మహాసభకు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో ఉన్న మాల ప్రజలు, మేధావులు, కళాకారులు, ఉద్యమ నేతలు, ప్రజా ప్రతినిధులు, ఉద్యోగస్తులు, విద్యార్థి సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని, సత్తా చూపాలని పిలుపునిచ్చారు. నా దేశ సమస్యలకు, నా జాతి సమస్యలకు మధ్య సంఘర్షణ వస్తే ముందు నా జాతికి ప్రాముఖ్యత ఇస్తానని, నేను నా దేశం ఈ రెండింటిలో నా దేశమే నాకు ముఖ్యమైనది అని ఆనాడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అన్నారన్నారు. స్వాతంత్రం రాక పూర్వం నుండి మా ఘనమైన చరిత్ర ఉందని, మాల జాతి రక్తసంబంధికులందరికీ ఉద్యమ జై భీమ్ లతో పేరుపేరునా ఆహ్వానం పలుకుతున్నామన్నారు. ఈ కరపత్రాల విడుదల కార్యక్రమంలో ఇస్కాల గ్రామం జి.చంద్రబాబు, ఎస్.ప్రసాద్, ఏ. పుల్లయ్య, జి.తిరుమలయ్య, ఎం. దేవ సహాయం, ఎం.చిన్ని, ఈ.కిషోర్, బి.చంద్రమోహన్, ఎం.బాలస్వామి, కె.ఆరోగ్య స్వామి, ఏ.దేవ సహాయం, ఏ.రాజేష్, లింగాల గ్రామం ఎం. మునీస్వా,మి ఎన్.పవన్, ప్రవీణ్, ఏసురాజు, ఏసన్న, శోభారాణి, అశ్విని, భాగ్యమ్మ, అరుణమ్మ, వెంకటరమణ, స్వాములు, బాబు, ఎర్రగూడూరు గ్రామం మురహరి.రాజన్న, సుందరయ్య, వెంకటేశ్వర్లు విశ్వనాథం ఆగ్నేష్ శివ, ప్రవీణ్ జయంత్, శ్రీకాంత్, సలేమ్, రాములమ్మ, చిన్న నాగమ్మ, మేకల.రమణ, రుద్రవరం గ్రామం బాలయేసు, రవి,నాగరాజు, మేకల.సుధాకర్,మాల మహానాడు నాయకులు తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

## డబ్బులు ఇస్తే ఉద్యోగాలు రావు...

**పోటీ పరీక్షలు, ప్రతిభ ఆధారంగానే ప్రభుత్వ, ప్రవేట్ ఉద్యోగాలు వస్తాయి ...**

**కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ .**

**ఏ ప్రభుత్వ, ప్రవేట్ ఉద్యోగాలు కూడా మధ్యవర్తుల ద్వారా రావు.**

**నిరుద్యోగ యువత దళారుల మాటలు నమ్మి, డబ్బులు ఇచ్చి, మోస పోవద్దు .**

**దళారాలు ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో ఆశ కలిగించి, నమ్మించి ... మోసాలు చేస్తారు జాగ్రత్త .**

**నిరుద్యోగ యువత ఇలాంటి మోసాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలి.**



**కర్నూలు పల్లె వెలుగు ...** ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ డబ్బులు తీసుకొని దళారులు మోసాలు చేస్తున్నారని , మోసపోయిన బాధితులు తమకు న్యాయం చేయాలని ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ దృష్టికి తీసుకు వచ్చారు. జిల్లా ప్రజలు , నిరుద్యోగ యువత ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ జరిగే మోసాల బారిన పడకుండా ఉండాలని జిల్లా ఎస్పీ మంగళవారం విజ్ఞప్తి చేశారు. ఈ సంధర్బంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ... ప్రభుత్వ, ప్రవేట్ ఉద్యోగాలు రిక్రూట్ మెంట్ నోటిఫికేషన్ ద్వారా పోటీ పరీక్షలు నిర్వహించి ప్రతిభ ఆధారంగానే ఉద్యోగాలు ఇస్తాయన్నారు. సాఫ్ట్ వేర్ జాబ్స్ , బ్యాంకులలో ఉద్యోగాలు , సచివాలయాలలో ఉద్యోగాలు , హెూంగార్డు ఉద్యోగాలు , కోర్టు, ఫుడ్ కార్పోరేషన్ లో ఉద్యోగాలంటూ పలు రకాల ఉద్యోగాల పేరుతో వివిధ రకాలుగా దళారులకు డబ్బులు ఇచ్చి మోసపోతూనే ఉన్నారన్నారు. ఏ ఉద్యోగం అయినా మధ్యవర్తుల ద్వారా రాదు. ఎవరైనా వచ్చి డబ్బులు ఇస్తే ఉద్యోగాలు ఇప్పిస్తామంటే అలాంటివి నమ్మిమోసపోవద్దన్నారు. అమాయకులనే లక్ష్యంగా ఎంచుకుని ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి దళారులు మోసాలకు పాల్పడుతున్నారన్నారు. ఎక్కడైనా ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి, డబ్బులు వసూలు చేసే వారి గురించిన సమాచారాన్ని స్థానిక పోలీసు స్టేషన్లో ముందుస్తుగా ఫిర్యాదు చేసి తెలియజేయాలన్నారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేసే వారిపై కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఉద్యోగాల పేరుతో మోసపోతున్న ఫిర్యాదులు ఎక్కువగా అవుతున్నా కారణంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఉద్యోగాల పేరుతో దళారుల మాటలు నమ్మిమోసపోవద్దని, డబ్బులు ఇచ్చి నష్టపోవద్దని పోటీ పరీక్షలు, ప్రతిభ ఆధారంగానే ఉద్యోగాలు వస్తాయని ఈ సంధర్బంగా కర్నూలు జిల్లా యువతకు, విద్యార్థులకు, జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ విజ్ఞప్తి చేశారు.

## దేశ అభివృద్ధికి చమురు గ్యాస్ ఉత్పత్తులు ముఖ్యం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం (నాగిడిపాలెం) చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 11, పల్లె వెలుగు** దేశాభివృద్ధికి చమురు, గ్యాస్ ఉత్పత్తులను వెలికి తీయడం ఎంత ముఖ్యమో, స్థానిక ప్రజల జీవన ప్రమాణాలకు ఇబ్బంది లేకుండా కట్టుదిట్టమైన రక్షణ చర్యలు తీసుకోవడం అంతే ముఖ్యమని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఓ ఎన్ జి సి ప్రతినిధులకు సూచించారులి ఓఎన్జిసి 20 బావుల త్రవ్వకాల ద్వారా చమురు, గ్యాస్ ఉత్పత్తి చేసేందుకు ప్రతిపాదించిన భీమవరం మండలం నాగిడి పాలెం, దెయ్యాలతిప్ప, నాగేంద్ర పురం గ్రామాల ప్రజలతో పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ చేసి నివేదికను సమర్పించాల్సి ఉంది. ఈ సందరరేలో మంగళవారం నాగిడి పాలెం తుఫాను పునరావాస కేంద్రం ఖాళీ ప్రదేశంలో ఏపీ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ సదస్సులో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ నాగిడిపాలెం, దెయ్యాల తిప్ప, నాగేంద్రపురం ప్రాంతాల అభివృద్ధికి ఓఎన్జిసి సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. స్థానిక ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వారి సంక్షేమం చూడవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బోర్ వెల్స్ డ్రిల్లింగ్ చేసేటప్పుడు స్థానిక నివాసితులకు ముందస్తు సమాచారం అందజేయమన్నారు. గ్యాస్ లీకేజీల సమాచారం అందరూ తెలుసుకునేందుకు సెన్సార్లను ఏర్పాటు చేయాలని సూచించారు. స్థానికంగా చదువుకున్న యువతకు నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా శిక్షణను అందించి, ఉద్యోగాలను కల్పించడం జరుగుతుందని తెలిపారు. అలాగే మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పనకు పథకాలను అందజేయడం జరుగుతుందన్నారు. ఆయా గ్రామాల ప్రజలకు పని కల్పించేందుకు పెద్ద ఎత్తున ఉపాధి హామీ పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోను ఆదేశించారు. త్రాగునీటి వనరులను తరచూ పరిశీలించి, శుద్ధమైన త్రాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దేశ అభివృద్ధికి చమురు, గ్యాస్ ఉత్పత్తులను వెలికి తీయడం ఎంత ముఖ్యమో స్థానిక ప్రజల జీవన ప్రమాణాలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవడం అంతే ముఖ్యమని తెలిపారు. ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజలు ఆయా గ్రామాల్లోని పర్యావరణ సమస్యలు, స్థానికంగా కల్పించవలసిన మౌలిక వసతులు, యువతకు ఉద్యోగ అవకాశాలు తదితర విషయాలను సభ దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర కాలుష్య మండలి చీఫ్ ఇంజనీర్ పి.ప్రసాదరావు, పిసిబి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.వెంకటేశ్వరరావు, భీమవరం ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, తహసిల్దార్ రావి రాంబాబు, ఎంపీడీవో, ఎన్.ఎం గంగాధర్ రావు, అగ్నికులక్షత్రియ వెలేరే డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ సిహెచ్.పాపారావు, పర్యావరణ పరిరక్షణ సమితి ప్రతినిధి జె.టి రామారావు, సామాజిక కార్యకర్త చెన్నకేశవరెడ్డి, నాగేంద్రపురం సర్పంచ్ నాగిడి దుర్గాభవాని, దెయ్యాల తిప్ప సర్పంచ్ శ్రీనివాసరావు, నాగిడి పాలెం సర్పంచ్, స్థానిక ప్రజలు తిరుమాని రమాదేవి, తిరుమాని డాంగే బాబు, మెగా వెంకటేశ్వర్లు, ఓఎన్జిసి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి పిల్లలకు మంచి పోషకాహారం అందించాలి...





**వారి పొడవు , బరువు కొలతలు పోషణ ట్రాకర్ లో పొందుపరిచే చర్యలు తీసుకోవాలి....**

**గ్రోత్ మానిటరింగ్ అవగాహన కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య...**

**కర్నూలు, పల్లె వెలుగు** ....అంగన్వాడి పిల్లలకు సక్రమమైన పోషకాహారాన్ని అందించాలని, వారి వారి వయసుకు తగ్గ పొడవు , బరువు కొలతలు సక్రమముగా తీసుకొని పోషణ ట్రాకర్ లో ఎక్కించాలని , వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య అంగన్వాడి సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం ఉదయం వెల్దుర్తి , కోడుమూరు , కర్నూలు ప్రాజెక్టుల అంగన్వాడి కార్యకర్తలు ,సూపర్వైజర్లు ,సిడిపివోల శిక్షణ కార్యక్రమం ను జాయింట్ కలెక్టర్ బి .నవ్య జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. పిల్లల వయసుకు తగ్గ బరువు , పొడవు లను కొలిచి జిల్లా జాయింట్ కలెక్టర్ కు చూపించారు .ఈ సందరరేగా జాయింట్ కలెక్టర్ అంగన్వాడి సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ... మన రాష్ట్రం దేశంలోని అన్ని రాష్ట్రాలతో పోల్చినప్పుడు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు, గర్భిణులకు, బాలింత లకు మంచి పోషకాహారాలను అందిస్తోందని కావున మన రాష్ట్ర పిల్లలు, గర్భిణీలు, బాలింతలు , సంపూర?మైన ఆరోగ్యంతో ఉండాలని ఆ విధంగా అంగన్వాడి సిబ్బంది మొత్తం కృషి చేయాలని ఇందులో ఎటువంటి తప్పులు పొరపాట్లు జరగరాదని ఆదేశించారు. అంగన్వాడి పిల్లల వయసుకు తగిన పొడవు , బరువు సక్రమంగా రికార్డు చేసి పోషణ ట్రాకర్ లో పొందుపరచాలని ఆదేశించారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ నిర్మల... మాట్లాడుతూ జిల్లాలోని అంగన్వాడి సిబ్బంది అందరూ పిల్లల కొలతలు తీసుకొని అవి వారి వయసుకు తగ్గ విధంగా ఉన్నవా లేవా పరీక్షించుకోవాలని ఏమైనా అనారోగ్య సమస్యలు ఉంటే స్థానికంగా ఉన్న ఆరోగ్య కేంద్రాల తెలియజేయాలని , వారి సూచనలు మేరకు వారికి ఆరోగ్యపరమైన తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించి వారి ఆరోగ్యాలు బాగుగా ఉండే విధంగా ప్రతిరోజు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పిల్లలకు ప్రతిరోజు ఆరోగ్య సూత్రాలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పిల్లల బరువు , పొడవులు కొలిచే సాధనాలైన ఇనేరేటో మీటర్ , స్టిడో మీటర్ ద్వారా ప్రత్యక్షంగా పిల్లల బరువు పొడవు కొలుచు విధానాన్ని చూపించారు. పోషణ ట్రాక్టర్ పిల్లల పొడవు బరువు నమోదు చేసే విధానాన్ని వివరించారు. ఈ అవగాహన కార్యక్రమానికి కోడుమూరు, వెల్దుర్తి, కర్నూలు ప్రాజెక్టు లకు చెందిన సిడిపిఓ లు వరలక్ష్మమ్మ, అనురాధమ్మ ,మద్దమ్మ ,బాలమ్మ , నరసమ్మ మరియు అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీశైలం పాదయాత్రలకు అన్ని వసతులు కల్పించాలి,

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ,**

**సుమారు 8 లక్షల మంది పాదయాత్రగా వెళ్లే అవకాశం,**

**47 కి మీ, పాదయాత్రల 11 ప్రాంతాల్లో వసతులు,**

**భక్తుల నుంచి అడవి శాఖ ఏలాంటి రుసుము తీసుకోరాదు,**

**సేవలందించేందుకు స్వఛరేద సంస్థలకు అనుమతులి స్తాం,**

**అడవి శాఖ అధికారులఆంక్షలపై కలెక్టర్ కు ఫిర్యాదు,**





**ఆత్మకూరు ఫిబ్రవరి 11పల్లె వెలుగు0ంతంతంతంత** రానున్న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీశైలం క్షేత్రంలో వెలిసిన శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకునేందుకు నల్లమల అడవి ప్రాంతం గుండా పాదయాత్రగా వెళ్లే భక్తులకు అన్ని వసతులు కల్పించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అధికారులను ఆదేశించారు, మంగళవారం మండల పరిధిలోని నాగలూర్ టి గూడెం చేరుకొని వెంకటాపురం గ్రామం నుంచి మొదలై 47 కి, మీ, నల్లమల అడవి ప్రాంతంలో సాగే మార్గాన్ని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, ఎస్పీ ఆదిరాజ్ సింగ్, జాయింట్ కలెక్టర్, విషు? చరణ్, అధికారులతో కలిసి పరిశీలించారు, భక్తులకు వసతులు కల్పించే 11 ప్రాంతాల్లో ఏర్పాట్లను పరిశీలించారు, ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాదయాత్రగా వెళ్లే భక్తాదులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు కల్పించేలా అధికారులను ఆదేశించామన్నారు, నల్లమల అడవి ప్రాంతంలో భక్తులు వెళ్లే దారిలో అడ్డంకులు లేకుండా తొలగించాలని, అలాగే భీముని కొలను నుంచి హఠకేశ్వరం వరకు సాగే మెట్ల మార్గంలో కట్టదిట్టమైన ఏర్పాట్లను చేసి భక్తాదులకు సకల వసతులు కల్పించాలన్నారు, శ్రీశైల దేవస్థానం ఈవో, జిల్లా ఎస్పీ,ఆర్డీవో, ఐ టి డి ఏ పి ఓ, అడవి శాఖ అధికారులు సమన్యయ మై భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని అన్నారు, 47,కి, మి, సాగే అడవి మార్గంలో 11 ప్రాంతాల్లో వసతులు కల్పించేందుకు ఏర్పాట్లను పరిశీలించామని పెచ్చెరువులో భారీగా భోజన సదుపాయం విడిదికి అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు, వేసవి కాలం ప్రారంభం కావస్తుండడంతో ప్రధానంగా త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు, 11 ప్రాంతాల్లో భక్తాదులకు వసతులు కల్పించేందుకు స్వఛరేద సంస్థలకు కూడా అనుమతులు ఇస్తామని అన్నారు, అడవి శాఖ అధికారులు పాదయాత్రగా వెళ్లే భక్తుల నుంచి 10,రూ, వసులు చేస్తున్నారని తన దృష్టికి వచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు, భక్తుల నుంచి ఎలాంటి రుసుము వసూలు చేయరాదని భక్తులకు ఇబ్బందులు కలిగేలా ప్రవర్తిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు, ఇది ఇలా ఉంటే కలెక్టర్ బైర్లూటికి వస్తుందనే సమాచారంతో కలెక్టర్. ను కలిసి అడవి శాఖ అధికారులు పెడుతున్న ఇబ్బందులను ఆంక్షలను విన్నవించుకుందామంటే అధికారులు కలెక్టర్ ను కలవకుండా దూరంగా ఉంచారని చెంచులు వాపోతున్నారు, ప్రతి ఏడాది శివరాత్రి,ఉగాది, పర్వదినాలకు పాదయాత్రగా వెళ్లే భక్తులకు అల్పాహారాన్ని అందించే చిరు అంగళ్లకు ఈసారి అడివిశాఖ అధికారులు అనుమతులు ఇవ్వలేదని ఆంక్షలు విధిస్తూ చెంచులపై అధికారం చెలాయిస్తూ ఇబ్బందులు పెడుతున్నారని కలెక్టర్కు మొరపెట్టుకునేందుకు అధికారులు అనుమతించడం లేదని మా గోడును పట్టించుకునే వారు లేరా, మా బాధలు ఎవ్వరికీ చెప్పుకోవాలో తెలియడం లేదని చెంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఎత్తుకే లకు వెంకటాపురం గ్రామంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసి మూడు గూడేలకు చెందిన చెంచులు నిరాశతో వెనుతిరిగారు, ఈ కార్యక్రమంలో డి ఎం అండ్ హెచ్ ఓ, ఆర్డీవో, తహసిల్దార్, ఆర్డబ్ల్యూఎస్, గృహ నిర్మాణ శాఖలతో పాటు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు,







పల్లె వెలుగు

బుధవారం 12-02-2025

# భూ సంబంధిత కోర్టు కేసులు తగాదాలు త్వరితగతిన పరిష్కారం అయ్యేలా అదృష్టం పెట్టాలి

### జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి



**భీమవరం చీఫ్ బ్యూరో: ఫిబ్రవరి 11పల్లె వెలుగు .** భూ సంబంధిత కోర్టు కేసులు, తగదాలు త్వరితగతిన పరిష్కారం అయ్యేలా ప్రత్యేక ద ృష్టి పెట్టాలని సంబంధిత అధికారులను జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు మంగళవారం జిల్లా కలెక్టరేట్ జాయింటు కలెక్టరు ఛాంబరు నందు జిల్లా రెవిన్యూ అధికారి, ఆర్డీవోలు, మండల తహశీల్దార్లు, సెక్షన్ సూపరింటెండెంట్స్ తో భూ సంబంధిత కోర్టు కేసులు, భూ సంబంధిత తగదాలు పరిష్కారంపై గూగుల్ మీట్ జిల్లా జాయింటు కలెక్టరు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు మాట్లాడుతూ అమరావతి ఉన్నత న్యాయస్థానంలో పెండింగ్ ఉన్న భూ సంబంధిత కోర్టు కేసులు, భూ సంబంధిత తగదాలు, తదితర కేసులు త్వరితగతిన పరిష్కారం అయ్యేలా అధికారులు ప్రత్యేక ద ృష్టి పెట్టి పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. అన్ని పెండింగు కేసులపై కౌంటర్లను ఎప్పటికప్పుడు దాఖలు చేసి, కేసులు పరిష్కారంకు సమయసూర్తితో వ్యవహరించాలన్నారు. భూ పరిపాలనా వారి సూచనలను జిల్లా అధికారులకు వివరిస్తూ, కౌంటరు అఫిడవిట్లు దాఖలు చేసి కోర్టు ఉత్తర్వులను అమలుపరిచి, ప్రభుత్వ ఆస్తులను, భూములను కాపాడాలని జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. గూగుల్ మీట్ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి ఛాంబరు నుండి జిల్లా రెవిన్యూ అధికారి యం.వెంకటేశ్వర్లు, నరసాపురం, భీమవరం, తాడేపల్లిగూడెం ఆర్డీవోలు దాసిరాజు, కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఖతీబ్ కౌసర్ భానో వారి కార్యాలయం నుండి హాజరయ్యారు

# తొలగించిన వివోఎలను విధుల్లోకి తీసుకోవాలి - సీఐటీయు.






### వెలుగు కార్యాలయం ను ముట్టడించిన వివోఎలసంఘం - సీఐటీయు.

**బేతంచెర్ల ఫిబ్రవరి 11పల్లె వెలుగు .** తొలగించిన వివో ఏ లను విధుల్లోకి తీసుకోవాలని, స్థానిక పట్టణంలోని వెలుగు కార్యాలయంను సిఐటియు నాయకులు మంగళవారం నాడు ముట్టడించారు.ఈ సందర్భంగా సిఐటియు నాయకులు వై ఎల్లయ్య, వైబి వెంకటేశ్వర్లు, మధు శేఖర్ మాట్లాడుతూ, గత 15 సంవత్సరాల నుండి కొనసాగుతూ వస్తున్న వారిని, ఎప్పుడు లేని విధంగా, మండలంలో పాత వివోఏలను తొలగిస్తూ, ఏపీఎం, సీసీలు రాజకీయ నాయకుల సొంత నిర?యం తీసుకోవడం వల్ల, 15 మందిని వివోఏలను ఎటువంటి తీర్మానాలు లేకుండా తొలగిస్తున్నారని సిఐటియు నాయకులు మండిపడ్డారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మండలంలోని చిరు ఉద్యోగులపై రాజకీయ వేధింపులు చేస్తూ, ఎటువంటి కారణం లేకుండా వారిని తొలగించాలని, రాజకీయ నాయకులు అధికారులకు హుకుం జారి చేస్తున్నారని వారన్నారు. వివో ఏ లను తొలగించాలి అంటే ఆ గ్రామంలో ఉండబడిన గ్రూపులతో కొంతమంది అధికారులు పాల్గొని గ్రామసభ నిర్వహించి, గ్రూపు సభ్యుల తీర్మానం మేరకే కొత్తవారినితీసుకోవాలని అన్నారు. ఎటువంటి తీర్మానం లేకుండా వారు సూచించిన వారినే నియమిస్తున్నారని వారన్నారు.ఈ మండలంలో ఎప్పుడు లేని విధంగా, వివోఏ లను తొలగించాలని రాజకీయ నాయకులు చెప్తే, వారు చెప్పిన వారిని ఎటువంటి తీర్మానం లేకుండా ఆన్లైన్లో పాతవారిని తొలగిస్తూ, కొత్తవారిని తీసుకుంటున్నారని ఇలా చేయడం ఎంతవరకు సమంజసమని వారు అన్నారు. గ్రామంలో పాత వివో ఏ లను కొనసాగించాలని, గ్రూపు సభ్యులతో తీర్మానాలు చేసి తీసుకొని వస్తే అవి నాకు సంబంధం లేదు అనే విధంగా, ఏపీఎం, సీసీలు వ్యవహరిస్తున్నారని వారన్నారు. ఏపీఎం,సీసీలు, పైఅధికారులు ప్రమేయం లేకుండా మండలంలో రాజకీయ నాయకులు అండదండలతో, వివోఏ లను తొలగిస్తున్నారని వారన్నారు. తక్షణమే తొలగించిన వివోఏ లను విధుల్లోకి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా దీక్షలు చేసిన సందర్భంగా వారికి జీతాలు పడితే ఏపీఎం, సీసీలు బ్యాంకు అధికారులకు పాత వివోఏలు వస్తే వారికి జీతాలు విత్ డ్రా ఇవ్వకూడదని ఏపీఎం, సీసీలు వివో లపై కావాలనే కక్ష బకాయిలు ప్రభుత్వం విడుదల చేస్తే, వాటిని తీసుకోవడానికి ఏపిఎం,సిసిల పెత్తనం ఏమిటని వారన్నారు. వివో ఏ లు కోర్ట్ ఆర్డర్ తీసుకొని వచ్చిన ఆ కోర్ట్ ఆర్డతక్షణమే తొలగించిన వారిని తీర్మానాలతో వస్తే వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని లేనిపక్షంలో ప్రజా సంఘాలను సమీకరించి పెద్ద ఎత్తున వెలుగు కార్యాలయం దిగ్బంధం చేయడానికి మరోసారి చేపడతామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వివో ఏలు, సిఐటియు నాయకులు, లారీ వర్కర్స్ యూనియన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయండి ఏఐటీయూసీ




**కర్నూలు పల్లె వెలుగు .....** ఈనెల 14వ తేదీన ఏఐటియుసి జిల్లా కేంద్ర కార్యాలయంలోని జరుగు ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ మునియప్ప ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పులిగో మదిలేటి పిలుపునిచ్చారు స్థానిక ఏఐటిసి జిల్లా కార్యాలయంలోని మంగళవారం నాడు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర ముఖ్య సమావేశం జరిగినది ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎస్ ముని అప్ప మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గిరిగా కాలికంగా పెండింగ్ లో ఉన్న మున్సిపల్ కార్మికుల సమస్యలపై చర్చించడానికి భవిష్యత్తు ఆందోళన కార్యక్రమాలను నిర?యించడానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బరాయుడు హాజరవుతాడు తెలిపారు ఈ సమావేశానికి మున్సిపల్ కార్మికులు జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి కార్మికులంతా పాల్గొని విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర కార్యదర్శి జి చంద్రశేఖర్ డిప్యూటీ ఖాదర్శి రామాంజనేయులు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు బాబూలాలు అయ్యరాజు నాగేంద్ర సవారి షాలు శివ తదితరులు పాల్గొన్నారు.

# మెలకువలు పాటిస్తే అధిక దిగుబడులు సాధ్యం

### -మండల వ్యవసాధికారి కె.మహేష్

**కొత్తపల్లి: పల్లె వెలుగు** రైతులు పంటలు సాగుచేసే సమయంలో మెలకువలు పాటిస్తే అధిక దిగుబడులు సాధ్యం అవుతాయని ఉద్యానశాఖ అధికారి చందన సూచించారు.మంగళవారం మండల పరిధిలోని ఎదురుపాడు గ్రామశివారుల్లో ఉల్లి పంటలో మెలకువలపై రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉల్లి నాటుకునే ముందు దుక్కిలో ట్రైకోడెర్మా విరిడి తప్పక వాడాలన్నారు. ఉల్లి నాటుకున్న 30 రోజుల తర్వాత సీఏఎన్ ఒక బ్యాగు, సలారే 10 కేజీలు వేసుకోవాలన్నారు. ఉల్లి సాగులో తామర పురుగులు ఆశించినట్లు అయితే నీలిరంగు జిగురు అట్టలు అమర్చుకోవాలన్నారు. వేప నూనె 10,000 పీపీఎం 200 ఎంఎల్ ఒక ఎకరాకు పిచికారి చేసుకోవాలన్నారు. గడ్డ కుళ్లుతున్నట్లు అయితే ట్రైకోడెర్మా విరిడి రెండు కేజీలను 20 కేజీల ఇసుకతో కలిపి పొలంలో చల్లుకోవాలని, మరళ మూడురోజుల తర్వాత మళ్లీ చల్లుకోవాలని సూచించారు. ఉల్లి పంటలో కుళ్లు రోగం తీవ్రరూపం దాల్చితే బ్లైటాక్స్ అరకిలో 20 కేజీల ఇసుకలో కలిపి పొలం తడిగా ఉన్నప్పుడు చల్లుకోవాలని అన్నారు. కార్యక్రమంలో బనవాసి కెవికె ప్రిన్సిపల్ కో-ఆర్డినేటర్ కె.రాఘవేంద్ర, ఏఓ మహేష్, వీఏఏ షఫీ, రైతులు పాల్గొన్నారు.




# అహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో సినీ హీరో సాయి ధరమ్ తేజ్



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 11 పల్లె వెలుగు** సినీ హీరో సాయి ధరమ్ తేజ్ మంగళవారం అహోబిలం శ్రీ లక్ష్మినరసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముందుగా ఆలయ పూజారులకు, సిబ్బందికి, పోలీస్ శాఖ వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించడంవల్ల ప్రతిఒక్కరు క్షేమంగా గమ్యస్థానాలు చేరుకోవచ్చన్నారు. 2021 సంవత్సరంలో మోటార్ సైకిల్ పై స్కిడ్ గా రావడంతో రోడ్డు ప్రమాదంలో గాయపడ్డానని, హెల్మెంట్ ధరించడం వలన హెల్మెట్ నన్ను కాపాడిందని అన్నారు. హెల్మెంట్ ధరించకుండా డ్రైవ్ చేసివుంటే సాయి ధరమ్ తేజ్ నేడు మీ మధ్య ఉండేవాడు కాదని, ఆ భగవంతుడి ఆశీస్సులతో హెల్మెంట్ వాడడంతో క్షేమంగా భయటపడ్డానని అన్నారు. ప్రతి అనుభవమూ జీవితంలో ఒక గుణపాఠమే అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అంజి, జనసేన నాయకులు మైలేరు మల్లయ్య, రాము, ప్రేమ్ కుమార్, రాచంశెట్టి వెంకటసుబ్బయ్య, దేవా ఆంజనేయులు, నరేంద్ర, మెగా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రోటోకాల్ పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలి

### - జడ్ పి టీ సి సొమల సుధాకర్ రెడ్డి

**కొత్తపల్లి: పల్లె వెలుగు** ప్రభుత్వ కార్యక్రమంలో ప్రోటోకాల్ పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలని జెడ్పీటీసీ సభ్యుడు సోమల సుధాకర్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని ఎదురుపాడు గ్రామంలో సచివాలయం, రైతుసేవా కేంద్రం నూతన భవనాలను అధికారులు నియోజకవర్గ ఎమ్మెల్యేతో గిత్త జయసూర్య తో ప్రారంభ కార్యక్రమం నిర్వహించారు. ఆ కార్యక్రమానికి గ్రామ మొదటి పౌరురాలు అయిన షేక్ నాజియాను పిలువలేదని తెలిపారు. అయిన అక్కడికి వెల్లిన ఆమెను పిలువకుండా ప్రారంభ కార్యక్రమాన్ని చేసేందుకు చూశారు. ఎందుకు ప్రభుత్వ కార్యక్రమాలను ప్రోటోకాల్ పాటించలేదని ప్రశ్నిస్తే అప్పుడు చివరకు ఎమ్మెల్యే చొరవతో ఆమెను ఎమ్మెల్యేతోపాటు ప్రారంభానికి పిలిచారని చెప్పారు. ప్రోటోకాల్ పాటించకుండా ఉన్న సంబంధిత అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్కు పిర్యాదు చేస్తామని చెప్పారు.



# సచివాలయ రైతుసేవా కేంద్రాల సేవలు సద్వినియోగం చేసుకోండి

### -నూతన భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే జయసూర్య



**కొత్తపల్లి :పల్లె వెలుగు** గ్రామాలలో ఏర్పాటు చేసిన సచివాలయాల, రైతుసేవా కేంద్రాల సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఎదురుపాడు గ్రామంలో సచివాలయం, రైతుసేవా కేంద్రాన్ని, దుద్యాలలో సచివాలయాల నూతన భవనాలను ప్రారంభించారు.ముందుగా నూతన భవనాలను శిలాఫలకాలతో, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.. ఆదేవిధంగా ఎదురుపాడు రైతుసేవా కేంద్రంలో పక ృతి వ్యవసాయం ద్వారా పండించిన ఆకుకూరలు, చిరుదాన్యాల నమూనాను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను గ్రామంలో పరిష్కరించేందుకు సచివాలయాలు, రైతులకు పంటల సాగులో సూచనలు, సలహాలు ఇచ్చేందుకు, పాడి పశువులకు మందులు, రైతు సేవల కేంద్రాలు దోహద పడతాయన్నారు. కొక్కెరంచ, ఎదురుపాడు, జడ్డువారిపల్లె గ్రామాలకు నూతన ఎత్తిపోతల పథకం, విద్యుత్ లోఓల్టేజ్ సమస్య లేకుండా చూస్తామన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన నాటినుంచి గ్రామాలలో సీసీ రోడ్లు, ఇతర అభివ ృద్ధి పనులకు శ్రీకారం చుడుతుందన్నారు. గ్రామాలు అభివ ృద్ధి పాతంలో ముందుకు పోతున్నాయన్నారు. సిద్ధాపురం చెరువునుంచి శివభాష్యం సాగర్ ప్రాజెక్టు నీటిసఫరా కోసం కనెక్టింగ్ కాల్వ ఏర్పాటు చేసి కొత్తపల్లి మండలాన్ని సస్యశ్యామలం చేసేందుకు క ృషి చేస్తామన్నారు. రైతులకు రెండు సార్లు పంటలు సాగుచేసు కొనేందుకు నీటి వసతి కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచు షేక్ నాజియా, చందమాల శోభలత, ఎంపీపీ కుసుమలత, జెడ్పిటీసీ సోమల సుధాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీలు సింగారం వెంకటరమణ (రంగ), జయమ్మ, పీఆర్ డీఈ ధనిబాబు, ఏడీఏ అంజనేయ, ఎంపీడీఓ మేరి తహసీల్దార్ ఉమారాణి, మండల వ్యవసాయ అధికారి మహేష్, పీఆర్ ఏఈ మద్దిలేటి, పశువైద్యాధికారి భువనేశ్వరి, ఐసీడీఎస్ సూపర్ వైజర్ నాగేశ్వరమ్మ, వైద్యాధికారులు విజయేంద్ర, జబీర్, దీపా నాగవేణి, ఎంఈఓ 2 ఇనాయతుల్లా, ఏపీఎం పుల్లయ్య, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.





# రైతుకు విశిష్ట గుర్తింపు సంఖ్య ప్రాముఖ్యత, వరిలో అగ్గి తెగులు నివారణ

**మద్రిపాడు ఫిబ్రవరి 11పల్లె వెలుగు :** మద్రిపాడు మండలంలోని డిసి పల్లె మరియు నందవరం గ్రామాలలో పొలం పిలు పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి ఎస్. రామ్మోహన్ తెలియజేశారు. రైతు సేవా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో రైతుకు ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య ప్రాముఖ్యత గురించి రైతులతో మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు ఇతర వ్యవసాయ సంబంధిత సేవలను పొందడానికి ఈ సంఖ్య అధికారిక గుర్తింపుగా పనిచేస్తుంది. మరిపాడు మండలంలోని రైతులు రైతు సేవా కేంద్రాల సిబ్బందిని సంప్రదించి రిజిస్టర్ చేయించుకోవాల్సిందిగా తెలియజేశారు. దీనికి రైతులు ఆధార్ కార్డు, ఆధార అనుసంధానం అయినటువంటి ఫోన్ నెంబరు, మీ పొలం వివరములు ఉన్న1 బి తీసుకొని వెళ్లవలసిందిగా తెలియజేశారు డిసి పల్లె మరియు నందవరం గ్రామాలలో వరి పంటను పరిశీలించారు, ప్రస్తుత వరి పంటలో అగ్గి తెగులు ఉన్నట్లు గుర్తించారు, అగ్గి తెగులు ఆశించినప్పుడు వరి ఆకులపై గోధుమ మచ్చలు ఉండి మధ్యలో బూడిద రంగు కలిగి ఉండి కండె ఆకారంలో ఉంటాయి, క్రమేపి అవి పెద్దవై ఆకులు వ్యాపించి ఎండిపోతాయి, పాలు పోసుకునే దశలో ఆశించినట్లయితే వెన్ను కింద నల్ల నొక్కు లాగా వచ్చి వెన్ను ఎండిపోతుంది అగ్గి తెగులు నివారణకు ట్రై సైక్లోజల్ ఒక ఎకరాకి 120 గ్రాములు లేదా టెబుకొనజోల్ 50% ం 25% ట్రై ఫ్లాక్సిస్ట్రోబిన్ ఒక ఎకరాకి 100 గ్రాములు లేదా ఐసో ప్రోతెయోలిన్ 300 మి.లీ.పిచికారి చేసుకొని నివారించుకోవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వెంకటేశ్వర్లు,వి ఏ ఏ సుష్మ,, క ృష?వేణి రైతులు పాల్గోన్నారు



# మహిళా రైతు సంఘాలు ఏర్పాటు చేయాలి. ఏపిఎం అంబమ్మ





**డ్వాక్రా మాదిరి ఏర్పాటు**

**పొదుపు.... పేదల అభివృద్ధికి లక్ష్యం**

జూపాడుబంగ్లా ఫిబ్రవరి 11 పల్లె వెలుగు మండల కేంద్రంలోని కార్యాలయం లో సోమవారం ఏపీఎం అంబమ్మ ఆధ్వర్యంలో సమీకృత వ్యవసాయం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమీకృత వ్యవసాయ సముదాయం ఉద్దేశంపై వ్యవసాయ అనుబంధ శాఖలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎఫ్ పిఓ కోఆర్డినేటర్ సురేష్ హాజర య్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలతో ఏర్పాటైన సంఘాలు డ్వాక్రా నడవడం మూడు శతాబ్దాలుగా చూస్తున్నాము. మహిళా రైతుల కూడా సంఘాలు ఏర్పాటు చేసి నెలనెలా కొంత డబ్బు పొదుపు చేస్తూ .... కొన్ని నెలల తర్వాత రివాల్వింగ్ ఫండ్ అందు కుంటూ... చిరు వ్యాపారంలో పెట్టుబడిగా పెట్టి వ్యవసాయము ఉపాధిలోను రాణిస్తున్న వారు కొక్కొల్లలు. పదే పద్ధతిలో మహిళలతో రైతు సంఘాలు ఏర్పాటు చేయాలని అధికారులు మార్గదర్శకాలు ఇచ్చారు. తంగడంచ, తర్తూర్, మండ్లేము ఈ మూడు గ్రామాలలో మహిళా రైతు సంఘాలను ఏర్పాటు చేయాలన్నారు. తద్వారా నిరుద్యోగులు కూడా తగ్గుతారని ప్రభుత్వం అంచనా వేస్తుంది. రివాల్వింగ్ పండుతో చిన్న చిన్న వ్యాపారాలు ఉత్పత్తులు తయారీ యూనిట్లు ఏర్పాటు చేసు కోవడం ద్వారా ఆర్థికభివృద్ధి ఉందన్నారు. పదిమంది సభ్యులు కలిసి సంఘంగా ఏర్పాటు కావచ్చు. వారి కనిష్టంగా 18 ఏళ్ల నుంచి గరిష్టముగా 60 ఏళ్ల వయసు ఉండాలి. ఆధార్ కార్డు, రేషన్ కార్డు, తప్పనిసరి గ్రూపుగా ఏర్పడిన తర్వాత పొదుపు శాతాన్ని బట్టి ఆరు నెలలు అయ్యాక లింకేజీ రుణాలు మంజూ రు వస్తారు. గ్రామాలలో రైతు గ్రూపులతో సమావేశాలు పెట్టి రైతులను చైతన్య పరచాలని వివరించారు. ఈ కార్యక్రమంలో కృషా?రెడ్డి, పశువర్ధక శాఖ డాక్టర్ పవన, సెరికల్చర్ కాశి విశ్వనాథ్, ఎఫ్ పి ఓ, సి సి కర్రెన్న, విజయభాస్కర్, ఎఫ్ పి ఓ అధ్యక్షురాలు జమ్ములమ్మ, ఎఫ్ పి ఓ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ మహిళా రైతు సంఘాల లీడర్స్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు రసాయనాల వాడకాన్ని తగ్గించాలి

**ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలి.**

**విశిష్ట సంఖ్య కోసం రిజిస్ట్రేషన్ చేసుకోండి.**

**జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ.**



మహానంది ఫిబ్రవరి 11 పల్లె వెలుగు):- రైతులు రసాయనిక పురుగు మందుల వాడకాన్ని తగ్గించుకోవాలని,ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని నంద్యాల జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష? పేర్కొన్నారు.మంగళవారం మహానంది మండలం గాజులపల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వరి పంటకు అవసరమైన మేరకే యూరియా ఎరువులు వాడాలని,విచక్షణారహితంగా ఎరువులు వాడితే పంటను పురుగులు , తెగుళ్లు అధిక స్థాయిలో ఆశించే అవకాశం ఉందన్నారు.రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని,దేశవాళీ వరి రకాలైన కుజు పటాలియా, శివన్ సాంబ,చిట్టి ముత్యాలు లాంటి తక్కువ గ్లైసిమిక్ ఇండెక్స్ ఉన్న వరి రకాలను సాగు చేసి ఆహారంగా తీసుకోవడం ద్వారా మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చునని తెలియజేశారు.రబీలో పంట నమోదు కార్యక్రమం దాదాపు పూర్తి అయిందని,నమోదు చేయించుకున్న రైతులు వెంటనే ఈ కేవైసీ చేయించుకోవాలన్నారు.సొంత పొలం కలిగి ఉన్న ప్రతి రైతుకు 11 అంకెల రైతు విశిష్ట సంఖ్యను ఇస్తున్నామని ,దీని కొరకు రైతులు సంబంధిత రైతు సేవా కేంద్రాలకు,పొలం పాస్ బుక్కు, ఆధార్ కార్డు, ఆధార్ కార్డుతో లింక్ అయిన మొబైల్ నెంబర్ కలిగిన ఫోన్ తో వెళ్లి, వెంటనే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.భవిష్యత్తులో రిజిస్ట్రేషన్ చేయించుకున్న రైతులకు మాత్రమే కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలు అయిన పీఎం కిసాన్ ,పంట బీమా, పంట నష్టపరిహారం వంటి మొదలగు పథకాలు అందుతాయని, కావున రైతులు ఆలస్యం చేయకుండా తక్షణమే రైతు సేవ కేంద్రాలకు వెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ నరేంద్రా రెడ్డి, మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర రెడ్డి,గాజులపల్లి పశువైద్యులు డాక్టర్ శివానంద్, వ్యవసాయ విస్తరణాధికారి శ్రీనివాసరెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు కృష?కాంత్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



# వైభవంగా భీష్మ ఏకాదశి కార్యక్రమం



**-అమ్మవారికి ప్రత్యేక పూజలు '-**

**భక్తితోగణపతి, చండీ,**

**మహాసరస్వతి హెూమాలు**


కొత్తపల్లి: పల్లె వెలుగు పవిత్ర పుణ్యక్షేత్రమైన కొలనుభారతి దేవి ఆలయంలో సోమవారం భీష్మ ఏకాదశి వేడుకలు వైభవంగా జరిగాయి. సద్గురువు నారాయణ సరస్వతి స్వామి ఆశీస్సులతో కాకనూరు శ్రీశారదపీఠం పీఠాదిపతి శివయోగేంద్ర సరస్వతి స్వామి ఆధ్వర్యంలో భీష్మేకాదశి పూజలు ఘనంగా నిర్వహించారు. సోమవారం , మంగళవారం సాయంత్రం అమ్మవారికి మంగళవాయిద్యాలతో అమ్మవారి కొలువు, అర్చన, వేదపారాయణం. మహమంగళహారతి కార్యక్రమాలు, రాత్రి శివయోగేంద్ర సరస్వతి స్వామి, కాకనూరు శారదపీఠం పీఠాధిపతి ఉపన్యాసాలు, కరిమద్దెల, కానాల, పార్నపల్లె, కాకనూరు... నంద్యాల, యంబాయి, గ్రామాల వారిచే చెక్కభజనలు నిర్వహించారు. సోమవారం రోజున భీష్మ ఏకాదశి సందర్భంగా ప్రాతఃకాలం నందు అమ్మవారిని మంగళవాయిద్యాలతో మెలుకొలుపు. పంచామృత అభిషేకం, అలంకరణ మహానివేధన కార్యక్రమాలు చేశారు. అనంతరం కొలనుభారతి ఆలయ ప్రాంగణంలో శ్రీ లక్ష్మీగణపతి, శ్రీచండీ, శ్రీ మహాసరస్వతి హెూమాలను భక్తిశ్రద్ధలతో చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాల వితరణ, అన్న దాన కార్యక్రమాలు నిర్వహించారు. భీష్మ ఏకాదశి వేడుకలను తిలకించి, అమ్మవారి కృపకు పాత్రులు అయ్యేందుకు వివిధ ప్రాంతాలనుంచి భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ పాలకమండలి చైర్మన్ వెంకటనాయుడు, ఆలయ అర్చకులు, సిబ్బంది ఉన్నారు.





# దీన్ దయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి.





బేతంచెర్ల ఫిబ్రవరి 11పల్లె వెలుగు). బేతంచెర్ల పట్టణంలోస్థానిక బీజేపి కార్యాలయంలో బీజేపి మండల అధ్యక్షులు డి. ఆంజనేయులు, అధ్యక్షతన దీన్ దయాలాళ్ ఉపాధ్యాయ 58 వ వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువమోర్చా అధ్యక్షులు ధర్మారెడ్డి,బీజేపి సీనియర్ నాయకులు మధు మోహన్ రెడ్డి, నందిపల్లె నారాయణ, శివరామి రెడ్డి, లక్ష్మీనారాయణ, సురేంద్ర, తదితర బీజేపి నాయకులు, కార్యకర్తలు కలిసి ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించి, ఆయన చేసిన సేవలను కొనియాడారు.

# 14% మార్జిన్ పెంపుతో ప్రభుత్వ ఆదాయానికి ఎటు వంటి గండి పడదు

**బాటిల్‌పై రూ.10 పెంపుతో**

**ప్రభుత్వానికి ఏటా రూ.100 కోట్ల**

**వరకు ఆదాయం**

**90 వేల దరఖాస్తులే షాపుల**

**కేటాయింపులో పారదర్శకతకు**

**నిదర్శనం**

**గీత కులాల షాపుల్నీ పారదర్శకంగా**

**కేటాయిస్తున్నాం**

**నవోదయం 2.0తో సారా రహిత**

**రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను**

**తీర్చిదిద్దుతాం**

**రాష్ట్ర గనులు, భూగర్భవనరులు,**

**ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర**



అమరావతి, చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 11 పల్లె వెలుగు మద్యం దుఖాణాలకు 14 శాతం మార్జిన్ పెంపుతో ప్రభుత్వ ఆదాయానికి ఏ మాత్రం గండి పడే అవకాశం లేదని రాష్ట్ర గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.రాష్ట్రంలో బాటిల్ పై రూ.10 పెంపుతో ప్రభుత్వానికి ఏటా రూ.100 కోట్ల వరకు ఆదాయం వచ్చే అవకాశం ఉందన్నారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ మద్యం షాపుల కేటాయింపు నుండి బ్రాండ్ల పునరుద్ధరణ వరకు ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా వ్యవహరించిందన్నారు. మద్యం పాలసీకి సంబంధించి గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాలను అన్నింటినీ సరిదిద్దుతూ తమ ప్రభుత్వం నూతన మద్యం పాలసీని రూపొందించి అత్యంత పారదర్శకంగా అమలు చేయడం జరుగుచున్నదన్నారు. మద్యం షాపులకు ఏకంగా 90 వేల దరఖాస్తులు వచ్చాయని, తద్వారా ప్రభుత్వానికి రూ.1800 కోట్ల మేర ఆధాయం వచ్చిందన్నారు. ఈ ప్రక్రియ మొత్తాన్ని జిల్లా కలెక్టర్ల సమక్షంలో నిర్వహించి పారదర్శకంగా షాపులు కేటాయించడం జరుగుచున్నదన్నారు. ఎన్నికల కోడ్ ఉన్న ఆరు జిల్లాలు మినహా మిగిలిన అన్ని జిల్లాల్లోనూ షాపుల కేటాయింపు పారదర్శకంగా, ప్రశాంతంగా జరుగుతోందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కల్లుగీత కార్మికులకు 340 షాపులు కేటాయించడం జరిగిందని, ఈ విషయంలో కోర్టుకు వెళ్లినవారు భంగపడ్డారన్నారు. రూ.99కే నాణ్యమైన మద్యాన్ని అందుబాటులోకి తెచ్చామని, 12 రకాల పరీక్షలు నిర్వహించిన తదుపరే షాపులకు తరలిస్తున్నామన్నారు. ఎక్కడా ఎవరి ప్రమేయం లేకుండా డిపోల నుండి వచ్చే ఇండెంట్ ఆధారంగా మాత్రమే మద్యం కేటాయింపులు చేస్తున్నామన్నారు. బెల్టు షాపుల విషయంలో కూడా ప్రభుత్వం కఠినంగా ఉందని, ట్రాక్ అండ్ ట్రేస్ విధానంలో ప్రతి బాటిల్‌ని మానిటర్ చేయడం జరుగుచున్నదన్నారు. బెల్టు షాపులు నిర్వహిస్తూ పట్టుబడితే, మద్యం ఇచ్చిన షాపుకు తొలిసారి రూ.5లక్షల జరిమానా విధిస్తామని, మరోసారి పట్టుబడితే ఏకంగా లైసెన్స్ రద్దు చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సారా రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దాలనే లక్ష్యంతో త్వరలోనే నవోదయం 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించబోతున్నామని మంత్రి తెలిపారు. ఈ విషయంలో అవసరమైన మేరకు పీడీ యాక్ట్ కేసులు కూడా నమోదు చేస్తామన్నారు.

# గుమ్మిడి సంధ్యారాణి

# మహిళా శిశు సంక్షేమ మరియు గిరిజన

# సంక్షేమశాఖామంత్రి

అల్లూరి జిల్లా, చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 11 పల్లె వెలుగు) మారేడుమిల్లి (మం) తాడేపల్లిలో అంగన్వాడీ సెంటర్ లో అన్నం తిన్న వెంటనే నులిపురుగుల మాత్రను తల్లి వేయడంతో, గొంతులో అడ్డం పడి చిన్నారి మృతి చెందడం బాధాకరం%ొా% ఇది చాలా దురదృష్టకరమైన సంఘటన చనిపోయిన నాలుగేళ్ల చిన్నారి కత్తుల రస్మిత.. వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది.. చిన్నారి మృతి పై దర్యాప్తు చేసి, అంగన్వాడీ టీచర్, ఆయా, సూపర్ వైజర్ లను సస్పెండ్ చేయడం జరిగింది.. తదుపరి సమగ్ర విచారణకు పోలీస్ అధికారులకు ఆదేశం



# ప్రకాశం జిల్లాలో ఎక్సైజ్ అధికారులు నిశాంత్, రాహుల్ దేవ్ తనిఖీలు






ప్రకాశం: చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 11 పల్లె వెలుగ మద్యం నిషేధం, ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ ప్రకాశం జిల్లా ఎక్సైజ్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. అద్దంకి ఎక్సైజ్ స్టేషన్‌ను సందర్శించి అధికారులు స్టేషన్ రికార్డులను పరిశీలించారు. అక్కడి ఉర్వశి వైన్ షాప్‌ను తనిఖీ చేసి, గరిష్ట చిల్లర ధర ఉల్లంఘనలు ఉన్నాయా అని పరిశీలించారు. వినియోగదారులకు ఎంఆర్పీ రేట్లు కనబడేలా చర్యలు తీసుకోవాలని షాప్ యాజమాన్యానికి సూచనలు ఇచ్చారు. అలాగే, ఉర్వశి వైన్ షాప్ వద్ద బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వ్యక్తులపై కేసులు నమోదు చేయాలని స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌కు ఆదేశాలు ఇచ్చారు.

ఆ తర్వాత, ఒంగోలు డిపోను సందర్శించి, స్టాక్ రికార్డులను పరిశీలించారు. తదుపరి ప్రకాశం జిల్లా పోలీస్ కార్యాలయం, పరేడ్ గ్రౌండ్స్‌ను కూడా సందర్శించారు. ఫిబ్రవరి 15న, నవోదయం 2.0 కార్యక్రమంపై అవగాహన కల్పించడం, ఆంధ్రప్రదేశ్‌ను అక్రమ మద్యం నుంచి విముక్తం చేయటమే ధ్యేయంగా అక్కడ ఒక ర్యాలీ నిర్వహించాలని ప్రణాళిక రూపొందిస్తున్నామని మద్యం నిషేధం, ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ తెలిపారు.

# పాణ్యం చెంచు కాలనీలో 167 గ ృహాలు మంజూరు







## -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 11 .పల్లె వెలుగు** :ప్రధానమంత్రి జన్మన్ పథకం కింద చెంచు గిరిజన లబ్ధిదారులు గ ృహాలు నిర్మించుకునేందుకు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పిలుపునిచ్చారు. మంగళవారం పాణ్యం మండల కేంద్రంలోని చెంచు కాలనీని స్థానిక శాసన సభ్యురాలు గౌరు చరిత రెడ్డి తో కలిసి కలెక్టర్ సందర్శించారు. హౌసింగ్ పీడీ హరిహర గోపాల్, డ్వామా పిడి వెంకటసుబ్బయ్య, హౌసింగ్ అధికారులు తదితర పాల్గొన్నారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రధానమంత్రి జన్మన్ పథకం కింద పాణ్యం చెంచు కాలనీలో 167 గ ృహాలు మంజూరు అయ్యాయని మంజూరైన లబ్ధిదారులు గ ృహాలు నిర్మించుకునేందుకు ముందుకు రావాలని కలెక్టర్ సూచించారు. ఒక్కో గ ృహ నిర్మాణానికి ప్రభుత్వం రూ. 2.39లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తోందన్నారు. పొదుపు లక్ష్మి గ్రూపుల్లో ఉన్న మహిళలకు 35,000 నుండి లక్ష రూపాయల వరకు గ ృహాలు నిర్మించుకునేందుకు రుణ సౌకర్యం కల్పిస్తుందని కలెక్టర్ తెలిపారు. పాణ్యం చెంచు కాలనీలో ఇప్పటికే 10 ఇళ్ల నిర్మాణాలు చేపట్టారని... మరో పది గ ృహాలకు ఎమ్మెల్యే గారితో కలిసి శంకుస్థాపన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. గ ృహాలు మంజూరు అయిన ప్రతి ఒక్కరు ఇళ్ల నిర్మాణాలు చేపట్టేందుకు ముందుకు రావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. చెంచు కాలనీలో ఇల్లు నిర్మించుకుంటే రోడ్లు, కాలువలు, త్రాగునీటి వసతి, వీధిలైట్లు తదితర మౌలిక సదుపాయాలన్నీ కల్పించడం జరుగుతుందన్నారు. ఆధార్ లేని కాలనీవాసులకు ఆధార్ ఇప్పించే మార్గం ఏర్పాటు చేస్తానని కలెక్టర్ తెలిపారు.





# అశాంతికి కారణం అజ్ఞానమే ఆత్మ జ్ఞానమే మోక్ష కారకం






## -ప్రణవానందగిరి స్వామీజీ

## -అత్యంత భక్తిశ్రద్ధలతో శ్రీశ్రీశ్రీ రాజయోగానంద గీతామందిర ద్వాదశ వార్షికోత్సవం

**పత్తికొండ. ఫిబ్రవరి 11 . పల్లె వెలుగు**

అశాంతికి కారణం అజ్ఞానమని, ఆత్మ జ్ఞానమే మోక్ష కారకమని ఉరవకొండ గవిమఠం పీఠాధిపతులు డాక్టర్ కరిబసవ రాజేంద్ర మహా స్వామీజీ ఉద్బోధించారు. పత్తికొండ మండలం, పెద్ద హుల్తి గ్రామంలో వెలసిన శ్రీరాజయోగానంద గీతామందిరం ద్వాదశ వార్షికోత్సవం సందరరేగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పీఠాధిపతులు, మఠాధిపతులచే వేదాంత మహాసభలు నిర్వహించారు. ఈ సందరరేగా స్వామీజీలు ప్రవచిస్తూ ఈనాడు సమాజానికి ఎదురవుతున్న అనేక సవాళ్ళను అధిగమించాలంటే సనాతన ధర్మ వ్యాప్తియే మార్గమని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో లత్తవరం ఉమామహేశ్వర పీఠాధ్యక్షులు ప్రణవానందగిరి స్వామి, ఉరవకొండ గవిమఠము పీఠాధిపతులు కరిబసవ రాజేంద్ర మహాస్వామి, శంకరా నందగిరి సేవాశ్రమము కొక్కెరచేడు శ్రీ గురు చరణానందగిరి మాతాజీ,కాశినాయన అన్నదానఆశ్రమం నిత్యానంద భారతి స్వామి, చాగలమర్రి వేదాంత ఫౌండేషన్ శివరామానంద ఆశ్రమం శ్రీ అభినవ శంకరానందగిరి స్వామి, రాయదుర్గం రాజవిద్యానందాశ్రమం పీఠాధిపతులు శ్రీ వాసుదేవానంద స్వామి, విశాఖపట్నం అనాధీశ్వర పీఠాధిపతులు శివానంద మాతాజీ, చిన్మయ మిషన్ కర్నూలు బాధ్యులు స్వామిని సుప్రేమానంద, ఉమామహేశ్వర పీఠం మఠాధిపతి మహేశ్వ రానందగిరి స్వామి, తిరుపతి తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, ఆశ్రమ అధ్యక్షులు ఎస్. శ్రీనివాసానంద స్వామి , కార్యదర్శి భీమలింగారెడ్డి, కోశాధికారి కారుమంచెప్ప, వెంకటేశ్వర్లు, హుల్తెన్న , శేఖర్, నాగరాజు తోపాటు వివిధ గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. స్వామీజీలను అందరినీ రెండు వాహనాలలో పురవీధులగుండా ఊరేగింపు నిర్వహించారు.

# ఈశ్రమ్ కార్డు ను ప్రతి ఒక్క చిరు వ్యాపారీ నమోదు చేసుకోవాలి

## -అసిస్టెంట్ లేబర్ కమిషనర్ బసీరున్నిస బేగం

**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 11 .పల్లె వెలుగు** :ఉచితంగా ఈశ్రం కార్డు నమోదు కార్యక్రమం అల్ మదాద్ కంప్యూటర్ సెంటరు నందు ఈ నెల19 వ తేదీ బుధవారం ఉదయం పది గంటల నుండి ప్రారంభం జరుగును కావున నంద్యాల జిల్లా లోనీ చిరు వ్యాపారు లందరూ నమోదు చేసుకొని ఈశ్రము కార్డు ను పొందాలని అసిస్టెంట్ లేబర్ కమిషనర్ మేడమ్ బసీరున్నిసా బేగం కోరారు.నంద్యాల జిల్లా లోని సంఘటిత మరియు అసంఘటిత కార్మికులు అందరూ కూడా తప్పనిసరిగా ఈశ్ర మ్ కార్డు నమోదు చేసుకోవాలని కోరారు. భవిష్యత్తులో ఏ ప్రభుత్వ పథకం అందాలన్న ఈశ్రము కార్డు తప్పనిసరి అవుతుంది కావున ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క కార్మికుడు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్డు నమోదుకు ఉచితంగా సహకరిస్తున్న అల్ మాదాద్ కంప్యూటర్ సెంటర్ వారికి క ృతజ్ఞతలు తెలిపారు.చిరు వ్యాపారుల . సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు ఆకుమాళ్ళా రహీమ్ మాట్లాడుతూ నంద్యాల పట్టణము నందు దాదాపు ఐదు వేలు మంది చిరు వ్యాపారులు ఉన్నారని కావున ప్రతి ఒక్క చిరు వ్యాపారుల. తప్పని సరిగా ఈ నెల 19 వ తేదీ శోభా లాడ్జ ప్రక్కన గల ఆల్ మదాడ్ కంప్యూటర్ సెంటర్ వద్దకు మీ ఆధార్ కార్డు మరియు ఆధార్ కార్డు కు లింక్ ఐన మొబైల్ ఫోన్ తీసుకొని రావాలని కోరారు.మా కంప్యూటర్ సెంటర్ కు అవకాశం ఇచ్చినందుకు అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లేబర్ ఆఫీసర్ సమీర్ ,అల్ మద ద్ కంప్యూటర్ సెంటర్ రహంతుల్లా, చిరు వ్యాపారుల సంక్షేమ సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ పట్టణ ప్రధాన కార్యదర్శి సిద్దయ్య,పట్టణ ఉపాధ్యక్షుడు చంద్ర పాల్,కార్యదర్శి తిరుమలేశా,సభ్యులు రాముడు,హాషిం భాష పాల్గొన్నారు.




# ఘనంగా అమర గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు 51 వ వర్ధంతి



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 11 పల్లె వెలుగు** సుప్రసిద్ధ గాయకుడు అమర జీవి కీర్తిశేషులు ఘంటసాల వెంకటేశ్వరరావు 51వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు మంగళవారం పట్టణంలోని ఆళ్లగడ్డ గవర్నమెంట్ కాలేజీ దగ్గర ఆయన చిత్రపటానికి శ్రీ లలిత కళా సమితి వ్యవస్థాపకుడు బిజ్జం వెంకటేశ్వర రెడ్డి మరియు ఘంటసాల అభిమానులు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందరరేగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం ఘంటసాల వెంకటేశ్వరరావు పాడిన మధుర గీతాలను వెంకటేశ్వర రెడ్డి పాటలను మైకు ద్వారా భక్తులకు వినిపించారు. ఆయన పాడిన పాటలు విని శ్రోతలు మైమరిచిపోయారు ఈ



సందరరేగా వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ అమర గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు శాశ్వతంగా మరణించొచ్చు కానీ ఆయన కంటానికి మరణం లేదని ప్రతిరోజు ఆయన పాటలు వినని రోజంటూ లేదని ఈ విశ్వము ఉన్నిన్నాళ్లు ఆ గాయకునికి మరణం లేదన్నారు. ఈ కార్యక్రమంలో పుల్లయ్య. లక్ష్మిరెడ్డి. సాంబశివుడు. ప్రసాదు. నాగరాజు. వివేకానంద ప్రసాదు. సుదర్శనం. చంద్రయ్య. సుబ్బయ్య. వెంకటేశ్వర్లు. నరసింహారావు. రామ సుబ్బారెడ్డి. రామాచారి నాగేశ్వరుడు పాల్గొన్నారు

# బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

## జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత



**అమరావతికడప చీప్ బ్యూరో ఫిబ్రవరి 11 పల్లె వెలుగు** కడప జిల్లా బి.కొండూరు మండలం గుంతపల్లి గ్రామంలో విద్యుదాఘాతంతో తల్లీ కుమారుడు దుర్మరణం పాలవ్వడంపై జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్ సవిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. పొలం పనులు చేస్తుండగా విద్యుదాఘాతానికి గురై ఒకే కుటుంబానికి చెందిన తల్లీ కుమారుడు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. మ ృతుల కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని మంత్రి వ్యక్తంచేశారు. మ ృతుల కుటుంబానికి అండగా ఉంటామని, తక్షణ సాయమందించాలని విద్యుత్ శాఖాధికారులను మంత్రి సవిత ఆదేశించారు

# 11 మంది అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరణ..




**ఏలూరు, చీఫ్ బ్యూరో ఫిబ్రవరి, 11 పల్లె వెలుగు** తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించి 11 మంది అభ్యర్థుల నామినేషన్లు వివిధ కారణాలతో తిరస్కరించారు. మరో 43 మంది అభ్యర్థుల నామినేషన్లు సక్రమంగా ఉన్నాయని నిర్ధారించారు. మంగళవారం ఏలూరు కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో అభ్యర్థుల సమక్షంలో నామినేషన్లను ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పరిశీలన చేశారు. పరిశీలన కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకురాలు కె. సునీత పాల్గొని నామినేషన్ల పరిశీలన ప్రక్రియను పరిశీలించారు. ఇండిపెండెంట్లుగా నామినేషన్లు ధరఖాస్తు చేసిన రాయుడు శ్రీనివాసు, శెట్టిబత్తుల రాజాబాబు, భావన ధాన్యలక్ష్మి, కొండపల్లి శ్రీనివాసు, మహ్మద్ ఆలీ జామ్ షీద్, డికెవి ప్రకాష్, కొరుసు రాజకీర్తి, మెర్ల శ్రీవాణి, జీవదేవ దయాకర్ ఖండవల్లి, నేషనల్ నవక్రాంతి పార్టీకి చెందిన పాదముత్యం ప్రతాప్, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా భీమ్ రావ్ అంబేద్కర్ పార్టీకి చెందిన నీతిపూడి రామక ృష?, నామినేషన్ పత్రాలు సక్రమంగా లేవని తిరస్కరించారు. కార్యక్రమంలో సహాయ రిటర్నింగ్ అధికారి వి. విశ్వేశ్వరరావు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



# నిర్లక్ష్యం వీడండి.. డ్రైనేజీ కాల్వకు ప్రహరినిగోడ ను నిర్మించండి: సిపిఐ.

**నందికొట్కూరు ఫిబ్రవరి 11 పల్లె వెలుగు** పట్టణంలోని కేజీ రోడ్డు ప్రక్కనే శ్రీ చౌడేశ్వరి దేవాలయం ఎదురుగా ఉన్న డ్రైనేజీ కాలువ ప్రహరీ కూడా లేకపోవడం వల్ల పట్టణ ప్రజలకు మరియు వాహనా దారులకు ప్రమాదకరంగా మారిందని తక్షణమే మున్సిపల్ అధికారులు స్పందించి ప్రహరీ గోడను నిర్మించాలని సిపిఐ నాయకులు రఘురాంమూర్తి, శ్రీనివాసులు కోరారు. మంగళవారం చౌడేశ్వరి దేవాలయం ఎదురుగా ప్రమాదకరంగా మారిన డ్రైనేజ్ కాలువ వద్ద ప్రహరి గోడ నిర్మించాలని సిపిఐ పార్టీ నాయకులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ నిత్యం ప్రజలతో మరియు వాహనాలు తిరిగే రద్దీగా ఉండే ప్రదేశమని కాలువకు ప్రహరి లేకపోవడం వల్ల వాహనదారులు ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన పెనుప్రమాదం చోటుచేసుకుని అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ రహదారిలో ప్రభుత్వ హాస్పిటల్ కి ,శ్రీనంది కాలేజి,కొత్త బస్టాండ్ లకు అధిక సంఖ్యలో వాహనాలు తిరుగుతుంటాయన్నారు. వాహనదారులకు మరియు ప్రజలకు ప్రమాదంగా మారిన డ్రైనేజీ కాల్వకు ప్రహరినీ నిర్మించాలని వారు డిమాండ్ చేశారు లేనిపక్షంలో మున్సిపల్ కార్యాలయం నందు ధర్నా కార్యక్రమం హెచ్చరించారు..ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు సమేలు , సుంకన్న రమణ వెంకటేష్ తదితరులు ఉన్నారు



# ముస్సిపాలిటీ అవినీతిపై" సిట్" అధికారితో దర్యాప్తు చేయించాలి.



**..గత పాలకులు 20 ఏళ్లు దోచుకున్నారు.**

**...ఎం బుక్కులు కాల్చివేశారు...తీర్మానం పుస్తకాలు మాయమయ్యాయి.**

**...వికలాంగులను దూషిస్తూ,లంచం అడిగిన అధికారులపై చర్యలు తీసుకోవాలి.**

**...మున్సిపాలిటీ హస్తవాసి బాగుంది.**

**..హస్తవాసి లో డబ్బు పెడితే...అధికారుల హస్తవాసి నిండుతుంది.**

**...మున్సిపాలిటీ లో అవినీతి నీ ఆధారాలతో బయటపెడతా.**

**...ముఖ్యమంత్రి,ఉపముఖ్యమంత్రి ద ృష్టికి తీసుకొని వెళతా.**

**మార్క్ ఫెడ్ డైరెక్టర్ తులసిరెడ్డి.**

నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 11 . పల్లె వెలుగు ):నంద్యాల మున్సిపల్ కార్యాలయంలో గత పాలకులు చేసిన అవినీతిపై సిట్ అధికారితో దర్యాప్తు చేయాలని మార్క్ ఫెడ్ డైరెక్టర్ తులసిరెడ్డి డిమాండ్ చేశారు.నంద్యాల మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి నీ ఆయన ఛాంబర్లో కలిశారు.ఈ సందరరేగా మున్సిపాలిటీలో గత 20 ఏళ్లుగా జరిగిన అవినీతిని ఒక్కొక్కటి చెపుతూ ప్రశ్నల వర్షం కురిపించారు.కమిషనర్ తో మీడియా తో మాట్లాడిన విషయాలు తెలియజేశారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ మున్సిపాల్టీ వాటర్ వర్క్స్ లో పనిచేస్తున్న కోలా నాగరాజు వికలాంగుడు అన్నారు.నాగరాజు నంద్యాలలో పనిచేస్తుండగా వెలుగోదుకు బదిలిచేసారని పేర్కొన్నారు.ఈ విషయం పై కోలా నాగరాజు మున్సిపల్ ఇంజనీర్ గురప్పా యాదవ్ ను కలవడంతో 20 వేలు డబ్బు ఇస్తే ఇక్కడే వుంటావని చెపుతూ కుంటినాకొడకా అని దూషించారని పేర్కొన్నారు.మరో బాధితుడు మహేశ్వర రెడ్డి నీ సైతం ఎం.ఈ. డి. ఈ నాగభూషణం రెడ్డి సైతం 20 వేలు ఇవ్వాలని డైమండ్ చేశారన్నారు.మరో బాధితురాలు సుబ్బమ్మ ఉద్యోగ విషయంతో పాటు సీనియర్ పాత్రికేయుల షరీఫ్ బందువుల డెత్ సర్టిఫికెట్ కోసం కార్యాలయంలో పనిచేస్తున్న అధికారిని వాణి రెండు నెలలు ఆ కాగితం,,ఈ కాగితం అంటూ రెండు నెలలు తిప్పుకున్నారని,అలాగే శానిటరీ అధికారి మురళీ చావు కబురు చల్లగా చెప్పారన్నారు.నన్ అవెలబులిటీ సర్టిఫికెట్ ఇవ్వను నీ ఇష్టం వచ్చిన వారికి చెప్పుకో అని పెడసరి సమాధానం ఇచ్చారని,మొదట్లోనే చెప్పకుండా ఇబ్బందులకు గురిచేశారన్నారు.నంద్యాలలో ఎందరో మున్సిపల్ అధికారుల వద్దకు వచ్చి అవమానాలు పడుతున్నారని అన్నారు.నంద్యాల మున్సిపల్ అధికారులు ప్రజలకు దుర్మార్గమైన పాలన అందిస్తున్నారని ఆరోపించారు.ప్రభుత్వం రాష్ట్ర మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పదవి ఇచ్చారని ఈ విషయంపై అధికారుల తో మాట్లాడితే డైరెక్టర్ అయితే ఏంటి,ఎవరైతే నా కేంటి,మా అడ్మినిస్ట్రేషన్ లో తల దూర్చి వద్దు అని ఆ అధికారి అహంకారంతో మాట్లాడారని పేర్కొన్నారు.గత పాలకులు 20 ఏళ్లుగా మున్సిపాలిటీలో రాబందువుల్లా దోచుకున్నారని ఆరోపించారు.2014 లో ఎన్నికల సమయంలో తప్పిదాలు బయటపడతాయని మున్సిపాలిటీ కి చెందిన ఎం బుక్కులు కాల్చివేసారని అన్నారు.కౌన్సిల్ తీర్మానం పుస్తకాలు కనిపించడంలేదని మీకు తెలుసా అని కమిషనర్ ను ప్రశ్నించారు.మున్సిపాలిటీలో 2019 నుంచి 2024 వరకు ఇనార్మేషన్ యాక్ట్ ప్రకారం సేకరించిన విధంగా 412 పనులు జరిగాయని మొత్తం 75 కోట్ల 84 లక్షలు పనులు జరిగాయని రికార్డు లో ఉందన్నారు.కొన్ని పనులు చేయకుండా బిల్లులు తీసుకున్నారని ఆరోపించారు.ఈ పనులకు సంభందించిన పూర్తి వివరాలు ఇవ్వాలని కోరారు.బినామిలతో పనులు చేయకుండా డబ్బులు డ్రా చేశారని అన్నారు.అవినీతి అక్రమాల బయట పడకుండా ఎం బుక్కులు కల్చివేసి తీర్మానాల పుస్తకాలు కనిపించకుండా చేశారని అన్నారు.ఇంటి పన్నులు,ఖాళీ స్థలాల పన్నులు,కొళాయి పన్నులు వసూళ్లు ఆధారాలతో సహా ఎంత వస్తుందో చూపించారు.ప్రస్తుతం మున్సిపాలిటీ లో 630 మంది పని చేస్తున్నవారు ఏ ప్రభుత్వ హయంలో తీసుకున్నారో వివరాలు అడిగారు.ఆప్కాస్,ఏజెన్సీ,ప్రభుత్వం ద్వారా వీరిని నియమించామని కమిషనర్ సమాధానం ఇచ్చారు.మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి ఇంటిలో పనిచేస్తున్న ప్రసాద్, శ్రీను, చెన్ రాయుడు మరి కొంత మంది పనిచేయకున్నా నేటి వరకు జీతాలు ఇస్తున్నారని కమిషనర్ ద ృష్టికి తీసుకొచ్చారు.టౌన్ ప్లానింగ్ విభాగంలో ఒక ఎల్టీపి కి మాత్రమే ఫైల్స్ ఒకే చేస్తారని,మిగతా ఫైల్స్ చేయరనే ఆరోపణలు ప్రజల నుంచి వస్తున్నాయని పేర్కొన్నారు.హస్తవాసి బాగుంటే ,మీ హస్తవాసి బాగుంటుందని అన్న దానికి కమిషనర్ చెప్పిన పిట్ట కథకు



అందరినీ నవ్వుల్లో ముంచెత్తారు.పట్టణంలో ఎందరో వైద్యులు ఉన్నా ఒక వైద్యుడు హస్తవాసి బాగుంటే ఆయన వద్దకే వెళతారని,ఆ మాదిరిగానే ఎల్ టీ పి హస్తవాసి బాగుందని ఆయన వద్దకే వెళతారేమో అన్న సమాధానానికి అందరినీ నవ్వులతో ముంచెత్తారు.టౌన్ ప్లానింగ్ లో ఏడాదికి 150 ఫైల్స్ వస్తాయని ఎల్ టీ పి లు దాదాపు 40 మందిలో బెటర్ వ్యక్తిని ఎన్నుకొని ఫైల్స్ ఇస్తారని ఆరోపణలపై ద ృష్టి పెడతానని అన్నారు.మాజీ ఎమ్మెల్యే అనుచరులు కొందరు పార్కులకు అభివ ృద్ధి చేశారని లక్షలు,లక్షలు బిల్లులు స్వహాచేసారని పూర్తి వివరాలు అందించాలని అన్నారు.శిల్పా ప్రముఖ అనుచరుడు పద్మశ్రీ సుబ్బారాయుడు కరోనా సమయంలో టిట్కో గ ృహాల్లో కరోనా సోకిన వారికి మంచి నీళ్ళు అందించారని 2 కోట్ల బిల్లులు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు.నంద్యాల మున్సిపాలిటీలో అధికారులు దుర్మార్గమైన పాలన అందిస్తున్నారని త్వరలో పూర్తి ఆధారాలతో ఒకొక్కటీ బయట పెడతానని అన్నారు.ప్రస్తుతం పార్కుల చుట్టూ అపరిశుభ్రంగా ఉన్నాయని దోమల భారిన ప్రజలు పడుతున్నా ఫ్యాగింగ్ చేయడంలేదన్నారు,మున్సిపల్ పార్క్ లో చిన్న చిన్న వ్యాపారాలు ఖాళీ చేయించారని,యోగా సెంటర్ పై ఆరోపణలు వస్తె ఎందుకు ఖాళీ చేయించాలేదని టిడిపి నాయకుడు మణికంఠ కమిషనర్ ద ృష్టికి తీసుకొచ్చారు.నంద్యాల మున్సిపాలిటీలో ఎందరో మహానుభావులు చైర్మన్లు గా పనిచేశారన్నారు. ఖాదర బాద్ నరసింహారావు ను రెండవ గాంధీ గా పిలుస్తారని అన్నారు.ఆత్మకూరు నాగభూషణం శెట్టి లాంటి వారు పనిచేసి ప్రజలతో సేహాభాష్ అనిపించుకున్నారని అన్నారు.మంత్రి ఎన్.ఎం.డి.ఫరూఖ్ ఇంత వయసులో సైతం పగలు,రాత్రి అనే భేదం లేకుండా ప్రజల వినూతులు స్వీకరించి పరిష్కారం చేస్తున్నారని అన్నారు.అధికారులు ప్రజలకు పనులు చేయకుండా లంచాల మత్తులో ఉన్నారని అన్నారు.కనీసం కౌన్సిల్ సభ్యులకు కూడా మర్యాద ఇవ్వడం లేదన్నారు.నంద్యాల మున్సిపాలిటీలో జరుగుతున్న,జరిగిన దోపిడీపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ద ృష్టికి తీసుకొని వెళతానని అన్నారు అధికారులతో మాట్లాడటానికి ప్రయత్నిస్తే పారిపోయారన్నారు. వారం లోపు అధికారులపై చర్యలు తీసుకోకపోతే న్యాయపరంగా ముందుకువెళతానని అన్నారు .ఆయన వెంట కూటమి నాయకులు జనసేనా,టిడిపి,బిజెపి నాయకులు ఉన్నారు.

## బిసి లోన్లు అర్హులైన వారికీ మాత్రమే మంజూరు చేయాలి

### బినామీ పేర్లను అరికట్టాలి , వైసీపీ నేత భూమా కిషోర్ రెడ్డి



ఆళ్లగడ్డ చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 11పల్లె వెలుగు ఆళ్లగడ్డ నియోజకవర్గంలో బి సి లోన్ల మంజూరులో బినామి పేర్లను అరికట్టి అర్హులైన బి సి లకు మాత్రమే రుణాలు మంజూరు చేయాలని వైసీపీ నాయకులు భూమా కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక తమ కార్యాలయం లో ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం లో కాపు, బిసి లకు సుమారు 15 వేలు మందికి లోన్లు మంజూరు చేయడం జరిగిందనారు. టిడిపి పాలన లో నామమాత్రంగా 450 లోన్లు మాత్రమే మంజురు చేశారన్నారు. బిసి లోన్లు అర్హులైన వారికి మాత్రమే మంజూరు చేయాలని, అలాకాకుండా బినామి పేర్లతో బిసి లోన్ల ను తప్పుదారి మళ్లీస్తే బ్యాంకు డిసీఎం లకు, కలెక్టర్ కు పిర్యాదు చేస్తామని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత రాష్ట్రం లో ఎక్కడచూసినా విధ్వంసాలు జరుగుతున్నాయని అన్నారు. యిచ్చిన హామీలను నెరవేర్చక పోగా కరెంటు చార్జీలు పెంచి ప్రజలను యిబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఆళ్లగడ్డ రామలక్ష్మి కొట్టాలలో టిడిపి నాయకులు అంగన్వాడి స్కూల్ ను పడగొట్టి బిల్డింగ్ కట్టాలని ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఈ అరాచకాలు అన్ని ప్రజలు గమనిస్తున్నారని వారే బుద్ధిచెపుతారని ఆయన తెలిపారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు 43 మంది అభ్యర్ధుల నామినేషన్లు సక్రమం..

### నామినేషన్ల ఉప సంహరణకు గడువు ఫిబ్రవరి 13..

ఏలూరు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి, 11: పల్లె వెలుగు 1. పేరాబత్తుల రాజశేఖరం(తెలుగుదేశం), 2. కాట్రు నాగబాబు(తెలుగు నవగర్జన), 3. షేక్ హుస్సేన్(రిఫార్మ్ పార్టీ ఆఫి ఇండియా), 4. కట్టా వేణుగోపాలక ృష?(స్వతంత్ర అభ్యర్థి), 5. డా. కవల నాగేశ్వరరావు(స్వతంత్ర అభ్యర్థి), 6. కాండ్రేగుల నరసింహం(స్వతంత్ర అభ్యర్థి),7. కాళ్లూరి క ృష?మోహన్(స్వతంత్ర అభ్యర్థి), 8. కుక్కల గోవిందరాజు(స్వతంత్ర అభ్యర్థి),9. కునుకు హేమాకుమారి(స్వతంత్ర అభ్యర్థి), 10. కైలా లావణ్య(స్వతంత్ర అభ్యర్థి)11. గద్దే విజయలక్ష్మి రాజపూడి(స్వతంత్ర అభ్యర్థి), 12.గౌతం కొల్లు(స్వతంత్ర అభ్యర్థి), 13. చక్రపాణి కోండ్రు(స్వతంత్ర అభ్యర్థి), 14. చిక్కాల దుర్గారావు(స్వతంత్ర అభ్యర్థి), 15. తాళ్లూరి రమేష్(స్వతంత్ర అభ్యర్థి), 16. దత్తాత్రేయ నోరి(స్వతంత్ర అభ్యర్థి), 17. దిడ్ల వీరరాఘవులు(డివి రాఘవులు) (స్వతంత్ర అభ్యర్ధి), 18. దుర్గారావు పచ్చిగొళ్ల (స్వతంత్ర అభ్యర్థి)19. దొరబాబు యాళ్ల (స్వతంత్ర అభ్యర్థి)20. నీతిపూడి సత్యనారాయణ(స్వతంత్ర అభ్యర్థి) 21. పినిపే నాగభూషణవర్మ (స్వతంత్ర అభ్యర్థి)22. పిప్పళ్ల సుప్రజ(స్వతంత్ర అభ్యర్థి), 23. పిల్లంగోళ్ల లీలా నగేష్(స్వతంత్ర అభ్యర్థి), 24. పేపకాయల రాజేంద్ర(శుభ) (స్వతంత్ర అభ్యర్థి). 25. పేరాబత్తుల సత్యవాణి(స్వతంత్ర అభ్యర్థి), 26. బాలాజీ గుండుమోలు(స్వతంత్ర అభ్యర్థి), 27. బొడ్డు శ్రీనివాసరావు(స్వతంత్ర అభ్యర్థి),28. బొమ్మనబోయిన వివిఎస్ఆర్ మూర్తి(స్వతంత్ర అభ్యర్థి), 29. బొమ్మిడి సన్నిరాజ్(స్వతంత్ర అభ్యర్థి), 30. బందారు రామమోహన్ రావు(స్వతంత్ర అభ్యర్థి), 31. భీమేశ్వరరావు చిక్కా(స్వతంత్ర అభ్యర్థి), 32. మాకే దేవిప్రసాద్(స్వతంత్ర అభ్యర్థి), 33. మెర్ల శాస్త్రులు(స్వతంత్ర అభ్యర్థి), 34. మోకాన అంబేద్కర్(స్వతంత్ర అభ్యర్థి), 35. రాజపూడి(స్వతంత్ర అభ్యర్థి), 36. జెటి రామారావు(స్వతంత్ర అభ్యర్థి), 37. రేవులగడ్డ మహేష్ బాబు(స్వతంత్ర అభ్యర్థి), 38. వానపల్లి శివగణేష్(స్వతంత్ర అభ్యర్థి), 39. యం.శ్రీనివాసరావు(స్వతంత్ర అభ్యర్థి), 40. శ్రీనివాస్ విష?వర్ఘుల(స్వతంత్ర అభ్యర్థి), 41. సత్తిరాజు స్వామి(స్వతంత్ర అభ్యర్థి), 42. జి.వి. సుందర్(స్వతంత్ర అభ్యర్థి)43. హాసన్ షరీఫ్.

# స్నేహపురి కాలనీ అభివ ృద్ధికి చర్యలు ప్రారంభం – డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి హామీ...!!!





హైదరాబాద్ పల్లె వెలుగు ఫిబ్రవరి 11: బ్యూరో హైదరాబాద్: గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి , టిటియుసి రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి , జిహెచ్ఎంసి ఎల్బి నగర్ జోన్ కమిషనర్ హేమంత్ పాటిల్ ఐఏఎస్ మరియు ఇతర జిహెచ్ఎంసి అధికారులతో కలిసి నాచారం డివిజన్లోని స్నేహపురి కాలనీ వెలేఁర్ అసోసియేషన్ను సందర్శించారు. ఈ సందర్శన సందరరేగా, స్నేహపురి కాలనీ నివాసులు కాలనీలో ప్రాథమిక వసతుల అభివ ృద్ధి కోసం డిప్యూటీ మేయర్ ని అభ్యర్థించారు. నివాసుల అభ్యర్థనల ప్రకారం: సీనియర్ సిటిజన్ల కోసం కమ్యూనిటీ హాల్, పాదచారుల కోసం ఫుట్పాత్లు, స్నేహపురి పార్కులో వాకింగ్ ట్రాక్, జలసంకలన గుంతలు, ఔషధ మొక్కల నాటింపు,కాలనీ సుందరీకరణ, మోడల్ కాలనిగా అభివ ృద్ధి కోరారు. ఈ సందరరేగా డిప్యూటీ మేయర్ , స్నేహపురి కాలనీ అభివ ృద్ధికి సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు%ం% తీసుకోవడానికి హామీ ఇచ్చారు. అలాగే, పార్కు అభివ ృద్ధి కొరకు ప్రణాళిక రూపొందించడం, కాలనీలో ట్రాఫిక్ నియంత్రణ కోసం రహదారులను విస్తరించడం, అలాగే మురుగు కాలువల శు భ్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిప్యూటీ మేయర్ అధికారులను ఆదేశించారు.

ఇది కాకుండా, కాలనీలో యువతకు మౌలిక సదుపాయాలతో కూడిన క్రీడా మైదానం ఏర్పాటుపై కూడా ఆలోచన జరుగుతున్నట్లు తెలిపారు. స్నేహపురి కాలనీని పూర్తిస్థాయి అభివ ృద్ధి కాలనిగా మార్చడమే తమ లక్ష్యమని డిప్యూటీ మేయర్ పేర్కొన్నారు.

## భూమా కిషోర్ రెడ్డి మతి తప్పి మాట్లాడుతున్నారు...

### టిడిపి కన్వీనర్ శీలం హరికుమార్ రెడ్డి





ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 11 పల్లె వెలుగు ఆళ్లగడ్డ వైసీపీ నాయకులు మతి తప్పిన మాటలు మాట్లాడుతున్నారని మండల టీడీపీ కన్వీనర్ శీలం హరి కుమార్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. ఆళ్లగడ్డ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో మంగళవారం సాయంత్రం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ నేత భూమా కిషోర్ రెడ్డి పిచ్చి తుగ్లక్ లాగా మాట్లాడుతున్నారని బీ.సీ. కార్పొరేషన్ లోన్స్ విషయం గురించి ఏమాత్రం అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని అన్నారు. బీసీ లోన్స్ కు ఈనెల 12 వరకు సమయం ఉన్నప్పటికీ బ్యాంకు అధికారులు పట్టించుకోవడంలేదని, లోన్లు ఇవ్వడం లేదని నోటికి వచ్చినట్లు మాట్లాడడం సబబు కాదని ఆయన అన్నారు. అర్హులైన బీసీ లు అందరికీ రుణ సహాయం అందించేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో క ృషి చేస్తుందని తెలిపారు. మద్యం బాటిల్స్ పైన 15 శాతం పెరిగిందని విమర్శిస్తున్నారని.. బాటిల్ కు కేవలం 10 రూపాయలు మాత్రమే ప్రభుత్వం పెంచిందని టిడిపి కన్వీనర్ హరికుమార్ రెడ్డి వివరించారు. అహోబిలం గ్రామ టిడిపి నాయకుడు అంజి మాట్లాడుతూ అహోబిలం క్షేత్రంలో కొంతమంది యువకులు బెదిరింపులకు పాల్పడ్డారని భూమా కిషోర్ రెడ్డి మాట్లాడడం విడ్డూరంగా ఉందని అన్నారు. తమ గ్రామంలో ఎలాంటి పార్టీలో గొడవలు లేకుండా ప్రశాంతంగా ఉన్నామని తెలిపారు. మున్సిపల్ కౌన్సిలర్ హుస్సేన్ భాష మాట్లాడుతూ గడచిన వైసిపి ప్రభుత్వంలో 9 నెలల పాలనలో ఎంత మాత్రం చేశారని ఆయన ప్రశ్నించారు. తల్లికి వందనం అందరికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో శిరివెల్ల మాజీ మండలాధ్యక్షుడు కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డీఏ ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర్ కు ఓటెయ్యండి: ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి

అనపర్తి చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 11 పల్లె వెలుగు ఉమ్మడి తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లాల పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు సందర్భంగా పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఓటర్లతో సమావేశమైన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి, పరిశీలకులు చింతల. రంగంపేట మండలం చంద్రేడు గ్రామంలోని పట్టుభద్రుల ఓటర్స్ తో సమావేశమై, కూటమి ప్రభుత్వం గత 7 నెలలుగా చేసిన అభివ ృద్ధిని, రాబోయే రోజులలో చేయబోయే అభివ ృద్ధిని వివరిస్తూ ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు సందర్భంగా ఉమ్మడి తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లాల పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కూటమి అభ్యర్థి శ్రీ పేరాబత్తుల రాజశేఖర%శీ% గారికి మొదటి ("1") ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించవాల్సినదిగా పట్టుభద్రుల ఓటర్లను కోరిన అనపర్తి నియోజకవర్గం శాసనసభ్యులు నల్లమిల్లి రామక ృషా?రెడ్డి,టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, ఉమ్మడి తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లాల పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు అనపర్తి నియోజకవర్గ పరిశీలకులు చింతల రామక ృష?. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం ఎన్డీఏ నాయకులు, రంగంపేట మండల ఎన్డీఏ నాయకులు, చంద్రేడు గ్రామ ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా షిరిడి సాయిబాబా ఊరేగింపు కార్యక్రమం



డోన్ పల్లె వెలుగు ఫిబ్రవరి 11 షిరిడి సాయిబాబా మందిరం ఉత్సవాలు లో భాగంగా మంగళవారం సాయంత్రం బారి ఊరేగింపు కార్యక్రమం బాణసంచా , మేలతాళాలతో కొత్త బస్టాండ్, పాత బస్టాండ్ మీదుగా చేరుకొని తిరిగి ఉడుములపాడు గ్రామం మీదుగా మందిరం కు చేరుకోవడం జరిగింది. అదేవిధంగా గండ్లూరి దత్తాత్రేయ శర్మ శతావధాని చే ప్రవచన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి, సాయి బాబా మందిరం కమిటీ సభ్యులు, పండితులు, సాయిబాబా భక్తులు, ప్రజలు పాల్గొన్నారు .



## నాగార్జున నగర్ కాలనీ పార్క్ అభివ ృద్ధికి డిప్యూటీ మేయర్ చర్యలు...!!!

హైదరాబాద్ పల్లె వెలుగు ఫిబ్రవరి 11: బ్యూరో హైదరాబాద్: గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి , ఎమ్మెల్సీ కోదండరాం, మరియు టిటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మోతే శోభన్ రెడ్డి తో కలిసి తార్నాక డివిజన్లోని నాగార్జున నగర్ కాలనీ పార్కును సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందరరేగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ, "పార్కులు ప్రజల శారీరక మరియు మానసిక ఆరోగ్యం కోసం చాలా ముఖ్యమైనవి. సీనియర్ సిటిజెన్ల కోసం టాయిలెట్లు, వాకర్స్ కోసం సరైన సదుపాయాలు, అలాగే పర్యావరణ హితంగా ఉండే ఇతర వసతులు పార్కులో ఏర్పాటు చేయడం అవసరం" అని అన్నారు. జీహెచ్ఎంసీ సికింద్రాబాద్ జోన్ జోనల్ కమిషనర్ శ్రీ రవి కిరణ్ ని ఈ అంశాలపై ఫిర్యాదు చేయగా, ఆయన వెంటనే స్పందిస్తూ, తక్షణమే పార్కులో అవసరమైన అన్ని సదుపాయాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.



పల్లె వెలుగు

బుధవారం 12-02-2025

# ఎంపిటిసి, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి.




**రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారుల శిక్షణ తరగతుల్లో**
**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**
**ఎంపిటిసి, జెడ్పీటీసీ సభ్యుల ఎన్నికల నిర్వహణ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు.**

ములుగు జిల్లా బ్యూరో ఫిబ్రవరి 11 పల్లె వెలుగు మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు మొదటి దశ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ, 87- ఎంపిటిసి, 10- జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ కోసం ముందస్తుగానే అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. నియమ, నిబంధనలపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా నిబంధలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని హితవు పలికారు. ఎంపిటిసి, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల కమిషన్ ప్రకటనను అనుసరిస్తూ ఆర్.ఓలు నోటిఫికేషన్ జారీ చేసి, ఆ రోజు నుండే ఎంపిటిసి, జెడ్పీటీసీ స్థానాల ఎన్నిక కోసం నామినేషన్లు స్వీకరించాల్సి ఉంటుందని తెలిపారు.



దీనిని ద ృష్టిలో పెట్టుకుని నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు మండల పరిషత్ కార్యాలయం లో ఏర్పాటు చేసుకుని, నోటిఫికేషన్ లో స్పష్టంగా వివరాలను పొందుపర్చాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. సమయ పాలనను పక్కాగా పాటిస్తూ, నామినేషన్ల స్వీకరణ కేంద్రం గదిలో తప్పనిసరిగా గోడ గడియారం అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులతో పాటు వారి ప్రతిపాదకులు స్థానికులేనా అన్నది ఓటరు జాబితా ఆధారంగా నిర్ధారణ చేసుకోవాలని అన్నారు. అదేవిధంగా నామినేషన్ల ఉపసంహరణ కోసం అభ్యర్థులు కాకుండా, వారి తరపున ప్రతిపాదకులు వచ్చిన సమయంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి అంశాన్ని క్షుణ?ంగా పరిశీలించిన తరువాతనే ఉపసంహరణకు అనుమతించాలని కలెక్టర్ సూచించారు. బ్యాలెట్ పేపర్ లో అభ్యర్థుల పేర్లను అక్షర క్రమం ఆధారంగా వరుసగా ముద్రించాల్సి ఉంటుందని, అభ్యర్థులు ఎన్ని సెట్ల నామినేషన్లు సమర్పిస్తే, అన్ని నామినేషన్ల దరఖాస్తులను తప్పనిసరిగా పరిశీలించాలని, వాటిలో ఎన్ని ఆమోదించబడ్డాయి, ఎన్ని తిరస్కరణకు గురయ్యాయి, అందుకు గల కారణాలు ఏమిటీ అనే అంశాలను వెల్లడించాల్సి ఉంటుందని అన్నారు. నోటిఫికేషన్ జారీ చేసిన నాటి నుండి ప్రతి రోజు త్వరితగతిన డైలీ రిపోర్టును పంపించాలని, సంబంధిత వెబ్ సైట్లో అభ్యర్థుల నామినేషన్ పత్రాలను స్కాన్ చేసి అప్లోడ్ చేయాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణ చివరి సమయంలో, విత్ డ్రా సమయాల్లో వీడియో చిత్రీకరణ చేయిస్తే, తగిన ఆధారాలుగా ఉపయోగపడతాయని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ నిబంధనలకు అనుగుణంగా పక్కాగా జరిగితే, పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు సజావుగా జరిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. దీనిని ద ృష్టిలో పెట్టుకుని నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను సమర్ధవంతంగా నిర్వహించాలని ఆర్.ఓలు, సహాయ ఆర్.ఓలకు కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు. ఈ శిక్షణ తరగతుల్లో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఎం పి డి ఓ లు, ఆర్.ఓలు, సహాయ ఆర్.ఓలు పాల్గొన్నారు.

# వర్గీకరణ పై శాసనసభ ఆమోదం



హైదరాబాద్ పల్లె వెలుగు ఫిబ్రవరి 11: షెడ్యూల్డు కులాల (ఎస్ సి) వర్గీకరణపై జస్టిస్ షమీమ్ అక్తర్ నేత ృత్వంలోని ఏకసభ్య కమిషన్ సిఫారసులను శాసనసభ ఆమోదించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎం ఆర్ పి ఎస్ ) వ్యవస్థాపక అధ్యక్షుడు మంద క ృష? కలిశారు. కమిషన్ చేసిన సిఫారసుల్లో క్రీమీలేయర్ ప్రతిపాదనను తిరస్కరించి, మిగతా వర్గీకరణ ప్రతిపాదనలను శాసనసభ ఇటీవల ఆమోదించిన విషయం తెలిసిందే. ఈ భేటీ సందరరేగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి , ప్రభుత్వ సలహాదారు కే కేశవరావు , సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి తో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, మాదిగ ఉపకులాల ప్రతినిధులు ఉన్నారు.

# ఫస్ట్ నేషనల్ మాస్టర్ ప్లేయర్స్ టేబుల్ టెన్నిస్ విజేతలకు డిప్యూటీ మేయర్ ఘన సన్మానం...!!!




హైదరాబాద్ పల్లె వెలుగు ఫిబ్రవరి 11: హైదరాబాద్: ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియం, లాలాపేట్‌లో వెటరన్స్ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ (వి టి టి ఏ) ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి మరియు టిటియుసి రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ మోతే శోభన్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. జనవరి 2025లో ముంబైలోని అంధేరి వద్ద ఐఎంపిటిటిఏ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫస్ట్ నేషనల్ మాస్టర్ ప్లేయర్స్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్‌లో విజయం సాధించి మెడల్స్ గెలుచుకున్న ప్లేయర్లను ఈ కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. ఈ సందరరేగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ, విజేత ప్లేయర్లకు అభినందనలు తెలియజేస్తూ, వారి క ృషిని ప్రశంసించారు. టేబుల్ టెన్నిస్ క్రీడలో దేశానికి పేరు తెచ్చిన ఈ విజేతలు మరింత ఉన్నత శిఖ రాలు సాధించాలని ఆకాంక్షించారు. ప్లేయర్ల క ృషి, పట్టుదల యువతకు సూర్తిదాయకమని అన్నారు. కార్యక్రమంలో పలువురు క్రీడా అభిమానులు, సంఘ సభ్యులు, మరియు ప్రముఖులు హాజరయ్యారు.



# మనమిత్ర' వాట్సాప్ ద్వారా దర్శనం మరియు ఆర్జిత టికెట్లు

శ్రీశైలం ఫిబ్రవరి 11 పల్లె వెలుగు పజలకు అవసరమైన ప్రభుత్వ సేవలను అందించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం వాట్సాప్ నెంబరు అందుబాటులోకి తెచ్చింది. ఆయా పౌరసేవలను సమర్ధవంతంగా, వేగంగా, పారదర్శకంగా అందించేందుకు అందుబాటులోకి వచ్చిన ఈ వాట్సాప్ గవర్నెన్స్ విధానంలో పౌరులు మొత్తం 161 సేవలను పొందవచ్చును.

**ఈ వాట్సాప్ "మనమిత్ర" పేరుతో పిలువబడుతోంది.** కాగా ఈ వాట్సాప్ నందు రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాలలో ఆలయ దర్శనం టికెట్లను, ఆర్జితసేవాటికెట్లను కూడా ప్రభుత్వం అందుబాటులో ఉంచింది. భక్తులు నిరీ?త రుసుము చెల్లించి ఈ సేవా టికెట్లను పొందవచ్చు. 95523 00009 నెంబరును తమ చరవాణిలో నమోదు చేసుకొని, ఆ నంబరునకు హెచ్.ఐ. అనే ఆంగ్ల అక్షరాలను టైప్ చేసి పంపడం ద్వారా ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చు. మనమిత్ర వాట్సాప్ ద్వారా శ్రీశైల దేవస్థానం నందలి శ్రీ స్వామి వారి స్పర్శదర్శనం, శీఘ్రదర్శనం, అతి శీఘ్రదర్శనం టికెట్లను పొందవచ్చు. అదేవిధంగా శ్రీ స్వామివారి ఆర్జిత గరాళేయ అభిషేకం, ఆర్జిత సామూహికఅభిషేకం, కుంకుమార్చన, గణపతిహోమం, రుద్రహోమం, మహామ ృత్యుంజయహోమం, చండీహోమం, కల్యాణోత్సవం, అన్నప్రాశన, అక్షరభ్యాసం మొదలైన 17 ఆర్జితసేవలకు సంబంధించిన సేవాటికెట్లు కూడా ఈ వాట్సాప్ ద్వారా పొందవచ్చును. కావున భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా తెలియజేస్తున్నాము.

# మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ తో ఫోన్ లో మాట్లాడిన ఎమ్మెల్యే**
**మృతదేహాలను మధ్యప్రదేశ్ నుండి త్వరగా తీసుకురావడానికి చర్యలు తీసుకోవాలని కోరారు**

హైదరాబాద్, ఉప్పల్ పల్లె వెలుగు ఫిబ్రవరి 11: మహాకుంభమేళా నుంచి తిరిగొస్తుండగా ఘోర రోడ్డు ప్రమాదం నాచారంకి చెందిన ఏడుగురు మ ృతి చెందడం పట్ల ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఎన్ హెచ్-30పై మధ్యప్రదేశ్లోని జబల్‌పూర్ జిల్లా సిహోరా వద్ద వీరు ప్రయాణిస్తున్న మినీ బస్సును లారీ ఢీకొట్టిన ఘటనలో ఏడుగురు అక్కడికక్కడే మ ృతిచెందగా.. మరికొందరికి గాయాలైనట్లు తెలుస్తోంది అని ఆయన అన్నారు. వీరి మ ృతి పట్ల తీవ్రదిగ్రారేతిని వ్యక్తం చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. పోస్టుమార్టం త్వరగా పూర్తి చేయాలని కోరారు. గాయపడినవారికి మెరుగైన చికిత్స అందించాలని కోరారు. ఎప్పటి కప్పుడు సమాచారం అందజేయాలని స్థానిక కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ ని కోరారు.



# కార్పొరేటర్ డివిజన్ లో అధికారులతో పర్యటన...



మల్కాజిగిరి పల్లె వెలుగు ఫిబ్రవరి 11: మల్కాజిగిరి డివిజన్ లో స్థానిక కార్పొరేటర్ ఊరపల్లి శ్రవణ్ కుమార్ సూచనల మేరకు ఆనందబాగ్ చౌరస్తా అందు షీటాయిలెట్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రత - డివిజన్ న్యూ విద్యానగర్ కాలనీ యందు పారిశుధ్యం మరియు దోమల నిర్మూలన కార్యక్రమం పై అవగాహన కార్యక్రమము నిర్వహించడమైనది. కార్యక్రమంలో ఊరపల్లి శ్రావణ్ కుమార్ కార్పొరేటర్ మల్కాజిగిరి డివిజన్ ఇంటికి, అవగాహన, కార్యక్రమం మల్కాజ్గిరి సర్కిల్ డిసి మరియు పాదయాత్ర నిర్వహించటం జరిగినది. అదే విధంగా షీ టాయిలెట్స్ ను సమర్థవంతగా నిర్వహించాలని కోరడం జరిగింది. కార్యక్రమంలో మల్కాజ్గిరి స్థానిక కార్పొరేటర్ ఊరపల్లి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ దోమల అధికంగా ఉన్నదని అనేక ఫిర్యాదులు విచ్చేయుచున్నవి అందుకు మన పరిసరాలు మన నివాస ప్రాంతాలలో నిరుపయోగంగా ఉన్నటువంటి సామాగ్రి పాత డబ్బాలు టైర్లు కూలర్లు కొబ్బరి బోండాలు ఉన్నట్లయితే వాటిని తొలగించి పరిశుభ్రత పాటించాలని నివాస ప్రాంతాల పరిసరాలలో చెత్త బహిరంగంగా చెత్త వేయరాదని జిహెచ్ఎంసి ఏర్పాటు చేసిన స్వఛ్ ఆటో టిప్పర్ కు తమ ఇంటిలోని చెత్తను ఇవ్వవలసిందిగా కోరినారు అట్టి స్వచ్ఛ ఆటో టిప్పర్ కు ప్రతినెల రూపాయలు 100 ఇవ్వవలసిందిగా కోరినారు,



# శ్రీలక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న మల్కాజ్గిరి ఎమ్మెల్యే

యాదగిరిగుట్ట పల్లె వెలుగు ఫిబ్రవరి 11: యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని మంగళవారం దర్శించుకున్న మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి.



# మైనర్ బాలికపై లైంగిక దాడి.. నిందితుడికి జీవిత ఖైదు

హైదరాబాద్,ఎల్బీనగర్ పల్లె వెలుగు ఫిబ్రవరి 11: ఎల్ బి నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక ఎనిమిదేళ్ల మైనర్ బాలికను ఉన్న మాయమాటలతో ఆశచూపి, అపహరించి లైంగిక దాడికి పాల్పడిన సంఘటన %జతీ.చీా% 1317/2013 కేసులో నిందితుడు షేక్ జావీద్ %ూ/శీ% షేక్ ఇమామ్, వయస్సు 27 ఏళ్లు, వ ృత్తి:ఆటో డ్రైవర్, నివాసము ఎన్ టి ఆర్ నగర్, ఎల్ బి నగర్, (మం), రంగారెడ్డి జిల్లా వాసికి పోక్సో చట్టం ప్రకారం జీవిత ఖైదు శిక్ష విధించడం జరిగింది. ఎల్ బి నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఈ కేసులో %ఖ/ూ 376 (2)(ఱ), 506 ఖూజ డ ూజుజ% 4 ఆఫ్ పోక్సో చట్టం మరియు ఎల్ బి నగర్ స్టేషన్ %ూజ చీా% 441/2018, అత్యాచారం మరియు పోక్సో చట్టం ప్రకారం ఎల్.బి.నగర్‌లోని రంగారెడ్డి జిల్లా గౌరవ ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక న్యాయమూర్తి మంగళవారం అనగా 11/02/2025 తేదీన నిందితుడిని దోషిగా నిర్ధారించారు. ఈ కేసులో నిందితుడికి జీవిత ఖైదు శిక్ష మరియు రూ.25,000/- జరిమానా విధించబడింది మరియు బాధిత బాలికకు రూ.10,00,000/- పరిహారం అందించబడింది. ఈ కేసులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు సునీత మరియు ఎం.రఘు, వాదనలు వినిపించారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com